సమావేశము - IV
వాల్యూము - I
నెం. 3

వెల : రూ. 19-00
13 మార్చి, 2016
ఆదివారము,
(శక సం. 1937,
ఫాల్గుణం - 23)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 1

2. సభా కార్యక్రమము : ... 14
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

3. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై - చర్చ (కొనసాగింపు) ... 15

4. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు - ... 21
ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరం

5. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానానికి సవరణలను ప్రతిపాదించుట గురించి ... 43

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము – మూడవ రోజు)

## ఆదివారం, మార్చి 13, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Please resume your seats. Question No.1579……

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

**గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు**

ప్రశ్న నెం .11(1579)

సర్వశ్రీ బాజిరెడ్డి గోవర్థన్ (నిజామాబాద్–రూరల్), మర్రి జనార్థన్ రెడ్డి (నాగర్ కర్నూల్), బానోత్ మదల్‌లాల్ (వైరా), బోడిగ శోభ (చొప్పదండి), చల్లా ధర్మారెడ్డి (పరకాల) –గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ. స్వంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు, శిథిలావస్థలో ఉన్న వాటికి కొత్త భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, నిర్మించాలని ప్రతిపాదించిన భవనాల సంఖ్య ఎంత?

ఇ.ఆ భవనాల అంచనా వ్యయం ఎంత?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):అ. అవునండీ.

ఆ. 1000

ఇ. 1000 కొత్త గ్రామ పంచాయతీ భవనాల అంచనా వ్యయం రూ.130 కోట్లు. భవనానికి రూ.13లక్షలు.

శ్రీ బాజిరెడ్డి గోవర్థన్ : అధ్యక్షా, గ్రామ పంచాయతీల విషయంలో రాష్ట్రంలో మొత్తం 8000 గ్రామ పంచాయతీలున్నాయి. 3125 పంచాయతీలకు పక్కా బిల్డింగ్సున్నాయి. 4500 పంచాయతీ బిల్డింగ్సు శిథిలావస్థలో ఉన్నాయి. 375 కొత్త గ్రామ పంచాయతీలకు బిల్డింగ్సు కావాలి. ఎన్ఆర్ఇజిఎస్‌లో 60:40లో మెటీరియల్ ఆపరేటెడ్ కాన్సెప్ట్ ఇస్తున్నారు. మీరు ఇచ్చేది రూ.13లక్షలు. సరిపోవు. గ్రామ పంచాయతీ ఆఫీస్, సెక్రటరీ ఆఫీస్, మీటింగ్ హాల్, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఒకరూమ్ చొప్పున ప్రతిపాదన ఉంది. అందుకోసం రూ20లక్షలు సరిపోతుందనిపిస్తుంది. కాబట్టి దానిని పెంచే అవకాశం ఉందా?

శ్రీ బి. శోభ: అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ బిల్డింగు లేక గ్రామ సభలు జరపాలంటే చెట్ల క్రింద గ్రామంలో టెంట్ వేసుకొని జరుపుకుంటున్నారు. కాని మన రాష్ట్రంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్సు అన్ని గ్రామ పంచాయతీలకు శాంక్షన్‌చేస్తామా? శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్సుకు కొత్త బిల్డింగ్సు ఇస్తామా? ఇస్తే ఎంత బడ్జెట్ ఇస్తారు? అది ఎప్పటి లోగా పూర్తి చేస్తారు. గ్రామ పంచాయతీలు ఉంటేనే ప్రజాసమస్యల మీద మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మీ ద్వారా మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ చల్లా ధర్మారెడ్డి: అధ్యక్షా, ఈ రోజు గ్రామ పంచాయతీల భవనాలు చూస్తే ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రింద కట్టిన భవనాలే చాలా ఉన్నాయి. ఆ గ్రామాలలో ఉన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని అటువంటి నిర్ణయాలు తీసుకోవాలంటే ఆ గ్రామానికి ఒక భవనం ఉండాలని ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మా నియోజక వర్గంలో గంగదేవపల్లిని ఆదర్శగ్రామంగా తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆ గ్రామం నుండి గ్రామ జ్యోతి కార్యక్రమం

చేపట్టడం జరిగింది. ఆ గ్రామంలోని గ్రామ పంచాయతీ బిల్డింగును స్థానికంగా ఉన్న గ్రామస్థులు ఐక్యంగా అయి వారే నిర్మించుకోవడం జరిగింది. సెక్రటరీకి, సర్పంచ్‌కి , మీటింగ్ పెట్టుకోవడానికి , అధికారులకు ఒక్కొక్క రూమ్ చొప్పున ప్లాన్ ప్రకారం కట్టుకున్నారు. చాలా గ్రామాలలో పంచాయతీ భవనాలు లేవు. చాలామంది చెట్ల క్రింద కూర్చునే పరిస్థితి వచ్చింది. కొంతమంది సర్పంచ్‌ల ఇళ్ల దగ్గర మిగతా కార్యక్రమాలు నడిచే పరిస్థితి ఉంది. అటువంటి వాటిని ఐడెంటిఫై చేసి 4500 గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగింది. 375 పంచాయతీలు అద్దెభవనాలలో ఉన్నాయి. గత దశాబ్దాల పాటు పాలించిన ఆంధ్ర పాలకులు వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. పల్లె ప్రగతి, గ్రామ జ్యోతి, పౌర సేవలు, ఉపాధి హామీ, ఆసరా ఫించన్, విద్య, వైద్య, పారిశుద్ధ్య కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్ణయించుకునే విధంగా ఆ గ్రామ పంచాయతీలో అన్ని రూమ్‌లు ఉండే విధంగా ప్లాన్ చేయాలని మంత్రిగారికి సూచిస్తున్నాను. ప్రభుత్వం యూనిట్‌కు రూ.13లక్షలు కేటాయించింది. పెద్ద పంచాయతీలకు కొంచెం ఎక్కువ డబ్బులు కేటాయిస్తే బాగుంటుంది. మా నియోజక వర్గంలో 49 గ్రామ పంచాయతీలకు బిల్డింగ్స్ లేవు. వాటిని శాంక్షన్ చేస్తే బాగుంటుంది. 103 గ్రామాలలో 42 తండాలు, హామ్లెట్స్ ఉన్నాయి. అక్కడ చిన్న చిన్న గ్రామాలున్నాయి. ఆ గ్రామాలలో ప్రజలు కూర్చుని మీటింగ్ పెట్టుకునే విధంగా చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. తారక రామారావు: రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీల సంఖ్య 8770. అందులో పంచా యతీరాజ్ డిపార్ట్‌మెంట్ గుర్తించింది 1650. ఆ పంచాయతీలకు బిల్డింగ్స్ కావాలి. 375 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు లేవు. అది కాకుండా 1275 గ్రామ పంచాయతీలలో శిధిలావస్థలో ఉన్నాయని గుర్తించాము. 1650 గ్రామ పంచాయతీలకుగాను 1000 గ్రామ పంచాయతీలకు రూ.130 కోట్లు విడుదల చేయడం జరిగింది. యూనిట్‌కు రూ.13లక్షల చొప్పున విడుదల చేశాము. కొత్తగా గ్రామ పంచాయతీ భవనం అంటే కొత్త రకమైన డిజైన్ రూపొందించడం జరిగింది. గౌరవ సర్పంచ్‌కు ఒక రూమ్, పంచా యతీ సిబ్బందికి ఒక రూమ్, ఇ పంచాయతీ వ్యవస్థకు వన్ స్టాప్ షాప్ పౌర సేవలు అందించడానికి ఒక రూమ్ పంచాయతీ సభ్యులతో మీటింగ్‌కోసం ఒక హాల్ ఉండేలా రూ.13లక్షల అంచనా వ్యయంతో నిర్మించాలని చూస్తున్నాము. ఇంతకుముందు ప్రభుత్వం యూనిట్‌కు రూ.10 లక్షలు కేటాయించారు. ఇప్పుడు మనం దానిని రూ.13 లక్షలు కేటాయిస్తున్నాము.1655 గ్రామ పంచాయతీలకు భవనాలు అవసరమని గుర్తించామో వాటిలో 1000 కొత్తగా గ్రామ పంచాయతీలు మంజూరు చేయడం జరిగింది.

10.10 ఉ. మిగతా 650 గ్రామ పంచాయతీలకు కూడా భవనాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. వాటితోబాటు సభ్యులు డిమాండ్ చేయకపోయినప్పటికీ కేవలం ఒకే రూమ్‌తో ఉన్న 621 గ్రామ పంచాయతీ భవనాలను కొత్త డిజైన్‌తో నిర్మించాలని ఆలోచనతో, ఆ 650 గ్రామ పంచాయతీలతోపాటు ఈ 621 గ్రామ పంచాయతీలకు అంటే మొత్తం 1271 గ్రామ పంచాయతీలకు భవనాలు ఇవ్వాలనే ఆలోచన గవర్నమెంట్‌కు ఉంది. దానితోబాటు ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలు దాదాపుగా మెటీరియల్ కాంపోనెంట్ జనరేట్ అయ్యే అవకాశం ఉంది. 60:40 నిష్పత్తిలో మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని ఆశిస్తున్నాము. కాబట్టి పెద్ద మొత్తంలో ఈ భవనాలను నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. బాజిరెడ్డి గోవర్ధన్ గారు ధర్మారెడ్డి గార్లు మాట్లాడుతూ పదమూడు లక్షల రూపాయలు సరిపోవని చెప్పారు. గౌరవ సభ్యులు రవీందర్ రెడ్డి గారు కూడా చెప్పారు. ఎక్కడైతే మేజర్ గ్రామపంచాయతీలున్నాయో, అంటే అయిదు వేలు జనాభా కలిగిన గ్రామ పంచాయతీలున్నాయో, అక్కడ మేము కూడా వాటా వేసుకుంటాము, ప్రభుత్వం కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారు ముందుకు వస్తే, ఆ విషయమై పరిశీలించడానికి మేము సానుకూలంగా ఉన్నాము. మేజర్ గ్రామపంచాయతీలు కనుక అవసరం అనుకుంటే మేము కూడా తప్పకుండా ఈ విషయమై ఆలోచిస్తాము. కొన్ని గ్రామాలలో ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఇచ్చాము. మండల కేంద్రాలలో కొన్ని చోట్ల గ్రామ పంచాయతీలున్నాయి. విలేజ్ సెక్రటేరియేట్ అన్నట్లుగా పెద్దమంచి భవనం కట్టుకోడానికి, అవసరమైతే వారు 25 లక్షల రూపాయలు వేసుకుంటే, ప్రభుత్వం వైపు నుండి మేము కూడా 25 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. గౌరవ సభ్యులు దీని వల్ల సంతృప్తి చెందుతారని ఆశిస్తున్నాను.

## హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టు

ప్రశ్న నెం. 12(1529)

సర్వశ్రీ/శ్రీమతి భట్టి విక్రమార్క, మల్లు (మధిర), కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (నల్గొండ), తమ్మన్న గారి రామ్మోహన్ రెడ్డి (పరిగి), డాక్టర్ జెట్టి గీత (జహీరాబాద్), ఉత్తమ్‌కుమార్ రెడ్డి నలమద (హుజూర్‌నగర్), డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి), అక్బరుద్దీన్ ఓవైసి (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకుత్‌పుర), జాఫర్

హుస్సేన్(నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ(చార్మినార్), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా(మలక్‌పేట), కౌసర్ మొయినుద్దీన్(కార్వాన్), గూడెం మైపాల్‌రెడ్డి(పటాన్‌చెరువు) – గౌరవనీయులైన పంచాయత్‌రాజ్, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ప్రభుత్వం, రూ. 14,700 కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాదులో మెట్రోరైలు నిర్మాణాన్ని చేపట్టి, 2017 జూలై నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ. ప్రస్తుత ప్రభుత్వం మెట్రోరైలు నిర్మాణంలోని అలైన్‌మెంట్లలో అనేక మార్పులను చేసి, పాత డిజైన్, అలైన్‌మెంటుతో మరల కొనసాగిస్తున్న విషయం వాస్తవమేనా,

ఇ. దీని వల్ల ప్రభుత్వంపై వేల కోట్ల అదనపు భారం పడి, ప్రాజెక్టును పూర్తి చేయడంలో జాప్యం కలుగుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారకరామా రావు): అ. అవునండీ. అయితే ఆర్థిక సంవత్సరం ముగింపులో రుణదాతలు ఆమోదించిన విధంగా ప్రాజెక్టు వ్యయం రూ.14,132 కోట్లు.

ఆ. లేదండీ.

ఇ మరియు ఈ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి శోభను ఇచ్చే మెట్రో రైల్ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ని నగరంలో చాలా చోట్ల మార్చాలని అనుకున్నారు. అలా మార్చడం అనివార్యమని, అలా మార్చకపోతే ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్లదని గౌరవ ముఖ్యమంత్రి గారు మెట్రో రైల్ అధికారులను ఆదేశించిన మాట వాస్తవమని అనేక పత్రికలలో చదివాము, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చాలా కథనాలు విన్నాము. హైదరాబాద్ నగర ప్రజానీకం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడం కోసం, హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు 2017 జూలైనాటికి పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగింది. మంత్రి గారు సమాధానమిస్తూ, అలైన్‌మెంట్‌కి సంబంధించి మేము ఏమీ మార్చలేదని, మార్చడానికి ప్రయత్నం చేయలేదని, ఎటువంటి భారం పడలేదనే అర్థం వచ్చేటట్లుగా మాట్లాడారు. వారు స్పష్టంగా చెప్పకపోయినా వారి సమాధానం ఆ రకంగా గోచరిస్తోంది. నాకు తెలిసి, ఈ అసెంబ్లీ ముందు ఎట్టి పరిస్థితుల్లో అలైన్‌మెంట్‌ను మార్చాలని, మెట్రో రైల్ ప్రాజెక్టును ఆలస్యం చేసిన మాట వాస్తవం అని ఈ అసెంబ్లీలో ఉన్న శాసనసభ్యులకే కాకుండా రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలుసు. సుల్తాన్ బజార్ దగ్గర కూడా అలైన్‌మెంట్‌ను మార్చాలని, ఎంజీబీఎస్, ఫలక్‌నుమా మార్గాలలో కూడా అలైన్‌మెంట్‌ను మార్చాలని, మీరు చేసిన ప్రయత్నాలకు అదనంగా ఈ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పైన మూడు వేల కోట్ల రూపాయల నుండి ఆరు వేల కోట్ల రూపాయల అదనపు భారం పడింది. ఆ భారం కూడా హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్‌లో ప్రయాణం చేసే ప్రయాణీకులపై మోపుతారనే ఆలోచన ఉందని రాష్ట్రంలో అందరూ అనుకుంటున్నారు. ఇది వాస్తవమా కాదా? ఈ ప్రాజెక్టును డిలే చేయడం వల్ల, ఈ అలైన్‌మెంట్‌ను మార్చమని మెట్రోరైల్ అధికారులకు ఆదేశాలివ్వడం వల్ల , వాళ్లను పిలిపించి చెప్పడం వల్ల ఇది ఆలస్యమైన మాట వాస్తవమా కాదా? ఇది ఆలస్యం అవ్వడం వల్ల ప్రాజెక్టు వ్యయం పెరగడం వాస్తవమా కాదా? అసెంబ్లీ ముందు అలైన్‌మెంట్ మార్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారు సాక్షాత్తు ఈ అసెంబ్లీలో చెప్పిన మాట వాస్తవమా కాదా? మేము అప్పుడు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఈ మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసినప్పుడు, హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చడానికి ఇది బాగా ప్రయాణీకులకు ఉపయోగపడుతుందని చెప్పాము. ఆనాడు 13వ శాసనసభలో సభ్యులుగా వున్నప్పుడు శాసనసభ ముందు అలైన్‌మెంట్ మారిస్తే ఇబ్బందులు వస్తాయని అన్నారు. హెరిటేజ్ బిల్డింగ్‌పైపు నుండి మెట్రో రైలు వెళ్తుంది కాబట్టి దాని వల్ల నష్టం జరుగుతుంది అంటే, ఇక్కడ నుండి టేపులతో సహా మీడియా వ్యవస్థను తీసుకెళ్లి, కొలిపించి చూపించాము. ఈ విషయం గురించి ఒక సమావేశంలో చెప్పిన తరువాత అలైన్‌మెంట్‌ను మారుస్తామని చెప్పిన మాట వాస్తవమా కాదా? సెక్రటేరియేట్‌లో జరిగిన ఆనాటి ఆల్ పార్టీ మీటింగ్‌లో మెట్రోరైల్ అలైన్‌మెంట్‌ను మార్చడం వల్ల హైదరాబాద్ నగర ప్రజల పైన భారం పడుతుంది కాబట్టి మార్చవద్దని చెప్పినా కూడా మారుస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట వాస్తవమా కాదా? ఇప్పుడు మంత్రి గారు, అటువంటిది ఏమీ లేదు, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానం చెబుతున్నారు. జరిగిన వాస్తవాలన్నీ ఈ రకంగా ఉన్నాయి. సభలో ఇటువంటి సమాధానాలు చెప్పడం వల్ల వాస్తవ పరిస్థితులు సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియడం లేదనే భావనతో నేను ఉన్నాను. అలైన్‌మెంట్ మార్చాలనే ఆలోచనతో మెట్రో రైల్

ప్రాజెక్టును డిలే చేసిన మాట వాస్తవమా కాదా? డిలే చేయడం వల్ల ఈ ప్రాజెక్టు పైన భారం పడిందనే మాట వాస్తవమా కాదా? ఆ భారాన్ని మెట్రో రైల్‌లో ప్రయాణం చేసే ప్రయాణీకులపైన పెడుతున్న మాట వాస్తవమా కాదా అని మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను.

శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మెట్రో రైల్‌ను మన అసెంబ్లీ వెనుకవైపు నుండి తీసుకెళ్లాలి, అమరవీరుల స్తూపం అసెంబ్లీ ముందు ఉండడం వల్ల మెట్రో రైలు వెళ్లడానికి అడ్డంగా ఉంటుందనే అపోహతో గతంలో ప్రభుత్వం వైపు నుండి, చాలా సార్లు పత్రికలలో ప్రకటనలు రావడం జరిగింది.అలైన్‌మెంట్‌ను మార్చి అసెంబ్లీ వెనుక నుండి తీసుకెళ్తామని, డీజీపి ఆఫీసు బిల్డింగ్స్‌ను కూలగొడతామని చాలాసార్లు చర్చిండం ప్రజలు గమనించారు. దీని వల్ల సుమారు మూడు వేల కోట్ల రూపాయల నుండి ఆరు వేల కోట్ల రూపాయల వరకూ అదనంగా ఖర్చు అయ్యే అవకాశం ఉంది. సుల్తాన్ బజార్ దగ్గర ప్రాన కట్టడాలను మార్చవలసి వస్తుందని చాలా సార్లు చర్చకు రావడం జరిగింది. ఈ ప్రాజెక్టు డిలే చేయడం వల్ల మూడు వేల కోట్ల రూపాయల నుండి ఆరు వేల కోట్ల రూపాయలకు ప్రాజెక్టు వ్యయం పెరగడం మూలంగా ప్రభుత్వం నుండి ఈ ప్రైవేట్ కంపెనీల వాళ్లకు డబ్బు అదనంగా ఇవ్వబోతున్నారా, లేదంటే వాళ్ల గడువును ఎక్స్‌టెండ్ చేయడం జరిగిందా అని అడుగుతున్నాను. మెట్రోరైల్‌లో ప్రయాణించే ప్రయాణీకులపై అదనపు భారం వేయబోతున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

10.20 ఉ. SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, through you I would like to ask the Hon'ble Minister few questions. The first and foremost question is, what is the time duration for completion of this project ? What we know right now is that the project is delayed and the lease period if I am right it is for 37 years. The project is delayed and if the project is delayed will the lease period be increased from 37-40 years is my question? Another question is that what is the total extent of land i.e., Government land and private land which is being getting allotted to metro train or contractor for implementing this project? What is the total extent of commercial built up space that would come up on this land, which will be given by the Government and also acquired by the private people? Sir, if I am wrong I may be corrected. According to my information, 269 acres will be given for metro train. In that Sir, again if I am wrong I may be corrected. 18.5 million sq. feet area would be built up and that would be leased out. I would also like to know from the Hon'ble Minister that in these three lines, how many properties are being getting affected?

اگر منسٹر صاحب مجھے ایک ایک لائن کا الگ الگ دیں گے تو اچھا ہوگا۔

What is the amount which is paid as compensation to the owners whose property will be affected in this three lines? I would also like to know what is the amount which is being allocated for electrical supply? I would also like to know from the Hon'ble Minister as what is the minimum and maximum fare? How many kilometers will be the minimum fare cover and how many kilometers the maximum fare will cover? I would also like to know as to how many stations are coming? If am wrong I may be corrected. According to my information, 66 stations will come. In this 66 stations, are you going to provide with commercial activities? If you are going to provide commercial activities, I would like to know from the Government what is the expected amount on those commercial activities? I would also like to know what is the total built up area? If you kindly give permission I would like to enlighten this House few details. When I had earlier said that 18.5 million that means 180.50 lakh sq.feet. Sir, I want to give an example. Again I am subjected to correction. If rent of Rs.20 is collected for 180.50 lakh sq.feet per month amount comes to Rs.38.10 crore and per annum if we calculate it will be Rs.38.10 crore multiplied by 12 months. That will come upto Rs.457.20 crore. For 35 years, the total amount will be Rs.16,002 crore only on the built up space. I would also like to know from the Hon'ble Minister who is going to collect commercial space revenue? Is it GHMC?

On the pillars of Metro train, if there is any hording or if there is any hording in the station or if there is any advertisement in the train, all the revenue will go to metro train. This is one commercial activity.

Coming to the passengers, as per the agreement they say on an average a person can travel 10 kms per day. After 4 years, the passenger expected to go is 17 lakh. If I am wrong I may be corrected. An average of Rs.14 is collected from 17 lakh, it will be again Rs.2.38 crore and Rs.71.4 crore per month and if we have to see per annum it is going to be Rs.856 crore for 30 years it is going to be 25,704 crore.

پچیس ہزار کروڑ روپے صاحب ٹکٹس میں!

Coming to parking, per car as per the agreement they are going to take Rs. 10 for 4 wheeler and Rs. 4 for 2 wheeler. If we calculate 66 stations at Rs.8 on an average, the amount coming under parking is Rs.1,60,000 per day and Rs.48,00,000 per month and 5,76,00,000 per annum and for 30 years, it is going to be Rs.172.80 crore.

Sir on advertisement the expected revenue is Rs.3000 crore. I do now know what sort of agreement is this? I would say that anyone can implement this agreement. If you would have given me this contract, without having single paisa in my pocket, I could have even implemented it. In 37 years, how much amount Metro Train would get? If we calculate, the total expenditure on this project, if I am wrong I may be corrected, previously it was Rs.12,000 crore and out of Rs.12,000 crore, Rs.1000 was paid by the Government of India and the State Government was giving its share and they were investing. The total investment of the company which is implementing the Metro Train is only Rs.12,000 crore. If we take out maintenance charges, expenditure, salaries, the total profits the company would get in 37 years is Rs.1,18,892 crore. What is this Sir? We need to have an enquiry into this. I have been demanding from so many years that an enquiry should be conducted. Why the enquiry is not being conducted? Why are they giving left and right lands? MIM demanded and requested for change of alignment. We demanded because old city has eastern and western sides…….

మిస్టర్ స్పీకర్: అక్బరుద్దీన్ గారూ -ఈ రాష్ట్ర చరిత్రలో ఇంత సుధీర్ఘమైన ప్రశ్న ఉండకపోవచ్చు. మంత్రిగారు రిప్లై ఇచ్చిన తరువాత మళ్లీ సప్లిమెంటరీలు అడుగవచ్చు.

SRI AKBARUDDIN OWAISi: After the Hon'ble Minister gives reply, I request you to kindly give me another opportunity so that I can ask more supplementary questions.

صاحب! میں صرف alignment پر بول کر ختم کردیتا ہوں۔

మిస్టర్ స్పీకర్: అక్బరుద్దీన్ గారూ, మంత్రిగారు రిప్లై ఇచ్చిన తరువాత మళ్లీ సప్లిమెంటరీలు అడుగవచ్చు.

SRI AKBARUDDIN OWAISi: About the alignment, Old City is covered in eastern and western parts. The eastern area is covered by MMTS. MMTS is covering the eastern area. One line was there and now two lines are coming and that line is coming right from Miyapur and it is going till Shamshabad airport.

10.30 ఉ. The alteration in alignment which we have proposed will cover Salarjung Museum, Osmania Hospital, Maternity Hospital and also Nehru Zoological Park. It is going to cover all these areas. So, the explanation given by Metro Train is that they won't cross Musi River. I want the Hon'ble Speaker to order an enquiry to go into the aspects of 'how did they go into Musi River' and 'whether they get environmental clearance?' I want the Hon'ble Minister to be specific. Is there any environmental clearance required? A PIL has been filed questioning the Metro People 'how did they get into Musi?.' They went into Musi. They erected Pillars in Musi. When we demanded, they said they can't go into Musi unless they get environmental clearance from Government of India.

صاحب! ہمارے لئے نہیں ہوسکتا اور ان کے لئے ہوجاتا؟

We are not against Metro Train. We want Metro Train, but at the same time Y.S.Rajasekhar Reddy Museum is here. Agreement says – 500 Meter distance should be maintained for erecting the pillar. Let all Parties go there and see whether they maintain 500 meters – it is just walkable distance from here. They are violating all the rules and regulations left and right. I would like to come on record and say that this is the biggest scam. It was MAYTAS before SATYAM. The Congress gave them and they gave it up. This Government is very sincere and committed. Kindly order an enquiry into all the details. Let us all sit together and say why should they take money. Let the State Government have that money and not any individual.

Thank you.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో ఇంత విస్తరంగా ప్రశ్నలడిగిన తరువాత సమాధానం చెప్పడానికి కూడా మాకు అంతే సమయం ఇవ్వాలని కోరుతున్నాను. లేదా దీనపై షార్ట్‌డిస్కషన్ ఫామ్‌లో సమాధానం చెప్పమన్నా చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రశ్నోత్తరాల సమయంలో చాలా సవివరంగా

అడిగినందున దానికి సవివరంగా చెప్పాల్సి ఉంటుంది. గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు రి –అలైన్‌మెంట్ గురించి అడిగారు. వారు అడిగిన ప్రశ్న, మాకు వచ్చిన ప్రశ్న Whether it is a fact that the present Government has made several changes in the alignments in the construction of the Metro Rail and again continuing with the old design and alignment. అదేవిధంగా గవర్నమెంట్ ఏమైనా మార్పులు చేసిందా అని అడిగారు. మేము దానికి చాలా స్పష్టంగా లేదని చెప్పాము. అలైన్‌మెంట్ మార్పులను పరిశీలించలేదని నేనెక్కడా చెప్పలేదు. అలైన్‌మెంట్ మార్పులు చేయలేదని చెప్పాము. దానికి కట్టుబడి ఉన్నాను. అందులో ఎటువంటి అనుమానం లేదు. అందరు సభ్యులు మాట్లాడింది చూస్తే రెండు విషయాలు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి. జాప్యం జరుగుతుందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. రెండవది అడిషనల్‌గా పడే బర్డెన్‌ను సామాన్యుల మీదకు మీరు వేస్తారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మీద్వారా గౌరవసభ్యులకు సవివరంగా చెప్పాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు నిన్నమొన్న ప్రారంభం అయింది కాదు. ఈ ప్రాజెక్టుకు కన్సెషన్ అగ్రిమెంట్ జరిగింది 2010వ సంవత్సరం Concessionaire Agreement was signed by the then Contractor in September, 2010 సెప్టెంబర్ 2010 నుంచి జూన్2012 వరకు 21 నెలలపాటు ఆనాడు అప్పుడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఆ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలను తీసుకోలేకపోయింది. రెండు సంవత్సరాల పాటు ఆ ప్రభుత్వంలో ఎలాంటి పురోగతి జరగలేదు. దాని తరువాత జూన్ 2012 నుంచి బయట ఉన్న శివారు మున్సిపాలిటీలైనా ఉప్పల్, ఎల్‌బినగర్, మియాపూర్‌లలో, రహదారుల వైశాల్యం పెద్దగా ఉన్నచోట కొన్ని పనులు జరిగాయి. కోర్ సిటిలో నిజంగా రోడ్ ఎక్స్‌పాన్షియన్ చేయాల్సిన పనులు, కొంత లాండ్ అక్విజిషన్ చేయాల్సిన ప్రాంతాల్లో టిఆర్‌ఎస్ పార్టీ వచ్చిన తరువాతనే పెద్దమొత్తాల్లో పనులను ప్రారంభించాము. ప్రధానంగా దాదాపు 200 కోర్టు కేసులు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 190 కేసుల్లో మనం విజయం సాధించాము. అన్నీ కూడా క్రిటికల్ ప్రాపర్టీస్. గతంలో కోర్ సిటి బేగం పేటలో పెద్ద జబ్బార్ బిల్డింగ్ ఉంటుంది, దాని ప్రక్కనే అల్లాఉద్దీన్ బిల్డింగ్ ఉంటుంది. ఈ రెండింటిలో కూడా గత 30 సంవత్సరాలుగా వ్యాజ్యాలు కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించుకున్నాము. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు ప్రాంతంలో కూడా రాంరెడ్డి అనే పెద్ద మనిషి కోర్టుకు వెళ్లారు. ఆ జంక్షన్ చాలా కీలకమైనది. ఏజీగారు చాలా సమర్థవంతంగా కేసును ఫాలోఅప్ చేయడం వల్ల పరిష్కారం జరిగింది. సారధి స్టూడియోస్ కూడా చాలా కీలకమైన జంక్షన్. అక్కడ ఒక ఎకరం భూమికి సంబంధించిన సమస్య పరిష్కారం అయ్యింది. కొన్ని రిలీజియస్ స్ట్రక్చర్స్‌కి సంబంధించిన సమస్యలు. ఇస్కాన్ టెంపుల్, ఎస్‌పిజి చర్చి సికింద్రాబాదుకు సంబంధించిన సమస్యలను చాలా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకున్నాము. దానితోబాటు డెమొలిషన్ విషయం. కంట్రోల్ అనుము ఉన్న చిన్న ఇబ్బందిని కూడా డెమొలిష్ చేసుకున్నాము. యూసుఫ్‌గుడ మధురనగర్ జంక్షన్ మధుర నగర్ కారిడార్ 3లో ఉన్న కోర్టు కేసుని కూడా గెల్చుకున్నాము. చిక్కడపల్లి, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, నారాయణ గుడా ఇటువంటి వాటినన్నీ కూడా పరిష్కరించుకొని ముందుకుపోతున్నాము. I just put it in the context. I would like to point out to my friend here మనదేశంలోనే బెంగుళూరులో మెట్రో చేపట్టారు. ఢిల్లీలో మెట్రోని పూర్తి చేస్తున్నారు. చెన్నైలో మెట్రో పూర్తి చేశారు. బెంగుళూరులో కేవలం 6 కిలోమీటర్ల ఎలివేటెడ్ మెట్రో చేయడానికి 7 సంవత్సరాల సమయం పట్టింది. ఢిల్లీలో ఉన్న 25 కిలోమీటర్ల ఎలివేటడ్ మెట్రో పోర్షన్‌ను చేయడానికి 7.6 సంవత్సరాలు పట్టింది. చెన్నైలో 8 కిలోమీటర్ల ఎలివేటెడ్ మార్గాన్ని పూర్తిగా చేపట్టడానికి 6 సంవత్సరాలు పట్టింది. మన హైదరాబాద్ మహానగరంలో మనం చేపట్టిన 72 కిలోమీటర్ల మెట్రో మార్గం మొత్తం కూడా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు. 6 కిలోమీటర్లకు 7 సంవత్సరాలు, 8 కిలోమీటర్లకు 6 సంవత్సరాలు పట్టినప్పుడు ఆలెక్కల ప్రకారం చూస్తే మనకు పెద్ద మొత్తంలో సమయం పడుతుంది. కానీ, మనం తీసుకున్న కార్యక్రమాల వల్ల, టిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పనుల్లో జాప్యం జరగకుండా వేగవంతంగా జరగడానికి మానిటర్ చేస్తున్నామని చెప్పాను. గౌరవ చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో ఒక స్పెషల్ టాస్క్‌ఫోర్సుని ఏర్పాటు చేశాము. రెవిన్యూ, హెచ్‌ఎమ్‌ఆర్, ఎల్ అండ్ టి మొదలైన డిపార్టుమెంట్స్‌తో ప్రతి 15 రోజులకు ఒకసారి విధిగా Every 15 days he is reviewing at his level దాని వల్ల ఈ రోజు ప్రాజెక్టు మనం అనుకున్న విధంగా ముందుకు పోతుంది. అలైన్‌మెంట్ మార్పుల పరిశీలన వల్ల మెట్రో పనుల్లో జాప్యం జరుగుతుందనే అనుమానాన్ని గౌరవ సభ్యులు వ్యక్తం చేశారు. కానీ అది సత్యదూరం. ఎక్కడా కూడా ఎలాంటి జాప్యం జరగలేదు. అవును. మేము ఎగ్జామిన్ చేశాము. దానికి సంబంధించిన వివరాలను కూడా చెబుతాను. మూడు అలైన్‌మెంట్‌ల మార్పుల విషయాన్ని మేము స్టడి చేశాము. దానికి సంబంధించిన వివరాలను కూడా సభ ముందు చెబుతాను. ఈ అలైన్‌మెంట్‌ను పరిశీలిస్తున్న క్రమంలో మిగతా ప్రాంతాల్లో పనులు యథావిధిగా శరవేగంగా

జరుగుతున్నాయి. I am happy to report about this. ఈరోజు వరకు మొత్తంగా Out of the 2800 pillars that have to be laid ఇప్పటికే 2000 పిల్లర్లను అనగా 74శాతం ఇప్పటికే పూర్తి చేసుకున్నాము. 2106 ఫౌండేషన్‌లను వేసుకున్నాము. 1992 పిల్లర్లను పూర్తి చేసుకున్నాము. దాదాపు 20700 సెగెమెంట్‌లను పూర్తి చేసుకున్నాము. మొత్తంగా 43కిలోమీటర్ల వయాడక్ట్‌ని పూర్తి చేసుకున్నాము. మొత్తం ప్రపంచంలోనే 43కిలోమీటర్ల వయాడక్ట్‌ని అన్నింటికన్నా వేగంగా పూర్తి చేసుకొని ఒక వరల్డ్ రికార్డుని నెలకొల్పామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

( ట్రెజరీ బెంచీల సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రాజెక్టులో జాప్యం జరగడంలేదని బల్లగుద్ది చెప్పడానికే ఈ మాటను చెప్పవలసి వచ్చింది. ఎక్కడా కూడా జాప్యం లేదు. ఫైనాన్షియల్ ఇష్యూస్ గురించి, అలైన్‌మెంట్ ఛేంజెస్ గురించి చాలా సవివరంగా చెప్పారు. ఫైనాన్షియల్ ఇష్యూస్ గురించి ఒక స్పష్టమైన మాటను చెప్పాల్సి ఉంది. ఫైనల్ ప్రాజెక్టు కాస్ట్ చూసినట్లైతే ఇది గ్లోబల్ బిడ్. ఆషామాషీగా ఏదో ఎవరోఎవరికి ఇవ్వాలని చేసింది కాదు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలనేవి 5సంవత్సరాలకి ఒకసారి, ప్రజల ఆలోచనలకు అణుగుణంగా మారుతుంటాయి. ఈ ప్రాజెక్టుని గతంలో కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చింది. సెప్టెంబర్ 2010లో ఈ అగ్రిమెంట్ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆనాడు కొన్ని ప్రాతిపదికల ఆధారంగా ఎల్‌అండ్‌టి సంస్థతో కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌కు వచ్చింది. ప్రభుత్వాలు మారవచ్చు. But Institutions are permanent. ఈ రోజు ఆ ప్రభుత్వం పోయి ఈ ప్రభుత్వం వచ్చినందున ఆ కాంట్రాక్టుని పూర్తిగా రద్దు చేసి మళ్లీ మొదటి నుంచి చేవడ్డానంటే అంత ఈజీ కాదు. కొన్నిసందర్భాల్లో కొన్ని మంచి కాంట్రాక్టులు, కొన్ని చెడ్డ కాంట్రాక్టులు వస్తాయి. ఇవ్వన్నీ కూడా లెగసీ. లెగసీ అన్నప్పుడు ఒక గవర్నమెంట్ నుంచి మరొక గవర్నమెంట్‌కు వచ్చేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు.

**10.40 ఉ.** I respect my friend, Sri Akbaruddin Owaisi for all the homework done by him. I don't have any problem. If you want me to elaborate now, I will elaborate, or else I will come in other form. I come prepared. ఈ ప్రాజెక్ట్ మొత్తం గ్లోబల్ బిడ్స్ పిలిచిన క్రమంలో మొత్తంగా ఆనాడు L&T అనే సంస్థకు ఏ పద్ధతిలో ఇచ్చారంటే మొత్తం ఈ ప్రాజెక్టుకు సంబంధించి 14,132 కోట్లు అంచనా వ్యయం వస్తుందని వారు వచ్చారు. అందులో ఏ నిర్మాణ రంగ సంస్థ అయితే ప్రభుత్వానికి ఉన్న నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం మీద తక్కువ భారం వేస్తాను అని ముందుకు వచ్చిందో వారికి ఈ ప్రాజెక్టు ఇవ్వడం జరిగింది. మొత్తం ప్రాజెక్టు రేటులో 10శాతంను విజిఎఫ్ క్రింద ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఈ వయబిలిటి గాప్ ఫండ్ ఎందుకని మీరు అడగవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం 200 మెట్రో ప్రాజెక్టులు ఉన్నాయి. I would like to ask my friend, Sri Akbaruddin Owaisi to listen to this. Out of the 200 Metro Projects in the World that are currently underway today, I would like to come on record, only 4 are profitable. మొత్తం 200 ప్రాజెక్టులలో కేవలం 4 ప్రాజెక్టులు మాత్రమే లాభాల బాటలో ఉన్నాయి. అంటే ప్రజా రవాణా వ్యవస్థలో సాధారణంగానే నష్టాల్లోనే నడుస్తాయి తప్పా ఆయన చెప్పినట్లు లక్షల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని అనే విషయానికి వస్తే ఇంత పెద్ద ప్రాజెక్టులకు సంబంధించి 14 లేక 15 వేల కోట్ల రూపాయలు వెచ్చించాలన్నప్పుడు ఏ ప్రభుత్వం వద్ద కూడా అంత పెద్ద మొత్తం ఉండదు. This is the World's largest Public Private Partnership Project. I would like to put it on record. దానిలో భాగంగా ఒక వినూత్నమైన మోడల్‌ను ఆనాటి ప్రభుత్వం ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా ఎంచుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభంలో అంచనా ప్రకారం 14,132కోట్లు అన్నారు. ఈ మొత్తంలో 10శాతం కేంద్ర ప్రభుత్వం విజిఎఫ్‌గా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి ముందుకు వచ్చింది. 14,132కోట్లలో 1,432కోటు తీసేస్తే L&T వెచ్చించాల్సింది 12,674కోట్లు. అదే రకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి దాదాపు 3వేల కోట్ల రూపాయలు R&R, Land Acquisition & Shifting of Utilities కి డబ్బులు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. మొత్తం లీజ్ పీరియడ్ 35 సంవత్సరాలు. The Contract also envisages extendable by another 25 years. This is not pushed in by me. This is the contract that has been agreed upon by the previous Government with the Concessionaire. So, it is 35 years plus extendable period of 25 years which is also factored in. Now, having said that – how much land has been given to make this project viable. Apparently the then Government had decided that the model they would follow is - కేవలం ఈ ప్రాజెక్టును ప్రయాణీకుల చార్జీల మీదనే నడిపితే వయబుల్ కాదు. వారు ప్రవేశ పెట్టిన financial model

ఏమిటంటే ఈ ప్రాజెక్ట్ ప్రారంభించిన తరువాత 50శాతం ప్రయాణీకుల చార్జీల ద్వారా రావాలి. And then 45 per cent is to come from rentals and 5 per cent from advertisements on the Metro Pillars. Having said that, 35 years lease ఉంది. 212ఎకరాల ప్రభుత్వ భూమి మరియు 57 ఎకరాల ప్రైవేటు భూమి, మొత్తం కలిపితే 269 ఎకరాలు ఇచ్చారు. What is being built up there? Almost 1805 million sq. feet space is being built up. Out of which the first phase is about 6 million sq. feet. This is being built up now. They will be completing 18.5 million sq. feet in phases and out of which 1/3rd would be built right now. I would like to point out once again. According to the Projections of the Concessionaire and also according to the Contract, the operational break-even will be achieved in 36 years.

ہمارے پاس جو information ہے، اس کے حساب سے چھ سال میں اس کا آپریشن ہوگا۔ آپ نے fare کی جوبات کی۔۔۔

ఇందులో స్లాబ్స్ ఉన్నాయి. 2010సంవత్సరంలో కాంట్రాక్ట్ వచ్చినప్పుడు 8రూపాయల నుండి 19రూపాయల వరకు ఉంటుందని అని చెప్పారు. కాని, ఈరోజు 5స్లాబ్స్‌లో 13 నుండి 25రూపాయల వరకు ఇప్పటి చార్జీలు ఉండే అవకాశం ఉంది.

చివరగా అలైన్‌మెంట్ మార్పుల విషయానికి వస్తే నేను కూడా ఆనాడు ఒక శాసన సభ్యునిగా టిఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆనాటి ముఖ్యమంత్రి గారిని కూడా పలుమార్లు కలిసాము. అయితే మా ప్రభుత్వానికి ఉన్న ప్రజాస్వామిక లక్షణాన్ని కూడా మేము చెప్పాల్సి ఉంది. 2010సంవత్సరంనుండి అంటే ఈ ప్రాజెక్ట్ ప్రారంభం అయిన దగ్గర నుండి 2014సంవత్సరం వరకు పలు సార్లు even my Friend Sri Akbaruddin Owaisi has written Letters to the Government on 27.09.2010, 16.08.2011 and also on 02.09.2014 seeking change in alignment in Old City. ఆయన మూడు ఉత్తరాలు వ్రాసినా మేము పది సార్లు కలిసినా, అసెంబ్లీలో పలు మార్లు ప్రస్తావించినా అప్పుడు ఉన్న ప్రభుత్వం కనీసం పరిశీలన కూడా చేయలేదనే విషయాన్ని తమరి ముందుకు తీసుకు వస్తున్నాను. ప్రస్తుత ముఖ్యమంత్రి టిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర రావు గారి నేతృత్వంలో అలైన్‌మెంట్ మార్పులను ప్రతిపాదించిన మాట వాస్తవం. ఆ అలైన్‌మెంట్ మార్పుల మీద పరిశీలించిన మాట కూడా వాస్తవం. మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఆ అలైన్‌మెంట్‌లు మార్పించిన మాట కూడా వాస్తవం. ఈ విషయమై అసెంబ్లీ ముందు అమర వీరుల స్థూపాలు, అసెంబ్లీ ముందు నుండి మెట్రో రైలు వెళ్లడం కరెక్ట్ కాదు. అసెంబ్లీ భవనానికి కూడా ఇబ్బంది ఉంటుందనే ఉద్దేశంతో అలైన్‌మెంట్ మార్పును ప్రతిపాధించిన మాట వాస్తవం. జనవరి 20, 2015 సంవత్సరంలో L&T వారికి, హైదరాబాదు మెట్రో రైల్ వారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర ద్రాయడంతోబాటు మూడు మార్గాలను పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. అవి ఏమిటంటే అసెంబ్లీ ముందు, సుల్తాన్ బజార్ ముందు మరియు ఓల్డ్ సిటి. ఈ మూడు చోట్ల అలైన్‌మెంట్ మార్పులు జరగాలని మాకు రిక్వెస్ట్‌లు ఉన్నాయి, మేము ఒక ప్రజా స్వామిక ప్రభుత్వంగా పరిశీలించమని ప్రతిపాధిస్తున్నాము దీనిని ఏ రకంగా చేస్తే బాగుంటుందని వారిని అడగడం జరిగింది. జనవరి 20, 2015న ఒక టెక్నో కమర్షియల్ స్టడీని, ఒక కాంప్రహెన్సివ్ ఫీజిబిలిటీ రిపోర్ట్ కూడా ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ తోబాటు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి CRRI అనే సంస్థ ద్వారా వైబ్రేషన్ అనాలసిస్, ఇంపాక్ట్ స్టడీ చేసి 15-09-2015 నాడు మనకు ఒక రిపోర్ట్ సబ్మిట్ చేశారు. అందులో వారు స్టడీ చేసింది ఏమంటే అసెంబ్లీ ముందు నుండి మెట్రో రైలు వెళ్లకూడదు, ముందు నుండి వెళ్లాలి అన్నప్పుడు 8 ఆప్షన్లను వారు పరిగణనలోకి తీసుకున్నారు. తరువాత వాటినుండి 3 ఆప్షన్లను షార్ట్ లిస్ట్ చేశారు. ఒకటి నిరంకారి భవన్ నుండి అయోధ్య హోటల్ మీదుగా లక్డీకపూల్ బ్రిడ్జ్ మీదుగా పోలీస్ భవనాల వెనక నుండి పబ్లిక్ గార్డెన్స్ నుండి తెలుగు యూనివర్సిటికి తీసుకెళ్లే ప్రయత్నం.

**10.50 ఉ.** అధ్యక్షా, రెండవ మార్గం నిరంకారి భవన్ నుంచి అయోధ్య జంక్షన్ మీదుగా నీలోఫర్ ఆసుపత్రి మీదుగా బజార్ ఘాట్ జంక్షన్ మీదుగా యుసుఫియన్ దర్గా మీదుగా ఏక్‌మినార్ మాస్క్ నుంచి లతా టాకీస్ వరకు. మూడవ మార్గం లక్డికపూల్ మెట్రో స్టేషన్ అక్కడ నుంచి సువిధ పోలీస్ బిల్డింగ్ వెనుక నుంచి డి.జి.పి. ఆఫీస్ వెనుక నుంచి అసెంబ్లీ వెనుక నుంచి జూబ్లి హాల్ పక్క నుండి పబ్లిక్ గార్డెన్స్ వరకు. ఇవి మనకున్న మూడు మార్గాలు. ఈ మూడు మార్గాల్లో మాకు సి.ఆర్.ఆర్.ఐ వారు తెలిపినది ఏమంటే, మూడవ మార్గం కొంత ఫీజబుల్ అని. మిగిలినవి ఫీజబుల్ కావని తెలిపారు. ఫీజబుల్ అని తెలిపిన తరువాత మరల ఒక డిటేల్డ్ స్టడీ చేసి, ఆ స్టడీలో vibrational analysis అంటే, మన పాత జూబ్లి హాల్ బిల్డింగ్ ఏదైతే ఉందో, ఎక్కడైతే మన కౌన్సిల్ సమావేశాల జరుగుతున్నాయో, ఆ బిల్డింగ్ పక్కన నుంచి 7 మీటర్ల మార్గము వస్తోంది. 7 మీటర్లు అనుకున్నప్పుడు Jubliee Hall is a

notified heritage. హెరిటేజ్ బిల్డింగ్‌కు సంబంధించిన ప్రాముఖ్యత తెలిసిన మిత్రులు చాలామంది ఉన్నారు. 7 మీటర్ల పక్కన నుంచి పోతున్నప్పుడు, జూబ్లి హాల్ పై కప్పు చూస్తే ఇప్పటికే పగుళ్లు వచ్చాయి. మరల వారు స్టడీ చేసిన తరువాత ఇచ్చిన రిపోర్టు ఏమంటే, ఏ పరిస్థితుల్లో కూడా మంచిది కాదని హెరిటేజ్ బిల్డింగ్‌కి ముప్పు ఉందని, జూబ్లి హాల్ అనేది మెట్రో రైల్ నుంచి అటువైపు నుంచి కనుక పంపితే పడిపోయే ప్రమాదం ఉందని వారు రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టు వారు ఇచ్చిన పిదప ఆ మూడు మార్గాలు షార్ట్ లిస్ట్ చేసి వాటిని పరిశీలించాము. ఒక ప్రజాస్వామిక ప్రభుత్వానికి ఉండవలసిన లక్షణం ఏమంటే, ఒకసారి ప్రజల నుంచి కానీ, సంస్థ నుంచి విజ్ఞప్తులు వచ్చినప్పుడు పరిశీలించి వాటిని పూర్తి స్థాయిలో అధ్యయనం చేయించిన తరువాత ఒకవేళ మొదట మార్గం కరెక్ట్ మొదటి మార్గానికి ఇబ్బంది లేదనుకున్నప్పుడు, అమరవీరుల స్థూపానికి ఇబ్బంది ఉందా అని గౌరవ సభ్యుడు అన్నారు. అమర వీరుల స్థూపానికి ఏ ఇబ్బంది లేదు. అమర వీరుల స్థూపం కాకుండా అటువైపు ఆల్ ఇండియా రేడియో ఆఫీస్ ఎటువైపైతే ఉందో అటు చివరకి ఆల్‌మోస్ట్ అమర వీరుల స్థూపము నుంచి 30–50 అడుగుల దూరము నుండి ఏ ఇబ్బంది లేకుండా ఆ స్థూప గౌరవానికి కూడా భంగము వాటిల్లకుండా మనం ఈ రోజు ఆ అలైన్‌మెంట్‌తో యధావిధిగా ముందుకు పోతున్నాము. ఏ రకమైన ఇబ్బంది లేకుండా అన్ని పరిశీలించిన తరువాత, అధ్యయనం చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నాము. దీని వల్ల additional burden లేదు. జాప్యము జరుగలేదని మరొకసారి గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సుల్తాన్ బజార్ విషయంలో కూడా అంతే డీప్‌గా స్టడీ చేశాము. అక్కడ కూడా మూడు మార్గాలను షార్ట్ లిస్ట్ చేసిన తరువాత వచ్చిన ఇబ్బంది ఏమంటే, సుల్తాన్ బజార్ నుండి కాకుండా పక్కనుంచి మార్గం వెళ్లాలంటే మనం పూర్తి స్థాయిలో ఉస్మానియా మెడికల్ కాలేజ్, అక్కడ ఉన్న లైబ్రరీ బిల్డింగ్, దర్బార్ హాలు, రెండు prominent educational institutions, ఉమెన్స్ కాలేజ్ వరకు వాటిని సగానికి పైగా తీసివేయవలసిన పరిస్థితి అక్కడ ఉత్పన్నం అవుతోంది. అక్కడ సి.ఆర్.ఆర్.ఐ స్టడీ చేసిన తరువాత ప్రభుత్వానికి తెలిపినదేమంటే, ఉస్మానియా మెడికల్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్‌లను తొలగించాలంటే తొలగించండని. కాని ఇప్పుడున్న పరిస్థితుల్లో అది ప్రాక్టికల్‌గా కుదరదని వారు చెప్పడం జరిగింది. ఈ విషయాలను తెలిపిన తరువాత ప్రభుత్వం హైదరాబాదు మెట్రో వారికి ఆదేశాలు ఇచ్చింది. మీరు సుల్తాన్ బజార్ వ్యాపారులతో చర్చించమని, వారికి లాస్ అనేది మినిమైజ్ చేసి ఎందుకంటే, 200 మీటర్ల న్యారో లేన్ కనుక. ఎందుకంటే మనం మెట్రో రైల్ కోసం దాదాపు వంద మీటర్ల దారి తీసుకుంటున్నాము. కాని అక్కడ మినిమైజ్ చేసి ప్రత్యేకంగా ఒక ప్యాకేజ్ వర్కౌట్ చేయమంటే, H.M.R. M. D. N.V.S. Reddy గారు పూర్తి స్థాయిలో వారితో చర్చించి ఆ సుల్తాన్ బజార్‌లో 67 ఫీట్లకు carriage lane ను కుదించి, అక్కడ ఉన్న hawkers one way కనుక, hawkers కానీ, వ్యాపారులకు కానీ, ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరితో మౌఖిక ఒప్పందం చేసుకుని వారికి నష్టపరిహారం కూడా one of the best packages కింద హాకర్స్ కోసం Hawkers' Zone create చేసి వారిని ఒప్పించిన తరువాత అక్కడ soil testing జరుగుతోంది. అన్ని రకాల వారికి ఇప్పుడు ఏ ఇబ్బంది లేకుండా మెట్రో రైలును అదే మార్గంలో తీసుకెళ్లడానికి నిర్ణయం తీసుకున్నాము. అక్బరుద్దీన్ ఓ.వై.సి. గారు పాత బస్తీ గురించి చాలా ప్రశ్నలు అడిగారు. నేను వారికి చేసే విజ్ఞప్తి ఏమంటే, ఇప్పటికే గంట సమయం పట్టింది. మీరు అనుమతిస్తే ఇంకొక షార్ట్ డిస్కషన్ రూపంలో మొత్తంగా సవివరంగా చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. పాత బస్తీకి సంబంధించి నేను నిన్న కౌన్సిల్‌లో కూడా మాట్లాడాను. నేను పాత బస్తీ శాసనసభ్యులతో ప్రత్యేకంగా సమావేశం పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. 72కిలోమీటర్లు హైదరాబాదు మెట్రో రైలు పొడవు, కాని అందులో 5.5 కిలోమీటర్లు ప్రాజెక్టు మొత్తాన్ని చూస్తే, 72కిలోమీటర్ల మార్గంలో 5.5 కిలోమీటర్లు పెద్ద మార్గం కాదు. వారు మూడు కిలోమీటర్లు అదనంగా చేయాలని ప్రతిపాదిస్తున్నారు. I can even share a copy of the Report that they have submitted to us, but I would like to hold a Meeting with all the Legislators and the Hon'ble Member of Parliament of Hyderabad. Let us sit across Table. I involve all the Officers and let us actually come to understanding.

మిగతా రెండు అలైన్‌మెంట్ల విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ముందుకు వెళుతున్నాము. పాత బస్తీ అలైన్‌మెంట్ విషయంలో మాత్రం అక్కడ religious structures మరియు ఇతర ఇబ్బందులు ఉన్నాయంటున్నారు. కనుక ఈ విషయాన్ని ప్రతిపాదిస్తున్నాను తప్పా, కనుక మూడవ అలైన్‌మెంట్ ఏదైతే ఉందో దాని విషయంలో ఒక స్పెసిఫిక్ మీటింగ్‌కి పిలవాలనే ఆలోచన ఉంది. దానికి సంబంధించి గౌరవసభ్యులు అంగీకరిస్తే మీటింగ్‌కు పిలుస్తామని ముందుకు పోతామని తెలియచేస్తూ చివరిగా this Government is committed to Metro

Project. ఎలాంటి జాప్యము లేదు. తప్పకుండా అనుకున్న ప్రకారం సకాలంలో హైదరాబాదు మెట్రో రైలు మార్గాన్ని పూర్తి చేసి హైదరాబాదుకు ఒక మంచి కానుకను అందచేస్తాము. ఎలాంటి జాప్యము additional burden లేదు. ఏ గౌరవ సభ్యుడు కూడా అనుమానాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I thank the Hon'ble Minister through you for giving a detailed reply to the questions raised by us. However, a few points have been forgotten by the Hon'ble Minister. I would like to once again reiterate my demand that we need to have a foolproof enquiry into this Agreement. I very well know that this Agreement was not done by this Government. It has been done by the erstwhile Government and it has been continued.

I would like to come on record and say once again. This Project is not going to be a project of a loss. This is a profit making project and thousands of crores will be made out of this project. I don't think any business person is fool to implement or invest his money on a project where he is going to lose money. I don't think anybody is going to do that. Any investor is going to invest money and any Bank is going to give loan only if the project is viable and profitable. Once again I am saying that thousands of crores of rupees are being made. It is a very big scam – commercial activity.

The second thing is – I had asked whether environmental clearances are required or not if we are going into Musi. That has not been spelt out by the Hon'ble Minister. Do we need environmental clearance or not? Because from the last 10 years I have been told for my alignment – 'Akbar Saab, we can't get environmental clearance. That's why we can't have our route since we are going into Musi.

Moreover, the total properties which would be getting affected is Rs.1355.00 crores. Out of this 729 properties are the properties of the 5 ½ kms. of Old City. You see the mischief played by these people. They don't want development to come in Old City. They don't want Metro to come into Old City. They purposely gave a route where mosques are there, grave yards are there, Asura Khanas are there and temples are there. Tomorrow they would tell to the World that MIM is objecting to the Metro Train to come.

We can't raze a religious structure. We should have an alternative. That will be a very viable and they say that we will have to spend extra money. That's why I asked one more question. What is the amount which would be given as compensation for the affected property owners. That has not been told. They won't say. We don't need any additional investment. For the properties which are going to be affected, after the latest Legislation passed in the Parliament we will be given good amount. If that amount is spent on Metro, the new alignment can be a reality. I request the Hon'ble Minister to please call for a Meeting to resolve our grievances. Once again I am saying that this is not a loss making project. Kindly go into details. If the revenues have to be shared, they should be shared by GHMC, State Government and L&T and not just L&T. They are going to take away more than 50,000 crores of rupees after completion of 30 years.

**11.00 ఉ.** SRI K. TARAKA RAMA RAO: I have heard patiently what Mr. Owaisi has said. Sir, once again, I would like to say that …

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రామ్మోహన్ రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు మీరు కూర్చోండి. మినిస్టర్ గారు మీరు సమాధానం చెప్పండి.

(అంతరాయం)

శ్రీ కె.తారక రామారావుః గౌరవసభ్యులు అక్బరుద్దీన్ ఒవైసి గారు అడిగిన ప్రశ్నకు నేను ఇది వరకే సమాధానం చెప్పాను. Metro alignment కి సంబంధించి గౌరవ హైదరాబాద్ ఎమ్.పి. గారితో, హైదరాబాద్ శాసన సభ్యులతో నేను మాట్లాడాను. ఒక వేళ గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారికి ఏమన్నా అభ్యంతరం ఉంటే హైదరాబాద్ శాసన సభ సభ్యులందరిని కూడా మీటింగ్‌కు పిలువడానికి మాకు అభ్యంతరం లేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

శ్రీ కె.తారక రామారావుః ఇంతకు ముందు నేను చెప్పినట్లు, కోర్టులో ఉన్న కేసులను కూడా మేము పరిష్కరించడం జరిగింది. దాదాపు ఇప్పటికే ఆర్ అండ్ ఆర్, ప్యాకేజి వీటన్నింటికి సంబంధించి రూ.1800 కోట్లను వెచ్చించడం జరిగింది. ఇంకా గౌరవ సభ్యులకు

ప్రత్యేకమైన అభ్యంతరాలు ఉంటే తప్పకుండా వాటిని పరిశీలించడానికి మేము సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేస్తూ, సభ్యులు ఆందోళన చెందుతున్నారు కాబట్టి మీకు అవసరమైతే మిగతా వివరాలన్నింటిని కూడా చర్చించడానికి తమకు అనుమతిస్తే లఘుచర్చలో చర్చించడానికి కూడా ఈ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెబుతున్నాను.

*1439-Q.- Sarvasri Sandra Venkata Veeraiah, Ryaga Krishnaiah, Anumula Revanth Reddy, Sunnam Rajaiah, Bhatti Vikramarka Mallu, Dr. Jetty Geetha, Sarvasri S.A. Sampathkumar, Challa Vamshichand Reddy, Nallamothu Bhaskar Rao, Tammannagari Ram Mohan Reddy, Dr. K. Laxman and Sri Ravindra Kumar Ramavath:- Will the Minister for Scheduled Castes Development be pleased to state:

(a) the quantum of amount allocated under SC, ST Sub Plan for this Financial year and the amount spent therein;

(b) the number of Scheduled Castes and Scheduled Tribes benefitted under this plan; and

(c) the amount spent for community purpose?

Minister for Scheduled Castes Development (Sri A. Chandulal):- **(a) In respect of Scheduled Castes:-**

An amount of Rs. 8089.24 Crores had been allocated during 2015-16 under SC Sub-Plan and the expenditure spent as on 08-03-2016 is Rs. 3773.33 Crores.

**In respect of Tribal Welfare:**

| | | |
|---|---|---|
| TSP Allocation | - | Rs. 5035.68 Crores |
| Expenditure as on 03-03-2016 | - | Rs. 2671.67 Crores |

**(b) In respect of Scheduled Castes:-**

Scheduled Castes beneficiaries benefitted are 48,98,069.

**In respect of Tribal Welfare:**

15,38,726 (STs)

**(c) In respect of Scheduled Castes:-**

An amount of Rs. 83.89 crores is spent so far for community purpose.

Rs. 587.65 Crores spent on Non-Division works i.e., Transport, Irrigation & Energy Sector.

**In respect of Tribal Welfare:**

Rs. 166.35 crores.

*1388-Q.- Sri Anjaiah Yelganamoni:- Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state:

(a) the number of sheep and goat units in the State; with district wise break up;

(b) the measures taken by the Government to encourage sheep and goat rearing in the State; and

(c) the district-wise details of loan and subsidy provided to sheep and goat primary societies?

Minister for Animal Husbandry, Dairy Development & Fisheries (Sri P. Srinivas Reddy):- (a) Sir, the District wise break up of sheep and Goat in the State is placed on the table of the House.

| District | Sheep Population | Goat Population |
|---|---|---|
| Mahabubnagar | 3730689 | 687066 |
| Ranga Reddy | 660582 | 422482 |
| Hyderabad | 13657 | 40275 |
| Medak | 1072380 | 573931 |
| Nizamabad | 920188 | 477635 |
| Adilabad | 695125 | 588340 |
| Karimnagar | 1641547 | 409605 |
| Warangal | 1749429 | 446768 |
| Khammam | 486073 | 495818 |
| **Total** | **12874859** | **4675620** |

(b) The measures taken up by Government during 2015-16 is placed on the table of the House.

The following measures are taken up by Government during 2015-2016 :

(i) Mass Deworming of Sheep and Goats: Department is conducting three rounds of sheep and goat deworming on free of cost. During the year 2015-16, an amount of Rs. 1188.00 Lakhs is provided under RKVY and State Plan Schemes.

(ii) Preventive Healthcare Services: Department is conducting Free Vaccinations against Enterotoxemia disease, PPR disease and Sheep Pox. Druing the year 2015-16, 63.94 lakh ET vaccinations, 40.68 lakh Sheep Pox Vaccinations & 171.20 Lakh PPR Vaccinations were conducted.

(iii) Sheep Health Camps: Department has planned to organise 6088 sheep health camps with a financial outlay of Rs. 213.00 lakhs from February to March, 2016.

(iv) Supply of Mini Sheep & Goat Units on 50% subsidy: It is planned to distribute 1335 mini sheep units with an out of Rs. 200 lakhs.

(c) Financial Assistance to members of Sheep Breeders Society is placed on the table of the House.

Financial Assistance to members of Sheep Breeders, Society in Mahabubnagar District:

A special project is being implemented in Mahabubnagar district with, an outlay of Rs. 64.73 crores (funding pattern 20% subsidy, 60% loan & 20% beneficiary contribution), Sheep Units of different sizes will be supplied to members of the societies. So far, NCDC has released Rs. 1309.22 Lakhs towards loan and Rs. 436.41 Lakhs as 20% subsidy.

**Progress of NCDC Scheme in Mahabubnagar:**

**(Rs. Lakhs)**

| S.No. | Scheme | Unit Cost | 1st Year physical No.s | NCDC (60%) loan | GOI 20% subsidy | Beneficiary contribution (20%) | Total Cost |
|---|---|---|---|---|---|---|---|
| 1. | 20+1 | 1.00 | 1537 | 922.20 | 307.40 | 307.40 | 1537.00 |
| 2. | 50+2 | 2.68 | 74 | 118.99 | 39.66 | 39.66 | 198.32 |
| 3. | 100+4 | 5.36 | 19 | 61.1 | 20.37 | 20.37 | 101.84 |
| 4. | 500+25 | 30.0 | 11 | 198.00 | 66.00 | 66.00 | 330.00 |
| 5. | Ram Lamb units | 0.48 | 31 | 8.93 | 2.98 | 2.98 | 14.88 |
| | Total: | | 1672 | 1309.22 | 436.41 | 436.41 | 2182.04 |

*1728-Q.- Sarvasri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan, Mohd Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Ahmed Bin Abdullah Balala and Kausar Moinuddin:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) whether it is a fact that the Government Urdu Medium Schools are having inadequate infrastructure facilities for the present strength of students in the G.H.M.C. area and other districts in Telangana State;

(b) whether it is also a fact that several Schools are running in Private Buildings with insufficient infrastructure and shortage of staff;

(c) if so, the details of number of Urdu Medium Schools in Primary, Upper Primary and High Schools are running in the G.H.M.C. area and in other Districts of Telangana State; and

(d) the steps taken to improve them?

Deputy Chief Minister (Sri Kadiam Sri Hari):- (a) No, Sir.

(b) Out of 1571 Urdu Medium Schools, 219 Schools are running in private buildings having sufficient infrastructure facilities. The Schools have average Teacher Pupil Ratio as 1:25.

(c) Details are placed on the Table of the House.

**Details of Government Urdu Medium Schools**

| Sl. No. | Name of the District | Primary Schools | Upper Primary Schools | High Schools | Total |
|---|---|---|---|---|---|
| 1. | Adilabad | 121 | 34 | 32 | 187 |
| 2. | Nizamabad | 158 | 49 | 49 | 256 |
| 3. | Karimnagar | 51 | 16 | 27 | 94 |
| 4. | Mahabubnagar | 130 | 21 | 50 | 201 |
| 5. | Nalgonda | 32 | 5 | 11 | 48 |
| 6. | Warangal | 45 | 13 | 11 | 69 |
| 7. | Khammam | 7 | 0 | 2 | 9 |
| 8. | Medak | 121 | 40 | 36 | 197 |
| 9. | Ranga Reddy | 11 | 4 | 5 | 20 |
| 10. | Hyderabad and GHMC area | 338 | 26 | 126 | 490 |
| | Total | 1014 | 208 | 349 | 1571 |

(d) 219 Schools are running in rented buildings and proposals to construct School buildings based on entrolment and space availability are under process.

*1589-Q.- Sarvasri Manohar Reddy Dasari, Chinta Prabhakar and Vemula Veeresham:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Government is contemplating to establish Horticulture Corporation to encourage horticulture, floriculture and cultivation of vegetables;

(b) whether there is any proposal to establish special clusters for cultivation of vegetables;

(c) if so, the details thereof; and

(d) whether there is any proposal to fill up the vacant posts in Horticulture Department?

Minister for Agriculture and Co-operation (Sri P. Srinivas Reddy):- (a) Yes Sir.

(b) Yes Sir.

(c) It is proposed to develop 3 to 4 clusters for each Ditrict based on soil type for fruits, vegetables, spices, flowers & other items for self sufficiency. The proposals will be prepared by considering the population, requirement, present availability and assessing the demand and supply gap of corporation, municipalities with surrounding villages of that area besides to meet Hyderabad requirement. As a part of the programme initially the proposals is being preparing to take up one cluster in each district as a model from 2016-17.

(d) Yes Sir.

*1402-Q.- Dr. K. Laxman:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) whether it is a fact that the local bodies have to remit the library Cess to the Zill Grandhalaya Samsthas;

(b) if so, the details of the amount to be remitted district-wise; and

(c) the steps taken for ensuring prompt remittances?

Deputy Chief Minister (Sri Kadiam Sri Hari):- (a) Yes, Sir.

(b) The details of the amount to be remitted by the local Bodies, District wise are as follows:

| Sl. No. | Name of the District | Total Cess dues up to 29-02-2016 (Rupees in Crores) |
|---|---|---|
| 1. | Adilabad | 4.01 |
| 2. | Hyderabad (up to 2013-14) | 301.70 |
| 3. | Karimnagar | 4.87 |
| 4. | Khammam | 4.09 |
| 5. | Medak | 3.78 |
| 6. | Mahabubnagar | 0.40 |
| 7. | Nalgonda | 8.56 |
| 8. | Nizamabad | 7.39 |
| 9. | Ranga Reddy | 40.15 |
| 10. | Warangal | 5.75 |
| | Total | 380.70 |

(c) The Department has been pursuing with the Local Bodies.

*1661-Q.- Sarvasri Vodithela Sathish Kumar, Banoth Madan Lal and Muthireddy Yadagiri Reddy:- Will the Minister for Energy be pleased to state:

(a) whether there is any proposal to encourage use of LED bulbs for saving power in the State;

(b) if so, the measures being taken in this regard; and

(c) the estimated quantum of power to be saved, if there is full-fledged usage of LED bulbs?

Minister for Energy (Sri V. Jagadish Reddy):- (a) Yes Sir.

(b) Government has taken decision to take up the programme of promoting Energy Efficient Lighting Devices (DELP), as the use of LED bulbs in the domestic sector helps in saving of conventional electricity. Under this programme, it is decided to take up initially in twenty five Nagar Panchayats and three districts which are Medak, Nalgonda and Nizamabad as a pilot basis.

(c) The estimated quantum of power expected to be saved approximately is as follows:

(1) 25 Nagar Panchayats - 34.5 Million Units.

(2) Medak, Nalgonda & Nizamabad - 185 Million Units.

*1382-Q.- Sarvasri Vemula Prashanth Reddy, Somarapu Satyanarayana, Vemula Veeresham, Challa Dharma Reddy Banoth Madan Lal and Smt. Aruna, D.K.:- Will the Minister for Energy be pleased to state:

(a) whether it is a fact that the Government is planning to make the State power surplus; if so, the details thereof;

(b) the new power projects taken up by the Government after formation of Telangana with their generation capacity and estimated cost; and

(c) the time by which these projects will come into production?

Minister for Energy (Sri V. Jagadish Reddy):- (a) Yes Sir. The Government of Telangana State has taken up capacity addition of Generation comprising of 5880 MW Thermal by GENCO & 360 MW Hydel in the next Three years by TSGENCO apart from 2500 MWs (Approximately) of solar power in the private sector and 1800 MW by SCCL & 4000 MW by NTPC to meet the future power requirement in the State.

(b) The details of new power projects taken up by TSGENCO after formation of Telangana State with estimated cost are as follows:

Projects under Construction

| Sl. No. | Name of the Project | Capacity (MW) | Estimated cost (Rs.In Crs.) |
|---|---|---|---|
| 1. | Bhadradri Thermal Power Station (4x270 MW) | 1080 | 7290.60 |
| 2. | Kothagudem Thermal Power Station Stage-VII (1x800 MW) | 800 | 5548.44 |
| 3. | Yadadri Thermal Power Station (5x800 MW) | 4000 | 25099.42 |
| | Total | 5880 | 37,938.46 |

The capacity addition by SCCL & NTPC is in aidition to the above.

(c) TSGENCO has taken up the following power projects after formation of Telangana State and the envisaged commissioning schedule is as indicated below:

Projects under Construction

| Sl. No. | Name of the Project | Commercial Operation Date |
|---|---|---|
| 1. | Bhadradri Thermal Power Station (4x270 MW) | 2016-17 |
| 2. | Kothagudem Thermal Power Station Stage-VII (1x800 MW) | 2017-18 |
| 3. | Yadadri Thermal Power Station (5x800 MW) | 2018-19 |

*1663-Q.- Sarvasri Vemula Veeresham, Pailla Shekar Reddy, Gadari Kishore Kumar and Koosukuntla Prabhakar Reddy:- Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether the Government has proposed extension of M.M.T.S. train services upto Yadadri for convenience of devotees;

(b) whether it is a fact that the Government has sent required proposals to railways to construct separate line;

(c) if so, the quantum of funds required therefor;

(d) whether the Central Government will provide any financial assistance in this matter; if so, the details?

Minister for Municipal Administration and Urban Development (Sri K. Taraka Rama Rao):- (a) Yes Sir.

(b) Yes Sir.

(c) Ministry of Railways sanctioned Ghatkeshar-Raigir (Yadadri) extension of MMTS Phase-II (32 km) for a total cost of Rs. 330 crore.

(d) Out of the sanctioned cost of Rs. 330 crore, the Central Government will provide 1/3rd i.e., Rs. 110 crore. The remaining Rs. 220 crore will have to be borne by the Government of Telangana.

మిస్టర్ స్పీకర్: మీకు ఎటువంటి సమాచారం కావాలన్నా నోటీసులు ఇవ్వండి. లఘుచర్చలో మాట్లాడటానికి అవకాశం ఇస్తాము. The remaining questions are deemed to have been answered.

(కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మినిష్టర్ గారు మీటింగ్ పెడతామన్నారు.........లక్ష్మణ్ గారు మొత్తం 45 నిముషాల సమయంలో మీరే మాట్లాడుతామంటారు, అలా అంటే ఎలా. సమయం 11గంటలు అయింది.

(కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ సభ్యులు నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఈ అంశానికి సంబంధించి మినిస్టర్ గారు ఒక మీటింగు పెడతామని చెప్పారు. మీకు ఇంకా ఏమైనా సమాచారం కావాలనుకుంటే వేరే ఫామ్‌లో నోటీసు ఇవ్వండి.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్:

1. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిగారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. సింగరేణి సంస్థలోని కార్మికుల సమస్యలపై చర్చించుట గురించి కోరుతూ శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. వరంగల్లు జిల్లా మహబుబాబాదులో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల గురించి శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ గారు, సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, tea break for ten minutes.

(The House then adjourned at 11.05 A.M for tea break.)

11.30 ఉ. (టీ విరామానంతరం సభ 11.32 ని..లకు మొదలైంది. గౌరవ సభాపతి గారు ఉన్నారు.)

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై – చర్చ (కొనసాగింపు)

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా సాధారణంగా గవర్నరు గారి ప్రసంగం అంటే రాష్ట్రంలో నెలకొన్నటువంటి పరిస్థితులు ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతలను తెలియజేస్తుందని చెప్పి మనం భావించడం సహజం. కానీ మనం ఇక్కడ గమనించాల్సింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ఈ రెండు సంవత్సరాల కాలంలో తీవ్రమైనటువంటి వర్షాభావ పరిస్థితులు గత సంవత్సరం కానివ్వండి ఈ సంవత్సరం కానివ్వండి వ్యవసాయం పూర్తిగా తగ్గిపోవడమే కాకుండా రైతాంగం రైతు కూలీలు గ్రామీణ ప్రాంత వాసులు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో మనకు తెలియనిది కాదు. వాస్తవంగా గత సంవత్సరం కూడా రాష్ట్రంలో నెలకొన్నటువంటి వర్షాభావ పరిస్థితులు కరువు నివారణ కొరత ఏదైతే ఉందో కరువు మండలాలను గుర్తించాల్సినటువంటి ఆవశ్యకత వున్నప్పటికీ కూడా సరే ప్రభుత్వం మరి ఆ విధంగా చర్యలు చేపట్టకపోవడం కొంత రైతాంగాన్ని నిరాశకు గురి చేసింది. అలాగే ఈ సంవత్సరానికి సంబంధించి కూడా నామమాత్రంగా కరువు మండలాలను గుర్తించడం జరిగింది కాని కరువు నివారణ కోసం అటు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాబట్టడంలో గాని ఇటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసినటువంటి సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందింది.

ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నటువంటి కరువు పరిస్థితులను నేను చెబుతున్నాను, కరీంనగర్ జిల్లాలో వున్నటువంటి తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో జిల్లా కలెక్టరు గారు డ్రౌట్ మాన్యువల్‌కు అనుగుణంగా పరిశీలన చేసి, 40 మండలాల్లో నెలకొన్నటువంటి తీవ్ర కరువు దృష్ట్యా, 40 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదిక సమర్పించినప్పటికీ కూడా రాష్ట్రప్రభుత్వం కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రాబట్టడంలో....... మనం కరువు మండలాలను కేంద్రానికి ఏ విధంగా ప్రాజెక్టు చేస్తే బాగుంటుందో అని ఆలోచించాలి. కాని ఇక్కడ జిల్లాకలెక్టరు నుంచి వచ్చిన నివేదికను కుదించి ఈ 40 మండలాలకు జిల్లాకలెక్టరు గారు నివేదిక సమర్పిస్తే దానిని 19 మండలాలకు మాత్రమే కుదించి 21 మండలాలను ప్రక్కకు పెట్టడం జరిగింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ 21 మండలాలను పక్కన పెట్టడానికి ఇవాళ అష్యూర్డ్ ఇరిగేషన్ అన్న నెపంతో, అష్యూర్డ్ ఇరిగేషన్ ఎప్పుడు అమలులోకి వస్తుంది? ప్రాజెక్టులో నీరు చేరుకొని కాలువల ద్వారా నీరు వదలబడినపుడు వర్షపాతం లేకపోయినా ప్రాజెక్టుల ద్వారా మనం నీటి సౌకర్యం పొందుతున్నాము. కాబట్టి, దాన్ని మనం అష్యూర్డ్ ఇరిగేషన్ కింద తీసుకుని ఆ మండలాలను మనం పక్కన పెట్టినా పెట్టొచ్చు. కానీ ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియనిది కాదు. గత రెండు సంవత్సరాలుగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వట్టిపోయి వ్యవసాయానికి ఏ మాత్రం నీరు వదలకుండా, ఇవాళ ఆయకట్టే గాని ఆయకట్టేతర ప్రాంతమే గాని రెండూ సమానమైపోయి రైతాంగం తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లో వుంది. కనీసం ఈ 40 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి ఇవాళ త్రాగునీరు, పశుగ్రాసం, పశువులకు నీటి సౌకర్యమే కాకుండా రైతాంగం నష్టపోయిన పంటకు input subsidy కూడా ఇచ్చే అవకాశం వుంటుంది. అలాగే లోన్ రికవరీలో రీషెడ్యూల్‌మెంట్ చేసే అవకాశం వుంటుంది. ప్రభుత్వం the notification will exclude the notifier municipal urban areas and areas falling under permanent irrigation source. దీని తదుపరి మళ్లీ రాజకీయాలకతీతంగా జిల్లాలో వున్నటువంటి సభ్యులందరం కూడా ప్రజాప్రతినిధి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి గౌరవ ముఖ్యమంత్రి గారు పునఃపరిశీలన చేసి కరీంనగర్ జిల్లాలోని 40 మండలాలను కరువు మండలాలుగా గుర్తింపు చేసి ఏ 21 మండలాలను అయితే గుర్తింపు చేయలేకపోయామో వాటిని కూడా గుర్తింపు చేసి సహాయక చర్యలు input subsidy గానీ లోన్ రీషెడ్యూల్‌మెంట్ గాని చేసే విధానానికి చర్యలు చేపట్టాలంటే ప్రభుత్వం నుండి స్పందన లేని పరిస్థితులలో నేను విధి లేక శాసన సభ్యుడిగానే కాక ఒక రైతుగా కూడా రాష్ట్రంలోని అత్యున్నతమైన న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తే High Court has given direction to the State Government stating that — మూడు వారాల్లో దీన్ని పునఃపరిశీలన చేసి left over మండలాలు ఏవైతే ఉన్నాయో వాటిని కరువు మండలాలుగా గుర్తించడానికి తగు చర్యలు చేపట్టాలని దానికి Learned

Advocate General has submitted that considering the representation dated 1st December, 2015 in the light of unanimous resolution passed by the Zilla Praja Parishad as per the policy and guidelines within a period of two weeks from today. The submission of the Advocate General has been recorded and accepted. This is the undertaking given by the Advocate General before the Hon'ble Chief Justice. ఇలా మూడు వారాలు గడిచిపోయవయి. ఇంతవరకు స్పందన లేదు. అంటే ఇవాళ ప్రభుత్వం పని చేస్తోందా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతోందా? గ్రామీణ ప్రాంతం, రైతాంగం రైతు కూలీల గురించి పట్టించుకోకపోతే దేని గురించి పట్టించుకుంటుంది. ఏకమొత్తంగా రుణమాఫీ కావాలంటే సాధ్యం కాదని అంటారు. నేనేమంటున్నానంటే ఇవాళ ఎలాగు 3 వాయిదాలు ముగిసిపోతున్నాయి. ఈ బడ్జెట్‌తో మిగిలింది ఏదైతే వుందో కేవలం ఒక వాయిదా మాత్రమే అధ్యక్షా. ఈ వాయిదా కూడా పూర్తి చేసుకుంటే ఏకమొత్తంగా మొత్తం 17 వేలకోట్లు రుణాన్ని మాఫీ చేసే అవకాశం లభించడంతోపాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే వుందో రూ.4,375 కోట్లు ఏ 25 శాతం మీరు నాన్చుతున్నారో అది చెల్లించినట్టయితే రైతాంగానికి ఊరట కలిగించే అవకాశం వుంది అధ్యక్షా. మీ ప్రయారటీస్ ఏమిటో తెలియడం లేదు. మీరు పరిశ్రమలకేదైతే పెద్ద పీట వేస్తామన్నారో వాళ్లకు కావాల్సింది మౌలిక సదుపాయాలే గాని విద్యుత్తు సరఫరా గాని, నీటి సరఫరా గాని, పన్ను రాయితీ గాని, అన్నీ ఇస్తామంటారు ఇయ్యండి. ఈ ధనిక రాష్ట్రంలో రైతులకు భాగస్వామ్యం లేదా అని అడుగుతున్నాను. ఇవాళతెలంగాణ రాష్ట్రం ఏదైతే వుందో అన్నపూర్ణలాంటి తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న ఈ పరిస్థితికి బాధ్యులు ఎవరని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా స్పందించాలని కోరుతూ నేను ఈ లెటరు ముఖ్యమంత్రి ద్వారా పంపిస్తున్నాను అధక్షా.

(At that juncture, the Hon'ble Member submitted the correspondence letters to the Hon'ble Speaker)

ఇవాళ ఈ ఏకమొత్తంగా రుణమాఫీ తోపాటుగా లాంగ్‌టర్మ్ లోన్‌కు ఇంటరెస్ట్‌పై ఏదైతే 6 శాతం రిబేటు చెల్లించాల్సి వుందో గత రెండు సంవత్సరాలుగా రిబేటు ఇవ్వలేదు. ఈ విషయం గతంలో మీ దృష్టికి తీసుకొచ్చాను. రైతాంగానికి ప్రోత్సాహం ఇవ్వడానికి ఇంతచేస్తే రైతాంగానికి రిబేటు ఇవ్వడం ఆనవాయితీ. దాన్ని కూడా ఇవ్వలేకపోవడంవల్ల సహకార సంఘాల మీద భారం పడుతుంది. ఇవాళ ప్రభుత్వ పనితనాన్ని గురించి ఏమి చెప్పాలో అధ్యక్షా.

11.40 ఉ. నిజమే వారు కూడ రైతులే కాదనడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రతి శాసనసభ సమావేశంలో చెబుతున్నాను. కరీంనగర్ జిల్లాలో హార్టీకల్చర్ ఇన్‌పుట్ సబ్సిడీ గురించి 2013–14 విడుదల కావడం జరగలేదంటే, ప్రతిసారి పదిహేను రోజులు అని అంటున్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి రూ.6,33,29,460 బకాయి ఉంది. ఇది నవంబర్ 2015లో కలెక్టరు గారు అడ్రస్ చేసిన లెటర్ మీకు పంపుతున్నాను. నేను స్వయంగా మీ కమీషనర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ దగ్గరకు, పార్థసారధిగారి వద్దకు వెళ్లాను. మంత్రులను రెక్వెస్ట్ చేశాను. స్పందన లేదు. రైతాంగానికి సంబంధించిన సమస్యే ఇలా ఉంటే ఎలా? మీరు ఎవరి గురించి స్పందిస్తారు? ఎవరి గురించి పని చేస్తారో చెప్పాలి. దయచేసి దీని గురించి ముఖ్యమంత్రిగారు పరిశీలన చేయాలని కోరుతున్నాను. 25 శాతం రుణమాఫీ చేస్తామని అంటున్నారు. ఆ 25 శాతానికి సంబంధించి కరీంనగర్ జిల్లాలో 448 మంది రైతాంగానికి రుణమాఫీ వర్తించవలసి ఉన్నా వర్తింప చేయబడలేదు. 66,50,450 అనేది 25 శాతానికి. నాలుగు వాయిదాల మీద రూ. 2,66,21,822అవుతుంది. ఇది జిల్లా కలెక్టరుగారు repeatedly she is sending representations to the Government. కలెక్టరుగారు ఎన్నో ఉత్తరాలు వ్రాశారు. అవి ఏమవుతున్నాయో అర్థం కావడం లేదు. గౌరవ మంత్రులు బాధ్యతలో నిర్వర్తించవలసింది ఉందా, లేదా? తెలంగాణ తెచ్చుకుంది ఇందుకేనా? వ్యవసాయం యొక్క ప్రాధాన్యత విషయం తెలియంది కాదు. వ్యవసాయం అనే ప్రాధాన్యతా అంశాన్ని నెగ్లెక్ట్ చేస్తే ఎలా?

కరీంనగర్ జిల్లా వ్యవసాయ అనుబంధ ఫ్యాక్టరీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ . అది డిప్యూటీ స్పీకర్‌గారి నియోజక వర్గంలో బోధన్‌లోని ముంబేజిపల్లిలో ఉంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీని గత పాలకులు ప్రయివేటు పరం చేశారు. రైతాంగానికి అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతోనే ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వ పరంగా చేపట్టి దీనికి పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఎన్నికల వాగ్దానమే కాకుండా ముఖ్యమంత్రిగారికి కరీంనగర్ జిల్లాతో ఉన్న అనుబంధంతో దీనిని తెరిపిస్తామని మాట ఇచ్చారు. చివరికి ఏమైందంటే ఫ్యాక్టరీ మూత పడిపోయింది. గతంలో ప్రయివేటు పరంగా నడిచింది. అక్కడ లేబర్‌ను తొలగించారు. దాని భవిష్యత్తు ఏమవుతుంది? రైతులు చెరకు పండించాలా వద్దా? గానుగ ఆడుతుందా, లేదా? ప్రభుత్వం చేపడుతుందా, లేదా? దాని భవిష్యత్తు ఏమిటి? మనం రాష్ట్రం కోరుకున్నది ఇటువంటి వాటి కోసమేనా అని అడుగుతున్నాను.

వ్యవసాయానికి కావలసింది ప్రధానంగా ఇరిగేషన్. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్యే మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందంలో భాగంగా ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించి మహాఒప్పందం చేసుకోవడం జరిగింది. దానితో తెలంగాణ కష్టాలు తీరుతాయని వారు పేర్కొన్నారు. మహా ఒప్పందాన్ని పరిశీలిస్తే గతంలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసుకున్న ఒప్పందం నా దగ్గర ఉంది. ఈ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం కూడా ఇక్కడే నా టేబుల్ మీద ఉంది. దానికి దీనికి వ్యత్యాసమేమిటంటే గతంలో బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు అని గతంలో పేరు పెట్టడం జరిగింది. ఇప్పుడు చేవెళ్ల అని తొలగించి, దానిని ప్రాణహిత ప్రాజెక్టు అండ్ కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని మార్పు చేశారు. ప్రజలందరూ, రైతులు, రాజకీయ పక్షాలు కోరుకునేది ఏమిటంటే తమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మాణం చేయగలిగితే మనకు 74 కిలో మీటర్లు గ్రావిటీ ద్వారా నీరు పొందే అవకాశం ఉంది. తదుపరి 25 కిలోమీటర్లు ఎల్లంపల్లికి లిఫ్ట్ చేయవలసి వస్తుంది. అటువంటి అవకాశం మనకు ఉన్నది. మహారాష్ట్ర ప్రభుత్వం మొదటి నుండి 148 మీటర్లకి లిమిట్ చేయాలని అంటే కాని అప్పటి పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాని ఇప్పుడు we have not considered for 148 meters. ఒకసారి 148కి ఒప్పుకుంటే భవిష్యత్తులో మనం ఆ నిర్మాణం ఎత్తు పెంచుకునే అవకాశం శాశ్వతంగా కోల్పోతాము. మీరు చేసుకున్న ఒప్పందం వల్ల పూర్తిగా తలుపులు బిగించినట్లవుతుంది. ఈ పని గత ప్రభుత్వం చేయదలచుకుంటే ఆనాడే చేసుకునేది. కాని, గత ప్రభుత్వం ఏనాటికైనా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తాము. ఏదైతే నిపుణుల ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగిందో, ఆ నిపుణుల కమిటీ దానిని పరిశీలింప చేసి ముంపును ఏవిధంగా తగ్గించగలుగుతాము. ఆ ముంపుకు ఏవిధంగా పరిహారం చెల్లించగలుగుతామనే ఆలోచనతో ఆప్షన్ ఓపెన్ పెట్టారు. ఈ రోజు ఆ ఆప్షన్‌ను శాశ్వతంగా మూసివేశారు. అక్కడికి నుండి క్రిందికి వెళ్లి మేడిగడ్డకు కాళేశ్వరానికి మార్చారు. అక్కడ 103 లెవెల్ అంటున్నారు. దానిలో క్లారిటీ లేదు. ఆ మహారాష్ట్ర భారీ ఇరిగేషన్ మంత్రిగారు ఏ ఒప్పందం లేదని అంటున్నారు. ఇది గతంలో చేసుకున్న ఒప్పందానికి కొనసాగింపు మాత్రమే తప్ప ఇంకొకటి కాదని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నీటిని 158 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేసుకుంటే వ్యాప్కోస్ వివరణకు అనుగుణంగా ముంపుకు గురయ్యేది దాదాపు 1800 ఎకరాలు. అదే ప్రాజెక్టులో కాళేశ్వరం మేడిగడ్డ వద్ద 103 అడుగుల వద్ద నిర్మాణం చేపడితే ముంపుకు గురయ్యేది 3400 ఎకరాలు. 103 మీటర్ల అడుగుల ఎత్తులో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించినట్లయితే మహారాష్ట్రలో ముంపుకు గురయ్యేది 3400ఎకరాలు. ఇది సాగుకు యోగ్యమైన భూమి. ప్రాణహిత తమ్మిడిహట్టి వద్ద 1800 ఎకరాలు బీడు భూమి. 3400 ఎకరాలు ఒప్పించగలిగే నాయకత్వం 1800 ఎకరాలకు ఎందుకు ఒప్పించలేకపోతున్నారు? మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేస్తే మూడు బ్యారేజీలు కట్టాలి. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టు నిర్మాణం వ్యయం ఎంత అవుతుంది? దాదాపు 15వేల కోట్లు అవుతుంది. నిర్మాణ భారం ఎంత అవుతుంది? వాటిని పరిగణనలోకి తీసుకోండి. ఈ భారం అంతా ఎవరి మీద వేయబోతున్నాము. ఈ రాష్ట్ర తెలంగాణ ప్రజానీకం మీద వేయబోతున్నాము. ఎప్పుడైతే మహారాష్ట్ర ప్రభుత్వం 148కి కుదించాలని పేర్కొనడం జరిగిందో మేము ఆనాడే అఖిలపక్ష సమావేశానికి పిలవమని అడిగాము. మీరు అఖిల పక్షసమావేశానికి ప్రధానమంత్రిగారి వద్దకు లీడ్ చేయండి. Let us seek the intervention of Hon'ble Prime Minister.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నెపంతో ఏడు మండలాలు కోల్పోయాము. స్టేట్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడు మండలాలు కోల్పోయాము. ఒక్క రాష్ట్రం నుండి ఇంకో రాష్ట్రానికి కలిపినప్పుడు, ఒక రాష్ట్రానికి రెండు వేల ఎకరాలు, మూడు వేల ఎకరాలు ఆన్ రీహ్యాబిలేటషన్ ప్యాకేజి on payment of compensation మనం ఒప్పించలేమా? మనం ఏమి ప్రయత్నం చేయలేదు. సంవత్సర కాలం నుండి చెబుతున్నాను. మీరు ఏమంటూ ముంబాయిలో కాలు పెట్టారో కాని అక్కడ ఏమి జరిగిందో ఏమో మాకు ఎవరికి తెలియదు. ముంబాయి వెళ్లగానే ముఖ్యమంత్రిగారు మారారు. ముంబాయి వెళ్లేంత వరకు మంచిగానే ఉన్నారు. ముంబాయి వెళ్లి రాజ్‌భవన్‌లో అడుగు పెట్టారు, అంతే, ఖతం తెలంగాణ ప్రయోజనాలను శాశ్వతంగా మహారాష్ట్రకు తాకట్టు పెట్టి వచ్చారు. ఏ తెలంగాణ హక్కులను ఆంధ్ర పాలకులు దోచుకుంటున్నారని మనం ఉద్యమం లేవనెత్తామో అదే ఉద్యమ నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ టిఆర్ఎస్, ఈ రోజు మీరు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలంటే ఎలా? ఇచ్చిపుచ్చుకోవడంలో మనకు ఏమైనా రావాలి కదా.

**11.50 ఉ.** ఉన్నది ఊడ్చి పెట్టి మేమేదో సాధించామంటే ఇదేమి కథ? గౌరవ ముఖ్యమంత్రి గారు మాటిమాటికీ చెబుతున్నారు. వాటర్ గ్రిడ్ పథకానికి మిషన్ భగీరథ అనే పేరు పెట్టారు. రాబోయే ఎన్నికల నాటికి ఇంటింటికి నల్లాల ద్వారా నీళ్లు ఇవ్వకపోతే మేము

ఓట్లు అడగమని చెప్పారు. అది మీ కమిట్‌మెంట్, మీకు ఆ విశ్వాసం ఉంది. అందుకు మేము సంతోషిస్తున్నాము. దాంతో లాభం ఎంతో, నష్టం ఎంతో అది కూడా చర్చిద్దాము. ఆనాడు ఎన్నికల సందర్భంలో, ఎన్నికల మేనిఫెస్టోలో, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అది మీ కమిట్‌మెంట్. 2019 శాసనసభ సార్వత్రిక ఎన్నికల నాటికి ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీజలాలను తెలంగాణ ప్రాంతాలకు మళ్లించి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వకపోతే నేను ఓట్లు అడగనని ధైర్యంగా ఎందుకు చెప్పడం లేదు? రెండు సంవత్సరాలు నిద్రపోయారు. ఈరోజు లేచారు. 38-40 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు వ్యయం ఈరోజు రూ.80,000 కోట్లకు చేరుకుంది. ఎక్కడ 40 వేల కోట్లు, ఎక్కడ 80 వేల కోట్ల రూపాయాలు అధ్యక్షా? ఈ డబ్బు ఎక్కడ నుండి వస్తుంది? ఎవరి పై భారం పెడతారు? అల్టిమేట్‌గా ఏమి కాబోతుంది తెలంగాణ రాష్ట్రం? ముఖ్యమంత్రి గారి అనాలోచిత విధానం వల్ల శాశ్వతంగా తెలంగాణ ప్రయోజనాలను బలిపెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం శాశ్వతంగా ఎడారిగా మారబోతుందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు దయచేసి ఇప్పటికైనా పరిశీలించాలని కోరుతున్నాను. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులున్నారు. మిడ్‌మానేరు నిర్మాణం గురించి చెప్పారు. మీరు కరీంనగర్ వచ్చారు, ప్రాజెక్టు రిహాబిలిటేషన్ ప్యాకేజ్ బాగాలేదు అన్నారు. నేను ఇక్కడే తింటా, ఇక్కడే ఉంటా అన్నారు. తిందాము, ఉందాము, పందాము అన్నారు. ఇక్కడ తిన్నది తెలవదు, ఉన్నది తెలవదు, పన్నది తెలవదు కాని ఆ ప్రాజెక్టుకు సంబందించి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. మేము మెరుగైన రిహాబిలిటేషన్ ప్యాకేజ్ గతంలో ఇవ్వలేదు. మాకంటే మెరుగైన ప్యాకేజ్ మీరు ఇవ్వాలి. అప్పుడప్పుడు ముఖ్యమంత్రి గారి ఆలోచనలు బాగుంటాయి. నేను దానిని డిస్‌ప్యూట్ చెయ్యను. వారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి వచ్చారు. అక్కడ సమస్యలను పరిశీలించారు. మిడ్ మానేరు ప్రాజెక్టుకి సంబంధించిన నిర్వాసితులకు మాట ఇచ్చాను, మా అత్త గారి ఊరు ఇక్కడే ఉంది, రేపు అత్తగారి ఊరికి వెళ్తే వారు అడుగుతారు. వారిని అడగండి. అది నిజం. నేను వేరే విషయం చెప్పడం లేదు. ఇక్కడ ఎవరైతే ఇళ్లు కోల్పోతున్నారో, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తానని వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో వారు పేర్కొన్నారా లేదో దయచేసి చెప్పమనండి. స్వయంగా ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసిన తరువాత దానికి విలువ లేకుండా పోయింది. సిరిసిల్ల ఎంఎల్ఏ గారు మంత్రిగా ఉన్నారు. ముఖ్యమంత్రి గారికి చెబితే వారి వెంట వెళ్లమన్నారు, కలెక్టర్ గారికి చెబితే మేము ఏమి చేస్తాము, ముఖ్యమంత్రి గారు చెప్పారు అన్నారు. గో అండ్ అప్రోచ్ ది ఛీఫ్ మినిస్టర్ అని అంటారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా. చీఫ్ మినిస్టర్ నుండి ఒక మాట వెలువడినట్లయితే, అది జీఓ కింద లెక్క. ఆ మాట జీఓ అవ్వాలి. అది ప్రభుత్వ ఉత్తర్వు కావాలి. మిడ్‌మానేరు భూ నిర్వాసితులకు, ఇళ్లు కోల్పోయిన వారికి మీరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామని ప్రకటించారు కాబట్టి దాని గురించి రెవ్యూ చెయ్యండి, చర్య తీసుకోండి.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి ఆలోచనలు మచివే. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు, చాలా సంతోషం. మేము ఇళ్లు కట్టిస్తామని అప్పుడు చెబితే, అవి కాళ్లు పెట్టుకోడానికి కూడా సరిపోవడం లేదు, గొర్రెలు, బర్రెలు కట్టుకొడానికి లేదు, కోళ్లు పెంచుకోడానికి లేదు అన్నారు. ముఖ్యమంత్రి గారు అయిదు లక్షల నాలుగు వేల రూపాయలతో ఒకొక్క ఇల్లు కట్టిస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని చినముల్కనూరును దత్తత తీసుకున్నారు. మీ నియోజకవర్గంలో మాదిరిగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అన్ని చోట్ల కట్టిస్తామని చెప్పారు. మొత్తం ఇళ్లు శాంక్షన్ చేశారు. ఇళ్లు కట్టాలి కదా. మూడు పర్యాయాలు టెండర్లు పిలిచారు. టెండరుకు సంబంధించి రెస్పాన్స్ లేదు. ఎందుకు రెస్పాన్స్ లేదో మీరు పరిశీలించాలి కదా. అది మీ బాధ్యత కాదా? 560 ఎస్ఎఫ్‌టి తో ఇల్లు కట్టడానికి, ఎస్ఎఫ్‌టీకి 900 రూపాయలు ఖర్చుతో రూ. 5,04,000/- అవుతుంది అంటున్నారు. స్టాట్యూటరీ కటింగ్ ఇరవై శాతం పోతుంది, ఇన్‌కమ్ ట్యాక్ రెండు శాతం, వ్యాట్‌కు అయిదు శాతం, సినరేజ్ ఛార్జస్ 1.5 to 2 పర్సెంట్, సెస్ ఒక్క శాతం, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ 2.5 శాతం .....

మిస్టర్ స్పీకర్ : జీవన్ రెడ్డి గారు ఒక పద్ధతి ఉంటుంది కదా, మంచిగా మాట్లాడుతున్నామని మొత్తం మాట్లాడితే ఎట్లా?

శ్రీ టి. జీవన్ రెడ్డి : రెండు పడక గదుల ఇళ్ల గురించి చెబుతున్నాను. పది శాతం ఏమవుతుందో మీకు తెలుసు, నాకు తెలుసు. అయిదు లక్షల రూపాయల వ్యయాన్ని మీరు ఏడు లక్షల రూపాయలకు పెంచండి. లేదంటే 560 sft సముదాయాన్ని ఒక 100sft కి తగ్గించండి. లబ్దిదారుడికే ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వండి. నేను కట్టను, కట్టనివ్వను అంటే ఎలా? అవ్వ పెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్లు ఉంది. మేము ఎంతో కొంత ఇచ్చాము. మీరైతే అదీ చెయ్యలేదు, ఇదీ చెయ్యలేదు. పంచాయత్ రాజ్ శాఖామాత్యులు రామారావు గారు గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ కట్టిస్తామని అన్నారు. 14వ ఫైనాన్స్ కమీషన్ నిధులు మనకు వస్తాయి. గతంలో ఆ నిధులు జిల్లా ప్రజాపరిషత్, మండల

ప్రజాపరిషత్, గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసేవారు. గ్రామ పంచాయతీలకు యాభై శాతం వస్తే, మండల ప్రజా పరిషత్‌కి ముప్పై శాతం, జిల్లా పరిషత్‌కు ఇరవై శాతం వచ్చేవి. ఇప్పుడు ఆ నిధులు గ్రామ పంచాయతీలకు డైరెక్ట్‌గా వెళ్తుంది. మీ విధానాన్ని మేము తప్పు పట్టడం లేదు. మండల ప్రజా పరిషత్ వ్యవస్థను, జిల్లా ప్రజా పరిషత్ వ్యవస్థను బతికించుకోవలసిన బాధ్యత మన మీద ఉందా లేదా? బతికించుకోడానికి మనం ఏమి చెయ్యాలి? మనం ఎప్పుడూ కేంద్ర నిధుల కోసం ఆధారపడడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక సంస్థల బలోపేతం కోసం నిధులు వెచ్చిస్తున్నామా లేదా అనేది చూడడం లేదు. మన ఊరు మన ప్రణాళిక అన్నారు, గ్రామ జ్యోతి అన్నారు. అందరూ సంబర పడ్డారు. మా ఊరిలో సీసీ రోడ్డు వస్తుంది, తారు రోడ్డు వస్తుందని అందరూ సంబరపడ్డారు. రెండు సంవత్సరాల నుండి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? గ్రామ పంచాయతీలకు ఈ రెండు సంవత్సరాలలో స్టేట్ గవర్నమెంట్ నుండి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా?

**12.00 ప.** కనీసం ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామపంచాయతీలకు చెల్లించవలసిన రూ.10 లక్షలు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించలేదు. అసలు ఈ విషయం మీకు తెలుస్తున్నదా లేదా లేదంటే అధికారులు మీ దృష్టికి తీసుకొస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. NREGS నుంచి గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేస్తామని అంటున్నారు. ఇది మంచి ఆలోచన. అదే గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు కూడా రూ.1500/-, రూ.2000/-లకు పనిచేస్తున్నారు. వారిని NREGS లేబర్ కింద కన్వర్ట్ చేసుకొని జాబ్‌కార్డ్సనిచ్చి ఎంప్లాయ్‌మెంట్ ఎన్‌రోల్‌మెంట్ కింద రిజిష్టర్ చేసుకుంటే పేమెంటు NREGS నుంచి ఇవ్వవచ్చు. ఈ విధంగా చేయడం మూలంగా పారిశుధ్య కార్మికులకు కనీసం రూ.4,000/- వచ్చే అవకాశముంటుంది కాబట్టి ఒకసారి ఈ విషయాన్ని పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా): అధ్యక్షా, మా సభ్యుడికి అయిదు నిమిషాలు మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: భట్టి గారూ, కేటాయించిన సమయంకంటే కూడా ఎక్కువ సమయమే ఇచ్చాను. Jeevan Reddy Garu please, conclude within two minutes.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: ముస్లిం రిజర్వేషన్‌లు సామాజిక అంశం.12% రిజర్వేషన్ అమలు కావాలని మైనారిటీ కమిషన్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఇదే మైనారిటీ కమిషన్ నివేదికతో గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2004లో వెనుకబడిన తరగతుల వారికి జి.ఓ.నెం.33 జారీచేస్తే కోర్టు సబ్‌సైడ్ చేసింది. ఇప్పుడు మీరు దీనిని బి.సి కమిషన్‌ను అధ్యయనం చేయకుండా మైనారిటీ కమిషన్‌తో అధ్యయనం చేయించడంలో ఆంతర్యమేమిటి? చట్టబద్ధంగా ఇది ఏ విధంగా నిలబడుతుంది. బి.సి కమిషన్ అధ్యయనం చేయకుండా మన ఉద్దేశాన్ని శంకించాల్సి వస్తుందో రాదో చెప్పండి? మీరు బి.సి కమిషన్‌తో అధ్యయనం చేయించకుండా మైనారిటీ కమిషన్‌తో అధ్యయనం చేపిస్తే మన ఉద్దేశ్యాన్ని శంకించాల్సి వస్తుందా రాదా చెప్పండి?

چار مہینہ کے اندر پورے مسلمان بھائیوں کو 12% تحفظات دلانا، یہ میری ذمہ داری ہے بول کر آپ نے کہا تھا۔ چار مہینے تو تب ہی گزر گئے، دوسرا سال چل رہا ہے، تیسرا سال آنے والا ہے۔ کہاں تک آیا صاحب؟

వారికి రిజర్వేషన్‌లు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నాను. ఇంకా అన్యాయమేమిటంటే గిరిజన సోదరుల రిజర్వేషన్‌లు. పాపం వాళ్లకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కల్పించవలసిన అవసరమున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాలలో 6 శాతం జనాభా ఉంటే ఆనాడు 6 శాతం రిజర్వేషన్‌లను అమలుచేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వాళ్ల జనాభా దాదాపు 10 శాతం ఉన్నది కాబట్టి 10 శాతం రిజర్వేషన్‌లను వెంటనే అమలుచేయాలి. ఈ ప్రభుత్వమేమంటున్నదంటే 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని ఎన్నికలలో వాగ్దానం చేశామని, దాని ప్రకారం 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెబుతున్నారు. మీరు 12 శాతం ఇస్తే మిగిలిన 2 శాతం తరువాత భర్తీ చేయాలి. కాయితీ లంబాడీలు, వాల్మీకి బోయ వంటి వారిలో ఎవరితో ఆ 2 శాతాన్ని భర్తీ చేసినా లబ్ధి ఎవరికి పోతుందంటే కొత్తగా చేర్చబడ్డ కులాలకు పోతుంది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లను కల్పించాల్సిన బాధ్యత మనమీద ఉన్నది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు విద్యా సంవత్సరాలు గడిచిపోయాయి. ప్రతి సంవత్సరం 2వేల డాక్టర్ సీట్లు అంటే ప్రతి సంవత్సరం 8వేల సీట్లు గిరిజనులు కోల్పోయారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నది. రిజర్వేషన్‌లకు సంబంధించి మనం జాప్యం చేయడం మూలంగా ప్రతి సంవత్సరం విద్య, ఉద్యోగాలలో అవకాశాలు కోల్పోతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే

వాళ్ల హక్కులను మనం కాలరాస్తున్నాం. దయచేసి 12 శాతం రిజర్వేషన్‌ల గురించి ఆలోచించండి. It is a separate issue. మీరు ముందుగా 10 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయండి. 12 శాతం పేరుమీద ఉన్నది పోయింది, ఉంచుకున్నది పోయిందన్నట్లు 4 శాతం నష్టపోతున్నారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః అన్నింటికి ముఖ్యం విద్య. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అన్నారు, ఆంగ్ల మాధ్యమంలో విద్య అని అన్నారు. కడియం శ్రీహరి గారు వారు విద్యాశాఖ బాధ్యతలు చేపట్టిన తరువాతనే సంబంధిత శాఖను పటిష్టం చేసినందున పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. కానీ విద్యాశాఖ నుంచి చేయాల్సిన పనులు ఏం చేయలేదు. మరలా కొత్త విద్యా సంవత్సరం ఆరంభం కాబోతున్నది. మీ ప్రభుత్వం రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని అమలు చేయడం లేదు. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య కార్యక్రమాన్ని చేపట్టరు. రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని అడుగుతున్నాను. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం కావడానికి బాధ్యులెవరని అడుగుతున్నాను. ఎంత నిరుపేదలైనా సరే వారి పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో విద్య చెప్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. వారికి కావలసిన విద్యను అందించే బాధ్యత ఈ ప్రభుత్వం మీద లేదా అని ప్రశ్నిస్తున్నాను? ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు ఎంత మంచి ఆలోచనలు చేశారో ఆ ఆలోచనలన్నీ అధికారంలోకి రాగానే మర్చిపోయారు. ఎన్నికల మేనిఫెస్టో కూర్పులో మాత్రం మంచిగా ఆలోచన చేశారు. తెలంగాణ యావత్ ప్రజానీకం మీవైపు చూస్తున్నారు. ప్రజలు ఇంకా మీపైన విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. మీ బాధ్యతను కర్తవ్యాన్ని నిర్వర్తించండి.

MR.SPEAKER: Please conclude.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మంచి కార్యక్రమాలు కాబట్టి మాకు అభ్యంతరం లేదు. కానీ బంగారు తల్లి పథకం ఏం పాపం చేసింది. మీరు పెళ్లి చేసుకుంటే రూ.51,000 ఇస్తామంటున్నారు. మా ప్రభుత్వమేమో బిడ్డ పుట్టిన ఆరు మాసాల నుంచి పెళ్లీడు వచ్చేవరకు విద్యకు, వైద్యానికి, పెళ్లికి రూ.2 లక్షలు ఇస్తామన్నాము.

రెగ్యులరైజేషన్‌కు సంబంధించి only you are limiting it to government. యూనివర్సిటీలలో పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏమిటి? యూనివర్సిటీల నిర్వహణ సంగతేంటి? ఏ ఒక్క యూనివర్సిటీకి వైస్‌ఛాన్స్‌లర్ లేడు. అధికారాలను డీ సెంట్రలైజ్ చేయండి. మంత్రులందరూ ముఖ్యమంత్రి గారివైపే చూస్తున్నారు. ఏం చేస్తే ముఖ్యమంత్రి గారు ఏమంటారో అని భయపడుతున్నారు. ముఖ్యమంత్రి గారు మంత్రులను ఏమీ అనరు. మంత్రులుగా మీరు మంచిగా పని చేయండి. మీరు పనిచేయకపోతేనే ముఖ్యమంత్రి గారు అంటారు. మంత్రులు పనిచేయకపోతే ముఖ్యమంత్రి గారికి చెడ్డ పేరు వస్తుంది. కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక్కరే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు, మంత్రులకెవరికీ స్వతంత్రం లేదని అనడం మంచి పద్ధతి కాదు. దయచేసి మంత్రులుగా సార్‌కి మంచిపేరు తేవాలి. మంత్రులుగా మీరు కూడా మంచిపేరు తెచ్చుకోండి. అప్పుడే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. ఉద్యమ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ముఖ్యమంత్రిగారే స్వయంగా ఉద్యమ సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల త్యాగంతో కేంద్రాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని చెప్పారు.

12.10 ఉ. ఈ రోజు 420 మందిని మాత్రమే గుర్తించారు. మిగతా 800 మంది ఎక్కడికి పోయారు. ఆ లిస్ట్ చూస్తే ఆశ్చర్యం అవుతోంది. not found, not available అని ఉంది. ఇదేనా జీ.ఓ జారిచేసేది. ఉద్యోమకారులపై కేసులు ఎత్తివేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఎన్ని కేసులను ఎత్తివేశారు. రాష్ట్రపరిధిలో ఉన్న కేసులు ఎత్తి వేయడం మీ బాధ్యత. కేంద్రం, రైల్వే శాఖ నమోదు చేసిన కేసులను తొలగింపు చేసే బాధ్యత కూడా రాష్ట్రప్రభుత్వానిదే. మీరు ఈ విషయంలో కేంద్రానికి విజ్ఞప్తి చేశారా? రైల్వే పోలీసులకు in view of the changed circumstances, we are requesting to withdraw the cases అని లేఖ వ్రాశారా? ఏమంటారో, ఎట్లా చేస్తారో, వాళ్లకు వెసలుబాటు కల్పించాలి కదా. ఆ చర్యలే లేవు. ఉద్యమకారుల గుర్తింపు ఏది సార్? ఆనాడు స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వారికి మీరు పెన్షన్ ఇస్తే ఇవ్వండి, లేకపోతే లేదు, స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపు లభించింది. ఈనాడు తెలంగాణ పోరాటంలో సమిధలైన కుటుంబాలు మన మధ్యలో ఉన్నాయి. వారికి తెలంగాణ సమర యోధులుగా, సమర పోరాటకులుగా ఒక ప్రశంసా పత్రం ఇవ్వండి. ఈ తెలంగాణ రాష్ట్ర సాధనలో నేను పాల్గొన్నాననే తృప్తి ఉంటుంది. రాజకీయ అధికారం రాకపోయినా తెలంగాణ సాధన భాగస్వామ్యంలో పాల్గొన్నాననే తృప్తి ఉంటుంది. దయ చేసి ఆవిధంగా గుర్తింపు ఇవ్వండి. తెలంగాణ రాష్ట్ర సాధనలో, ఉద్యమంలో పాల్గొన్నవారందరికి, ఎవరిపై అయితే కేసులు నమోదైనవో వారికి దయచేసి ఆ విధమైన గుర్తింపుని ఇప్పించండి. ఎంతమందిని పట్టుకొని రావాలని మీరంటారు. ఎవరి మీద కేసులు నమోదైనవో, ఎవరిని గుర్తించగల్గుతారో వారికి ప్రశంసా

పత్రాలు ఇవ్వండి. కేంద్ర స్థాయిలో నమోదు చేయబడిన కేసులు, రాష్ట్రస్థాయిలో నమోదు కాబడిన కేసులను పూర్తిస్థాయిలో విత్‌డ్రా చేయించండి. 1200 మంది అమరుల కుటుంబాలలో మిగతా వారందరిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునే విషయంలో భాగంగా పది లక్షల రూపాయలు, ఉద్యోగం ఇవ్వండి. ఎస్సీ, ఎస్టీల సబ్ ప్లాన్ గురించి మాట్లాడే అవకాశం రాలేదు. దళితులు చాలా వివక్షకు గురౌతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి: దళితులకు మూడున్నర ఎకరాల భూమిని ఇస్తామన్నారు. అదీ పోయింది. ఎస్సీ సబ్‌ప్లాన్ మా హక్కు. మా హక్కుగా మాకు చెల్లించవల్సిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రకారం మాకు చెందవలసిన నిధులను మళ్లింపు చేస్తున్నారు. వృద్ధాప్య పింఛన్‌లను ఇచ్చిన మా ఎస్సీ సబ్ ప్లాన్ నుంచే ఇస్తారు. మా వాడకట్టులో మోరీలు కట్టినా వాటికి నిధులను ఎస్సీ సబ్‌ప్లాన్ నుంచే కేటాయిస్తారు. ఈ సమాజంలో మేము భాగస్వామ్యులము కాదా సార్. దయచేసి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తిగా వారు కేంద్రీకృతమైన చోట వారి సంక్షేమం కోసం మాత్రమే వెచ్చింబడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు నేను పేర్కొన్న అంశాలపై పాజిటివ్ దృక్పథంతో ఒక పరిష్కార మార్గాన్ని చూపే విధంగా, భవిష్యత్తులో ఈ కార్యక్రమాలు అమలుపొందే విధంగా తగు నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. జైహింద్.

MR.SPEAKER: Now reply by the Government. Hon'ble Chief Minister garu……

## గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు – ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరం

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే తీర్మానంపై గౌరవ సభ్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు , శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి గారు, శ్రీ జి. జిన్నారెడ్డి గారు, శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, డా. కె. లక్ష్మణ్ గారు, శ్రీ ఆర్. కృష్ణయ్య గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లుగారు, శ్రీ ఆర్ . రవీంద్రకుమార్ గారు, శ్రీ సున్నం రాజయ్య గారు, శ్రీ జి. జీవన్ రెడ్డి గారు మొత్తం 12 మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. సభ్యుల నుంచి చాలా గొప్ప గొప్ప సూచనలు, సలహాలు వస్తాయని ఆశించాను. కానీ ఏదో కొన్ని ట్రికీ క్రిటిసిజమ్ తప్ప గొప్ప విషయాలు, పాలసీలకి సంబంధించి సూచనలేమీ రాలేదు. నిన్న చిన్న రెడ్డి గారు చెప్పిన దాంట్లో 70శాతం అంశాలని జీవన్‌రెడ్డి గారు చెప్పారు. కరీంనగర్ కరువు మండలాలు తప్ప మిగతాది అంతా అదే చెప్పారు. ఈ విధంగా సాగిన చర్చ సందర్భంగా వారు ప్రస్తావించిన ప్రకారంగా చాలా మంది పార్టీల సభ్యులు ఒక మాట చెప్పారు. గత శాసనసభ సమావేశంలో కూడా నేను చాలా స్పష్టంగ చెప్పాను. ప్రజాస్వామ్యంలో పేపర్ వ్రాయడం , సభ్యులు మాట్లాడం ఒక స్టీరియోఫోనిక్ పద్ధతిలో వచ్చింది. గవర్నరు గారి ప్రసంగం, గవర్నమెంటు వ్రాసిచ్చిన స్క్రిప్ట్‌లాగా, టిఆర్ఎస్ మానిఫెస్టో, టిఆర్ఎస్ కరపత్రం లాగా ఉన్నదని చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇది మనల్ని మనమే అగౌరవపరుచుకోవడం, అపహాస్యం చేసుకోవడం. డెఫినెట్‌గా గవర్నమెంటు వ్రాసిచ్చిన స్క్రిప్ట్‌ని మాత్రమే గవర్నరు గారు చదువుతారు. ఒక్క పదాన్ని కూడా అటు ఇటు చదవడానికి గవర్నరు గారికి అధికారం లేదు. Governor as a Constitutional head represents the Cabinet of the State. రాష్ట్రస్థాయిలో అయినా, దేశస్థాయిలో రాష్ట్రపతైనా...... గీతారెడ్డి గారు, జీవన్‌రెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అందరూ కూడా క్యాబినెట్ మంత్రులుగా పనిచేశారు. ప్రతిసారి గవర్నరు స్పీచ్‌ని క్యాబినెట్ ఆమోదించిన తరువాతనే గవర్నరు గారు చదువుతారు. ఈరోజు డెఫినెట్‌గా అధికారంలో ఉన్నది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే. తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీ యొక్క ప్రభుత్వమే ఈ రోజు అధికారంలో ఉన్నది. డెఫినెట్‌గా టిఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టోనే గవర్నరు స్పీచ్ ప్రతిబింబిస్తుంది. ప్రతిబింబించకపోతేనే తప్పు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయితే పాపులర్ మ్యాండేట్‌తో గవర్నమెంట్ అవుతుందో డెఫినెట్‌గా ఆ పార్టీయొక్క ఆలోచనలు, విధానాలు, ముసాయిదా, ఆ పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టోనే గవర్నరు చెప్పవలసి ఉంటుంది. చెప్పకపోతేనే అన్ డెమోక్రటిక్, చెబితేనే డెమోక్రటిక్. ఏదో మధ్యలో వచ్చిన కొంత మంది పండితులు తయారు చేసిన ముచ్చట. కానీ డెమోక్రసీ పూర్తి స్థాయిలో పరిఢవిల్లాలంటే ఏ పార్టీ అయితే ప్రజల్లోకి పోయి ఓట్లడుగుతుందో, ఆ పార్టీ ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తరువాత ఎన్నికలు సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వ కార్యక్రమాలుగా అమలు జరిగి తీరాలి. That is the real meaning of democracy. ఇప్పటికైనా ఈ పద్ధతి మారిస్తే బాగుంటుందని గౌరవ సభ్యులకు నా సూచన. ఎన్నికల సందర్భంలో మేము ప్రజల ముందు పెట్టిన ఒక్క కేజీ నుంచి పీజీ విషయం తప్ప ప్రణాళికలని 99 శాతం అమలు చేశాము. 99 శాతం చెప్పినవి అమలు చేశాం, చెప్పినవి కూడా చాలా చేశాం ఆ వివరాలు కూడా చెబుతాను. ఇదే కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల మ్యానిఫెస్టో.

ముఖ్యమంత్రి తిన్నరా, పడుకున్నారా, ఏమైందని జీవన్‌రెడ్డి గారు చాలా గంభీరంగా మాట్లాడారు. వారికి ఎందుకో ఆక్రోశం ఎక్కువ వచ్చింది. ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టో. 2009 కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో. దీని గురించి వారికి తెలుసు. దాంట్లో వారు చెప్పిన అంశాలు. జూన్1, 2009 నుంచి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు కానీ విద్యుత్ సరఫరా చేయలేదు. ఈ విషయం ప్రజలందరికి కూడా తెలుసు. రైతులకు 9గంటలపాటు ఉచిత విద్యుత అందిస్తామని చెప్పారు కానీ ఇవ్వకుండా రైతుల పంటలు ఎండబెట్టారు. ఈ విషయం రైతులకు, ప్రపంచానికి కూడా తెలుసు. రాజీవ్ రహధారి బంద్ చేయాల్సి వచ్చింది. ఉద్యమంలో ఉన్నటువంటి మేము రాజీవ్ గాంధీ రహదారిని బంద్ చేసే దుస్థితికి పోయింది, ఫైరింగ్‌లు, లాఠీ ఛార్జీలు అయ్యాయి. పంటలు ఎండిపోయాయి. ఈ విషయం రైతులందరికి తెలుసు. I am on record. ప్రతి వ్యక్తికి 6 కేజిల రేషన్ బియ్యం ఇస్తామన్నారు కానీ ఇవ్వలేదు. మ్యానిఫెస్టోని ప్రవేశపెట్టిన రాజశేఖర్ రెడ్డి గారు ఇవ్వలేదు, ఆ తరువాత రోశయ్య గారు, గౌరవనీయులైన కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా ఇవ్వలేదు. కానీ ఈ రోజు మేము ఇస్తున్నాం. ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్‌ని కల్పిస్తామన్నారు కానీ కల్పించలేదు. ఇది ప్రజలందరికి తెలుసు. నా ఈ ఉపన్యాసాన్ని ప్రజల కూడా వింటున్నారు. కొత్తగా 24.5 లక్షల ఆయకట్టుకోసం ప్రాజెక్టులు తెస్తామన్నారు కానీ తేలేదు. నాలుగు సంవత్సరాల్లో గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని చేస్తామన్నారు కానీ ఆవిధంగా చేయలేదు. ఆనాడు పరిపాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పని చేసుంటే ఈ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టాల్సిన అవసరమే రాకుండా ఉండేది. ఈ విధంగా మిగిల్చిన ఘనత కూడా మీదే జీవన్‌రెడ్డి గారు. నేను మీ మానిఫెస్టోను చెప్పాను.

12.20 ప. నాలుగేళ్లలో గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌గా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే గనక చేసి ఉంటే ఈరోజు మేము డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టే అవసరమే ఉండేది కాదు. జీవన్ రెడ్డి గారు ఇది చేసిన ఘనత కూడా మీదే. నేను చెప్పింది మీ మ్యానుఫెస్టోనే. వంట గ్యాస్ ధర సగానికి తగ్గిస్తామని 200రూపాయలకు పెంచారు. కేజీ నుండిపీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు ఐదేళ్లు సుభిక్షంగా ఉన్నారు. కానీ, అందించలేదు. తాండాలను గ్రామ పంచాయితీలుగా మారుస్తామని అన్నారు, మార్చలేదు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టి మాటలాడి తప్పిన వారెవరో లంబాడి గిరిజన సోదరులకు తెలుసు.

టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే నాటికే గ్రామ పంచాయతీ మరియు పంచాయతీ రాజ్ ఎన్నికలు జరిగిపోయాయి. కానీ, వచ్చే ఎన్నికల్లో తాండాలు ఖచ్చితంగా రిజర్వ్ కావాలని మొట్టమొదటి కేబినెట్ మీటింగ్‌లోనే నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లిపోయాయి. రాబోయే పంచాయతీ రాజ్ ఎన్నికల్లో ఖచ్చితంగా తాండాలన్నీ గ్రామ పంచాయతీలు కాబోతున్నాయి. కాంగ్రెస్ నాయకులు మాట తప్పారు. కానీ, మేము అమలు చేస్తున్నాము. మీరు ఈ విధంగా చేయగలిగారు అద్భుతమని పెద్దలు జానారెడ్డిగారు అన్నారు. ఏం తిప్పలు పడ్డామో ఏం చేశామో దానికి చిన్నారెడ్డి గారు చాలా విచిత్రంగా మాట్లాడారు. దానికి ముందు ముందు సమాధానం చెప్తాను. రాష్ట్రం ఏర్పడిన 9వ నెల నుండి హైదరాబాద్ సిటీకి, పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు కూడా నిరంతరాయంగా సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా చేస్తున్న విషయం ప్రపంచానికి తెలుసు. ట్రాన్స్‌ఫార్మర్ బర్నింగ్, మోటార్ బర్నింగ్ లేకుండా రైతులకు క్వాలిటీ పవర్‌ను సరఫరా చేస్తున్నాం. అందుకు రైతులకు బ్రహ్మాండమైన ఆనందం ఉంది. కానీ, ప్రతిపక్షాలకు హాట్ బర్నింగ్ ఉంది. ఇది ఈ విధంగా జరగడం పట్ల శాసన సభకు కన్నీళ్లు రావట్లేదు, ఎండిపోయిన వరి కంకులు రావడం లేదు. ఆ రోజులన్నీ మారిపోయాయి. పేపర్లలో చూస్తే కొంత మంది కాంగ్రెస్ నాయకులు చాలా విచిత్రమైన స్టేట్‌మెంట్‌లు ఇస్తారు. "ఏ భలే ఇచ్చిండు లేవయ్యా కేసీఆర్ కరెంట్, కరువు వచ్చింది, బావుల్లో నీళ్లు లేవు, బోర్లు ఎండి పోయినాయి" అందువల్లనే కరెంట్ ఇవ్వగలుగుతున్నాడని మాట్లాడుతున్నారు. పెద్దలు అందరూ మాజీ మంత్రులు, గౌరవ ప్రదమైన పదవుల్లో పని చేసినవారు. కాబట్టి, మాట్లాడే ముందు ఆచి తూచి అన్నీ తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది. 2013-14, 2014-15 సంవత్సరాల మీద 16శాతం విద్యుత్తు వినియోగం పెరిగింది. SLDP అని సదరన్ లోడ్ డిస్‌ప్యాచ్ సెంటర్ బెంగుళూరులో ఉంటుంది. అంతా ఆన్‌లైన్‌లో ఉంటుంది. వివరాలన్నీ ఆన్‌లైన్‌లో దొరుకుతాయి. తెలంగాణలో విద్యుచ్ఛక్తి వినియోగం పెరిగిందా లేక తరిగిందా అనేది SLDP ఆన్‌లైన్‌లో బయటికిపోయికూడా చూసుకుని రావచ్చు. Ultimately the power consumption by the State has gone upto 16%. This is on record.

శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి : అగ్రికల్చర్‌కు గ్రోత్ పెరిగిందా?

(మేము మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్లు అడగమని టిఆర్ఎస్ నాయకులు తెలిపారు.)

శ్రీ కె. చంద్ర శేఖర రావు : ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి నా మనవి ఏమంటే, వ్యవసాయ వినియోగం తగ్గింది కాబట్టి కరెంట్ సరఫరా చేయగలుగుతున్నారని మీ పార్టీ నాయకులు అన్నారు. నా వద్ద పేపర్ కటింగ్‌లు కూడా ఉన్నాయి. అంటే దాని అర్థం ఏమిటి, ఓవరాల్‌గా

వ్యవసాయ డిమాండ్ తగ్గింది కాబట్టి విద్యుత్తు సరఫరా చేయగలుగుతున్నారు లేకపోతే చేయలేరని అర్థం కదా. మీ కాలంలో పారిశ్రామికవేత్తలు ఇందిరా పార్కు వద్ద ధర్నాలు చేపట్టారు. Today we are supplying 24 hours power supply to the industries. ఒక రంగంలో తగ్గడం ఒక రంగంలో పెరగడం కాదు. Please hear me. Ultimately the power consumption by the State has gone upto 16%. This is on record. It is not my story. You can examine it. Whether it is being used by industry, agriculture or any other category but the consumption of power by the State has gone upto 16%. In spite of that, we are able to manage to supply quality power and 24 hours single phase supply to the nook and corner of the State. That you should remember.

అధ్యక్షా, మిషన్ భగీరథ అనగానే కాంగ్రెస్ నాయకులకు భయమౌతుంది. "ఎక్కడిదయా 10వేల కోట్లు పెడితే మొత్తం అయిపోతుంది, ఇంత ఖర్చు ఎందుకు పెట్టాలి " అని కరీంనగర్ జిల్లా నుండి జీవన్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

శ్రీ జీవన్ రెడ్డి ః 2 వేల కోట్ల రూపాయలే సర్.

శ్రీ కె. చంద్ర శేఖర రావు ః సంతోషం ఇంకా గొప్ప విషయం. 2వేల కోట్ల రూపాయలతోనే మొత్తం మంచి నీళ్లు ఇవ్వగలిగితే 40 ఏళ్లు తమరి ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించిది. అప్పుడు ఈ జ్ఞానం ఎక్కడికి పోయింది. ఆరోజు ఈ జ్ఞానం ఎందుకు లేకపోయింది. కేవలం 2వేల కోట్ల రూపాయలతో మొత్తం రాష్ట్రానికి నీటి సరఫరా చేయగలిగే అవకాశం ఉంటే, గత 10 సంవత్సరాలుగా అక్కడ కేంద్రంలోను, ఇక్కడ రాష్ట్రంలోను మీరే అప్పుడే చేసి ఉండవచ్చు కదా.

శ్రీ జీవన్ రెడ్డి ః చేశాం సర్ (మైక్ లేకుండా)

శ్రీ కె. చంద్ర శేఖర రావు ః చేస్తే ఇట్లా తెల్లార్తాది మన బతుకు. ఒకవేళ చేస్తే మహిళలు బిందెలు పట్టుకుని పేపర్లలో ఎందుకు ఫోటోలు వస్తున్నాయి? మంచినీటికి ఎందుకు ఈ కరువు పరిస్థితి ఏర్పడింది. మీరు చేయలేదు, మీకు చేత కాలేదు, మీకు చేవ లేదు.

అధ్యక్షా, నేను సిద్ధిపేట ఎం ఎల్ ఏ అయిన తరువాత అక్కడ భయంకరమైన కరువును ఎదుర్కొని చాలా బాధలు పడ్డాను. రెండు టెర్మ్‌లు గడిచిన తరువాత ఆ బాధ భరించలేకుండా ఉన్న సమయంలో ఒక రోజు నేను సిద్ధిపేట నుండి హైదరాబాదు వస్తుంటే జీవన్‌రెడ్డిగారు మీ జిల్లాకు సంబంధించిన రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గజ్వేల్ తర్వాత కారు పంక్చర్ అయి మధ్యలో ఉన్నారు. అప్పటికే సాయంత్రం అయింది. ఏం చేస్తున్నారండీ అని నేను ఆయనను అడిగినప్పుడు, ఆయన ఈ విధంగా చేస్తున్నామండీ, మాకు మంచి నీళ్ల బాధ ఎక్కువగా ఉంది అని అన్నారు. అలా కాదండి మీ పెరినియల్ సోర్సెస్ తీసుకోవాలి. మీకు లోయర్‌మానేరు డ్యామ్ దగ్గర ఉంది అని నేను ఆనాడు కష్టపడి నివేదికలు తయారు చేయించి, అందుకు కావాల్సిన సరంజామా తయారు చేసి ఆనాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 76కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆ స్కీమ్‌ను ఇంప్లిమెంట్‌చేశాము. ఈనాటికి అది ప్రారంభించి 21సంవత్సరాలు దేశం మొత్తం మీద ఎక్కడ కరువు ఉన్నా సిద్ధిపేట ప్రజలకు మాత్రం మంచినీళ్లకు మోతాదు లేదు. Please hear me. Have patience to hear me. I am telling only facts.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః ఉత్తమ్ కుమార్ రెడ్డిగారూ క్లారిఫికేషన్స్ ఉంటే తరువాత అడగవచ్చు కదా.

శ్రీ కె. చంద్ర శేఖర రావు ః ఒక్క నిమిషం వినచ్చు కదా. ఎందుకు అంత అదిరి పడుతున్నారు. ఈ ఒక్క పథకానికే ఇలా అంటే ఎట్లా ఇంకా చాలా చరిత్ర ఉంది. 20 సంవత్సరాలైనప్పటికీ అద్భుతంగా ఆ పథకం కొనసాగుతోంది. అదే పథకాన్ని తెలంగాణకు ప్రతి 3-4 సంవత్సరాలకు కరువు సంవత్సరం వస్తుంది కాబట్టి, అనుకున్న స్థాయిలో ప్రాజెక్టులు రాక భూగర్భ జలాల నీటిమట్టం డిప్లీట్ అయింది కాబట్టి, శాశ్వతంగా దీనికి పరిష్కారం కావాలని తప్పకుండా ఈ స్కీమ్ తేవాలని ఈ స్కీమ్ తెచ్చాము. దీనిని ఈరోజు ఉత్తర ప్రదేశ్ కాపీ కొట్టే ప్రయత్నం చేస్తుంది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ మంత్రిని పిలిపించుకుని వారి అధికార బృందం ప్రెజెంటేషన్ ఇప్పించుకుని అక్కడ ఉన్న బుందేల్‌ఖండ్ ప్రాంతం నుండి వారు ప్రారంభిస్తున్నారు. వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి గారు వాళ్ల అధికారులను పంపించి తీసుకుపోయి వెస్ట్ బెంగాల్‌లో ప్రయత్నం చేస్తున్నారు. ఈ మధ్యనే గెలిచిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ గారు ఎలక్షన్ సందర్భంలో ప్రచారంలో మన మిషన్ భగీరథను వాడుకున్నారు.

ریاست تلنگانہ میں جس طرح پینے کا پانی دینے کی کوشش ہو رہی ہے، مجھے جتاؤ، میں بھی اسی طرح سے یہاں بہار میں عمل کروں گا۔

ఇవి ఆయన టీవీలో చెప్పిన మాటలు. ఈరోజు 2వేల కోట్లతోనే చేస్తామన్న గౌరవ జీవన్ రెడ్డి గారు, ఆనాడు చిత్తూరు జిల్లాకు ఆనాటి ముఖ్యమంత్రి మీ పార్టీ ముఖ్యమంత్రిగారు అయినటువంటి కిరణ్ కుమార్ రెడ్డిగారు 8వేల కోట్ల రూపాయలతో ఒకటే పథకం పెడితే ఆరోజు ఏమి చేశారు. ఆ కాబినెట్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు

కూడా మంత్రిగా ఉన్నారు. మరి ఆనాడు ఎందుకు మాట్లాడలేదు. అప్పుడు సమర్థించిన మీరు ఈరోజు మిషన్ భగీరథ గురించిన విషయం వస్తే భూకంపం వచ్చినట్లు భయ పడిపోయి అన్యాయంగా మాట్లాడకండి. ఇది ఒకమంచి పథకం జరుగుతోంది. ఈ విషయమై మీ సలహా, సూచన ఏమైనా ఉంటే ఇవ్వండి. ఒక గొప్ప పథకం జరుగుతున్నప్పుడు అభినందించే సంస్కారం నేర్చుకోండని మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

I request all of you to keep silence please.

12.30 ప. అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టెండర్లవంటి మంచి విషయాలను వాళ్లే జ్ఞాపకం చేస్తున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు లేకుండా, ఇ.పి.సి. పద్ధతి లేకుండా పిలిచిన భారత దేశంలో కాస్ట్ కంటే లెస్‌లో టెండర్లు వచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. Iam challenging even కేంద్ర ప్రభుత్వం వేసే టెండర్లు కూడా ఎక్సెస్‌లోనే వస్తాయి. ఇ.పి.సి. పద్ధతులను ప్రవేశ పెట్టింది మీరు. చీఫ్ ఇంజనీర్లు వెళ్లి కాంట్రాక్టర్లకు సలాం కొట్టే సంస్కారం తెచ్చింది మీరు. మేము ఆయా శాఖల పూర్వ వైభవాన్ని పునరుద్ధరించి ప్రభుత్వం చెప్పిన విధంగా పని జరిగేటట్టు మీరు పెట్టిన దుర్మార్గమైన మొబిలైజేషన్ అడ్వాన్సుల పద్ధతిని తీసి వేశాము. టెండర్లు అన్నీ ఆన్‌లైన్‌లోనే ఉంటాయి, గ్లోబల్ టెండర్స్ అవి. ట్రాన్సపరెంట్‌గా ఉంటాయి. ఈ విధంగా ఆన్‌లైన్‌లో ఉండే టెండర్ల గురించి ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్ముతారనుకున్నారా. ఎన్నికల్లో ఈ పురాణం అంతా మీరు మాట్లాడారు కొరివి కాల్చి వాత పెట్టారు ప్రజలు. ప్రజలు మీకేమి చెప్పాలో చెప్పారు, మాకేమి చెప్పాలో చెప్పారు. Because they are watching. They had watched you then. They are watching us now. Don't forget that. ఇదే పురాణాన్ని ఎన్నికల్లో చెప్పారు దాని రిప్లై కూడా వచ్చింది మీకు. అయినా కూడా మీరు అదే పంతా అంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. వీరికి భయం పట్టుకుంది, మిషన్ భగీరథ పూర్తైతే మనకు ఎవరు ఓటు వేస్తారని, ఓటు వేయరు కనుక ఏమి చేసైనా సరే అడ్డుకోవాలని చూస్తున్నారు. హడ్కో సంస్థ మనకు రూ.15వేల కోట్లు అప్పు ఇస్తున్నట్లు ఒప్పందాలు అయిపోతే, ఇదే పార్టీకి చెందిన గుత్తా సుఖేందర్ రెడ్డి హడ్కో సంస్థకు ఉత్తరం వ్రాసారు. మీరు లోన్లు ఎలా పడితే అలా లోన్స్ ఇవ్వద్దని. జరిగే అభివృద్ధిని అడ్డుకుంటారా, ఇది రాజకీయాల్లో అవలంబించాల్సిన నీతా. ఏది మాట్లాడినా అది మొదలు కాదు, ఆ విషయంపై అవాక్కులు, చెవాక్కులు చేయడం, అప్పు ఇస్తానన్న సంస్థ దగ్గరకెళ్లి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే విధంగా రాష్ట్ర ప్రజల అవసరాలను తాకట్టు పెట్టే విధంగా నీచ రాజకీయాల కోసం ఇటువంటివా అవలంబించేది. Yes I have that letter with me. ఆ సంస్థ ఎమ్.డి. గారే నాకు ఆ లేఖను పంపారు. ఇదేంటి మీ రాష్ట్రంలో ఇంత అధ్వాన్నంగా ఉంటారా అని కొత్తగా వచ్చిన రాష్ట్రం రాజకీయాల్లో అవలంబించే పంతా ఇదా అని చాలా ఎమ్.డి. గారు తెలిపారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ముఖ్య మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు.....

(మైకు లేకుండా సభ్యులు జీవన్ రెడ్డి గారు సభలో లేని వ్యక్తుల గురించి ప్రస్తావన తీయకూడదన్నారు.)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : జీవన్ రెడ్డి గారూ సభలో లేని వారి గురించి ప్రస్థావించడం గురించి పద్ధతి ఉంది. నేను స్పీకరు గారికి ఆల్‌రెడీ లేఖను అందచేసాను. పర్మిషన్ తీసుకున్నాము. మీరు మాట్లాడే సమయంలో నేను ఎవరికైనా అంతరాయం కలిగించానా, మా సభ్యులు అంతరాయం కలిగించినా నేను ఆపాను. మీ ఇష్టం వచ్చి మీరు మాట్లాడచ్చా నేను మాట్లాడితే.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : క్లారిఫై చేసిన తరువాత మాట్లాడదలచుకుంటే, ముఖ్య మంత్రి గారు సమాధానం ఇస్తారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : మిషన్ భగీరథ పథకాన్ని ఆరు నూరైనా సరే దానిని అమలు చేసి తీరుతాము. అనుకున్న దాని కంటే వేగంగా 16 డిసెంబరు, 2016 నాటికి పూర్తి చేసి చాలా సంతోషంగా సగర్వంగా చెబుతున్నా 6,100 గ్రామాలకు మంచినీరు ఇవ్వబోతున్నాము. 12 మున్సిపాలిటీలకు కూడా వీటితోపాటు మంచినీరు ఇవ్వబోతున్నాము. ఇవన్నీ మీ కళ్లముందే జరుగుతాయి. ఈ పనుల యొక్క నాణ్యతా ప్రమాణాలు అనుకున్నవి అనుకున్నట్లు ఉండేందుకు మా ప్రభుత్వం పనులు చేసే వర్కింగ్ ఏజెన్సీస్ కాంట్రాక్టర్లు ఎవరైతే ఉన్నారో, వారికి పెట్టిన నిబంధన ఏమిటంటే, పథక నిర్మాణం పూర్తైనా తరువాత కూడా పది సంవత్సరాలు మెయిన్‌టెనెన్స్ నిర్వహించే బాధ్యత వారిపై పెట్టాము. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పెట్టలేదు. కాంట్రాక్టర్లకు పూర్తి బిల్లులు ఇస్తారు, కానీ మేము ఇవ్వదలచుకోలేదు. ఈ విధంగా జరిగే దానికి కూడా ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడుతున్నారు. పంచాయతీ రాజ్‌కి డబ్బులు ఇస్తున్నారా అని జీవన్‌రెడ్డిగారు అడిగారు. ఎందుకు ఇవ్వడం లేదు. పంచాయితీ రాజ్ శాఖకి అతి ఎక్కువ నిధులను కేటాయించిన

ప్రభుత్వ మా ప్రభుత్వం. బ్రహ్మాండంగా ఎక్కడ చూసినా కూడా రోడ్ల నిర్మాణాలు, గుంతలు పడ్డ రోడ్లు బాగుపడుతున్నాయి. ప్రజలు సంతోషంగా ఉన్నారు. వీళ్లకి మాత్రం బాధ అవుతోంది.

మెట్రో రైలు గురించి చర్చ జరుగుతున్నప్పుడు నేను ఛాంబర్‌లో ఉండి విన్నాను. ఘనత వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత గొప్పగా ప్లాన్ చేసిందంటే, ఏ సిటీలో ఎక్కడ మెట్రో రైలు నిర్మించినా ఎయిర్‌పోర్టు లింక్ లేకుండా నిర్మించరు. హైదరాబాదు ఎయిర్‌పోర్టు ఈ రోజు 10–12 మిలియన్ ప్యాసింజర్స్ పోతోంది పర్ ఇయర్. అంటే వీరి యొక్క మేధా సంపత్తి, కార్యక్రమాల రూపకల్పన చేసారంటే, కోటి ఇరవై లక్షల మంది ప్యాసింజర్లు వచ్చేటటువంటి ఎయిర్‌పోర్టుకు లింకు లేకుండా మెట్రో రైలు నిర్మాణాలను నిర్మించారు. అటువంటి గొప్ప పనులు చేశారు.

సంక్షేమానికి మేము అగ్ర తాంబూలం వేశాము. నిన్న మిత్రులు ఆర్. క్రిష్ణయ్య గారు మాట్లాడుతూ, ఇదేం సంక్షేమం అని అన్నారు. అంటే సంక్షేమ కార్యక్రమాలు వద్దా, డెఫినెట్‌గా చాలా ఎక్కువ రెట్లు సంక్షేమం చేస్తున్నాము. ఇందులో అనుమానాలు, జలసీ ఎందుకు, మీరు రూ.200 పెంక్షన్ ఇస్తే, మేము ప్రస్తుతం రూ.1,000 ఇస్తున్నాము. ఆనాడు మీరు చాలా తక్కువ మందికి ఇచ్చారు. ఆసరా పెంక్షన్లు 29లక్షల మందికి మీ ప్రభుత్వ హయాంలో ఇస్తే, 35.71 లక్షల మందికి మేము ఇస్తున్నాము. దశాబ్దాల తరబడి ఏడ్చినా మేము బీడీలు చేసి మాకు టి.బి. వ్యాధులు వస్తున్నాయన్నా, మేము చచ్చిపోతున్నామన్నా కూడా మాకు ఏదైనా కొంత దారి చూపమని కొట్టుకున్నా కూడా అనేకసార్లు ఉద్యమాలు చేసినా కూడా మీరు ఎన్నడూ వారి గురించి పట్టించుకోలేదు. కనీసం కన్నెత్తి చూడలేదు. జీవన్ రెడ్డి గారి నియోజక వర్గంలో వేల మంది బీడీ కార్మికులు ఉంటారు. మీరు ఎప్పుడైనా వారి గురించి ఆలోచన చేశారా. మా ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకపోయినా దాదాపు 4లక్షల75వేల మంది బీడీ కార్మికులకు నెలకు రూ.1,000 భృతి ఇచ్చి ఆదుకుంటున్న మాట వాస్తవం కాదా.

పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాము. ఎన్నికల మ్యానిఫెస్టోలో దీనిని కూడా పెట్ట లేదు. సన్నబియ్యంతో భోజనం పెట్టమని ఉద్యమాలు, డిమాండ్ చేయలేదు. కానీ మా ఆర్థిక శాఖా మంత్రి ఈటల రాజేందర్ గారు ఒకసందర్భంలో చర్చ చేస్తున్నప్పుడు, అన్నా నేను స్వయంగా హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. అక్కడ చాలా బాధలు ఎక్కువన్నాయి. దయచేసి బావితరం పిల్లలు బలిష్టంగా ఉంటే మంచిదని కొంత సంస్కరించాలని చెప్తే ఖర్చుకు వెనుకాడకుండా సన్న బియ్యాన్ని ఈ రోజు పాఠశాలల్లో భోజనం పెడుతున్నాము. ఈ పథకాన్ని 2016–2017 సంవత్సరం నుంచి కళాశాలల్లో, యూనివర్సిటీల్లో, కూడా వర్తింపచేస్తున్న విషయం వాస్తవం కాదా.

గతంలో మీరు ఇచ్చిన రేషన్ కార్డులు 80లక్షల,9వేల పైచిలుకు ఉన్నింది. ప్రస్తుతం 90లక్షల ఒకవెయ్యి కార్డులు పేదలకు ఇచ్చాము. పెన్షన్ పెంచాము, రేషన్ కార్డులు పెంచాము. 4 కిలోలు ఉన్న బియ్యాన్ని మేము 6 కిలోలు ఇస్తున్నాము. రూ.200ఉన్న భృతిని పెంచి రూ.1,000 ఇస్తున్నాము. మీరు విస్మరించిన మొర్రో అని మొత్తుకున్న బీడీ కార్మికులను ఆదుకుంటున్నాము. ఇవన్నీ కార్యక్రమాలు కూడా సుభిక్షంగా జరుగుతున్నాయి.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కూడా మా మ్యానిఫెస్టోలో లేవు. ఇవి ఎన్నికల వాగ్దానాలు కావు. అయినా వీటిని బంగారు తల్లితో లింక్ పెట్టారు.

12.40 మ. 2009, మే,14న ఎన్నికలు ఉండగా, "బంగారు తల్లి" పథకాన్ని కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏప్రిల్‌లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఓట్ల కోసం చిట్టచివరగా రెండు మూడు నెలల ముందు ప్రవేశపెట్టారు. ఈ పథకానికి డబ్బులు జమచేస్తే అవి ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు పోతాయో తెలియవు. ఈ రోజు ఇంట్లో పెరిగిన ఆడపిల్ల ఉంటే, ఆ పిల్ల పెళ్లి ఎలా చేయాలి? మీరు చెప్పే బంగారు తల్లి పథకం ఏనాటికి వస్తుందో, అది అసలు వస్తుందో రాదో, కానీ, ఆడ పిల్లకు పెళ్లి అంటే గుండెల మీద కుంపటి లాగా ఉంటుంది. ఈ కళ్యాణలక్ష్మీ పథకాన్ని ముందుగా ఎస్.సి, ఎస్.టి, గిరిజనుల కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు దీనికి సమాజం నుంచి డిమాండ్ వచ్చింది. కొంత మంది శాసనసభ్యుల నుంచి చాలా మంచి సూచనలు వచ్చాయి. ఈ పథకాన్ని వంద శాతం బి.సిలకు వర్తిస్తాము. అదేవిధంగా ఓ.సిలలో నిరుపేదలుగా ఉండి రేషన్ కార్డులను కలిగి ఉన్న వారికి కూడా ఈ సంవత్సరం నుంచి ఈ పథకాన్ని వర్తింపచేస్తాము. బంగారు తల్లి పథకాన్ని మేము అమలు చేయము. గత శాసనసభ సమావేశాలలో జీవన్ రెడ్డి గారు ప్రస్తావించినప్పుడు కూడా ఇదే మాటను నేను చెప్పాను. మేము చేయదలచుకున్న దాన్ని ఖచ్చితంగా చెబుతాము. చేయదలచుకోని దాన్ని కూడా ఖచ్చితంగా చెబుతాము. మాకు ఎటువంటి భయం లేదు. మేము అబద్ధం చెప్పము కాబట్టి ప్రజలు మమ్మల్ని గౌరవిస్తున్నారు. We are not afraid. We are not going to implement your Bangaru Talli. I am on record. You can take it granted from me. We shall implement Kalyana Lakshmi and Shadi Mubarak to BCs, SCs, STs, Minorities and all

the poor of OCs. This is my statement. జి.ఓ.నెం.58 గురించి గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు సభలో ఒక స్టేట్ మెంట్ ఇచ్చారు. ఈ పథకం ఇంకా పూర్తి కాలేదు. ఇంకా కొన్ని చోట్ల దీన్నీ పూర్తి చేయవలసినటువంటి అవసరం ఉందని చెప్పారు. తప్పకుండా చేస్తాము. కానీ, 1,25,000 మంది నిరుపేదలకు అంటే ఎవరైతే గుడిసెలు వేసుకున్నారో, సెమీ పర్మినెంట్ ఇల్లు కట్టుకున్నారో, గత ప్రభుత్వాలు వారు వాటిని కూలగొట్టి తీసివేశారు. పోలీసులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, జెసిపిలు, ప్రొక్లైన్‌లు అందరూ వెళ్లి ఆ ఇళ్లను కూలగొట్టి ప్రజలను రోడ్డున పడివేశారు. కానీ, మేము పేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో జి.ఓ.58ని తెచ్చాము. 1,25,000 మంది పేదలకు రాష్ట్రవ్యాప్తంగా, అందులో మరీ ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్‌లో ఉన్న ఒక లక్ష మందికి ఇళ్లను అందించాము. 25,000 మందికి ఎక్కడ ఉన్నవారికి అక్కడనే పట్టాలు ఇచ్చేశాము. వాళ్ల రూపాయి ఖర్చు పెట్టకుండా కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ఇంటి గుమ్మం దగ్గరకు వెళ్లి సర్టిఫికేట్‌ను మేము వాళ్లకు అందజేశాము. అందుకే మేము చాలా అద్భుతమైన మెజారిటీతో జిహెచ్ఎమ్‌సి ఎన్నికల్లో గెలిచాము. మేము ప్రజల పక్షం ఉన్నాము, పేదల పక్షంగా ఉన్నాము కాబట్టి ఆ పేదలే మమ్మల్నీ నెత్తినపెట్టుకుంటున్నారు. మాకు వారు పూరికే ఓట్లు వేయలేదు. ఇవన్నీ అమలు జరిగాయి. ట్రాన్స్‌లేట్ అయ్యాయి. And we have reached to the people.

డబల్‌బెడ్ రూమ్ ఇల్లు పథకం చాలా సాహసంతో కూడుకున్నటువంటి పని. తొలిదశలో 60,000 ఇళ్లను మంజూరు చేశాము. మేము మంజూరు చేసిన ఒక డబల్‌బెడ్ రూమ్ గృహం, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఆరు గృహాలతో సమానం. వీళ్లు పెట్టిన స్కీమ్ ప్రకారం బి.సి. ఓ.సిలకు రూ.70,000లు, ఎస్.సి, ఎస్.టిలకు రూ.1,00,000, రూ.105,000వరకు డబ్బును ఇచ్చేవారు. ఈ రోజు మేము ఇచ్చే స్కీమ్‌లో గ్రామీణ ప్రాంతాలలో రూ.54,000లు. రూ.5,30,000లు పట్టణ ప్రాంతాలలో కేటాయించాము. చిన్నములుకనూరులో ఇంకా ఈ పనులు మొదలు పెట్టలేదని జీవన్ రెడ్డి గారు చెప్పారు. రెండు రోజులు వెనకా ముందు అందరికి డబల్ బెడ్‌రూమ్ ఇళ్లు వస్తాయి. అది ఒక పెద్ద మహత్తరమైన సమస్యలాగా, జాతీయ సమస్య లాగా, రాష్ట్ర సమస్య లాగా జీవన్‌రెడ్డిగారు చెబుతున్నారు. కాంట్రాక్టర్లు స్వతహాగా తక్కువ మార్జిన్ ఉన్న పనులకు ప్రాధాన్యం ఇవ్వరు. ఎక్కడ అయితే ఎక్కువగా మార్జిన్ వస్తుందో వాటికి ప్రాధాన్యం ఇస్తారు. అందు వలన వారు కొన్ని exemptions అడిగారు. కానీ, నేను దాన్ని నిరాకరించాను. కొన్ని రాయితీలు ఇస్తామని చెప్పాము. వాళ్లకు స్టీల్ రేటు చాలా తక్కువ ధరతో వస్తున్నది. సిమెంట్ రేటు ఎక్స్‌ఫ్యాక్ట్ రేటుకు ఇప్పిస్తున్నాము. ఇసుకను వారు రవాణ చేసుకుంటే వంద శాతం ఉచితంగా ఇస్తున్నాము. చాలా చోట్ల ఈ గృహాల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. కొన్ని చోట్ల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. జీవన్ రెడ్డిగారు మరియు ఇతరులకు వీటి మీద సందేహాలు అవసరం లేదు. వంద శాతం Corporate Social Responsibility క్రింద ఏ విధంగా నీటి పారుదలకు కాంట్రాక్టు, మిషన్ భగీరథ కాంట్రాక్టు, హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చడానికి వందల వేల కోట్లు కాంట్రాక్టులు ఇచ్చామో వాళ్లందరితో ఈ మధ్యనే నేను సమావేశం పెట్టాను. మీరు మార్జిన్‌లో లాభాలను తీసుకోవడం కాదు, సామాజిక బాధ్యత కూడా ఉండాలి. ఒక్కొక్క జిల్లాకు మీరు ఒక పెద్ద కంపెనీ తీసుకొని ఈ గృహాలను కట్టివ్వాలని కాంట్రాక్టర్లతో చెప్పాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రస్తావించిన విషయం Corporate Social Responsibility హౌసింగ్. పూర్తిగా అభినందిస్తున్నాను. గవర్నర్ ప్రసంగంలో రెండు లక్షలు, డబల్ బెడ్ రూమ్‌లు ఈ ఫైనాన్షియల్ సంవత్సరంలో కడుతామని ప్రస్తావించారు. ఆ రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు నేను వేసిన అంచనా లెక్కల ప్రకారం సుమారు పదివేల కోట్లు ఖర్చవుతుంది. సిఎస్ఆర్ క్రింద మీరు దీనిని పెడుతామంటున్నారు. ఇది ప్రాక్టికల్ కాదని నా సూచన.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు నేను చెప్పింది ఒకటైతే వేరే అర్థం చేసుకున్నారు. it is good suggestion given by him. I welcome it. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సాధారణంగా Corporate Social Responsibility క్రింద జిల్లాలలో జరిగే చిన్న పనులకు, ప్రజాప్రతినిధులు కోరిన మేరకు మొత్తం డబ్బు ఖర్చు వాళ్లే పెట్టుకుంటారు. ఇది ఎలా అంటే మీరు భారీ ప్రాజెక్టులను తీసుకొని చేస్తూ ఉన్నారు. అక్కడ ఎంతో కొంత మీకు మార్జిన్ దొరుకుతుంది. మేము ఇచ్చే రేటుకు వాళ్లు ఒక రూపాయి కూడా పెట్టరు. ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి డబల్ బెడ్ రూమ్‌ల రేటు ప్రకారం అక్కడ మీకు మార్జిన్ రూ.10 తక్కువైనా సరే. అక్కడ కూడా మీరు రేటు కట్టాలి. Definite10-12 thousand crore rupees will not come from CSIR. Money will be provided by

the Government. They will only execute the work and hand over to the beneficiaries. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపైన రకరకాల అనుమానాలు సభ్యులకు వస్తున్నాయి. ఈ పథకాన్ని కొత్తగా ఏర్పాటు చేస్తున్నాము. కొంచెం సాహసంతో కూడుకున్న నిర్ణయం. మేము మరొక నిర్ణయం కూడా తీసుకున్నాము. జీవన్ రెడ్డి గారు చెప్పిన ప్రకారం కూలీ అయిన తర్వాత అవి అమ్మాలి, ఇవి అమ్మాలని అని అన్నారు. ఆ మాట నేనే చెప్పాను. ఒక రూమ్ ఇల్లులో ఉండి అనుభవిస్తే నరకం కనబడుతుంది. పేదలు కూడా ఆత్మ గౌరవంతో బ్రతకాలి. బ్యాంకులలో లింకు పెడితే బ్యాంకులు లోన్ ఇవ్వవు. బ్యాంక్ అనగానే వాళ్లు కొలేట్రాల్ సెక్యూరిటీని అడుగుతారు. కొంచెం ఖర్చు అయినా, భారం అయినా ప్రయత్నం అయితే చేశాము.

**12.50 ష.** మేము తీసుకున్న ప్రాధాన్యతల క్రమం నిరుపేదలకు వంద శాతం ఖర్చు పెట్టడమే. ప్రభుత్వం నిరుపేదలని నిర్ధారించుకున్న తరువాత వంద శాతం ఖచ్చితంగా ప్రభుత్వమే కట్టి ఇవ్వాలని నిర్ణయం చేశాము. ఇది చేయాలంటే సాహసం, ధైర్యం కూడా కావాలి. గతంలో అవలంబించిన రాజకీయాలు, పద్ధతులు గతం నుండి వచ్చిన పద్ధతి పూర్తిగా మేము మార్చి వేశాము. మేము పెట్టుకున్న నిబంధన ఏమిటంటే గౌరవ మంత్రులకు, శాసనసభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. లబ్ధిదారుల యొక్క ఎంపిక ఎమ్ఎల్ఏలు, ఎమ్‌పిలు చేయడం లేదు. ఏ గ్రామాలలో కట్టాలో ఎంపిక మేము చేస్తాము. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను వంద శాతం జిల్లా కలెక్టరుకు, అధికారులకు అప్పగించాము. ఒక లబ్ధిదారుడు అయినా, ఏ నియోజక వర్గంలో అయినా తప్పు బెనిఫిషియరీ అని తెలిస్తే వెంటనే ఆ అధికారిని సస్పెండ్ చేస్తాము. అంత కఠినంగా ఈ నిబంధన పెట్టాము. చాలా రాజకీయాలు జరిగాయి. మీరు ప్రస్తావించిన ఇందిరమ్మ ఇళ్లు, ఆ బిల్లుల గురించి తరువాత చెబుతాను. అందులో ఎంతో అవినీతి జరిగింది. అనుభవాలు చాలా badగా ఉన్నాయి. 262 మంది అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన ఎంక్వైరీలో సస్పెండ్ చేసింది. మేము ఎంక్వైరీ వేయలేదు. మేము సిబిసిఐడి ఎంక్వైరీ వేశాము. అందులో దాదాపు 34 మంది జైలుకు కూడా వెళ్లారు. ఇది ఆన్ రికార్డ్. It is a fact which has happened. ఉత్తమ కుమార్ రెడ్డిగారు ఆ శాఖ మంత్రిగా చేశారు వారికి కూడా తెలుసు.

(శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నుండి అంతరాయం)

మీరు సస్పెండ్ చేసిన వారి గురించి చెబుతున్నాను. మేము చేయలేదు. ఎంత అన్యాయంగా స్కీమ్ జరిగిందనడానికి అద్దం పడుతుంది. అందుకే ఆ లబ్ధిదారుల ఎంపిక మేము పెట్టుకోదలచుకోలేదు. రావలసింది పేదవాడికి అనుకున్నప్పుడు నిజమైన పేదవాడికే అందాలి, అతను ఏ పార్టీకి చెందితే మాకేంటి? నిజంగా పేదవాడు అయితే వరుస క్రమంలో రావలసిందే. ఆ విధంగా మేము ముందుకు పోతాము.

గవర్నమెంట్ టేకప్ చేసిన మరో మంచి ప్రోగ్రామ్ ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా మన్ననలు పొందింది. ప్రధానమంత్రిగారు, కేంద్ర మంత్రి ఉమాభారతిగారి ద్వారా పలుమార్లు ప్రశంసలు అందుకున్న పథకం మిషన్ కాకతీయ. అది ఇంకా ఆ పథకం మొదలు కాకముందే కమీషన్ కాకతీయ అంటే ఎలా? ఇదెక్కడి కథ? ప్రజలంతా హర్షిస్తుంటే, మీరు అలా మాట్లాడితే ఎలా? మీకు ఆ అలవాటుంది. మీకాలంలో అలాగే జరిగింది కాబట్టి ఇప్పుడు కూడా అలాగే జరుగుతుందని అనుకుంటున్నారు. ఇప్పుడు అలా లేదు. There is a difference. అలా జరగడం లేదు.

సమైక్య రాష్ట్రంలో 75000 పై చిలుకు చెరువులు కాకతీయ రెడ్డి రాజుల పుణ్యమా అని తెలంగాణ ప్రాంతంలో ఉండేవి. చిన్నతనంలో మనం కూడా చూశాము. తమరు కూడా చూశారు. సమైక్య పాలకుల యొక్క డెలిబరేట్ నెగ్లిజన్సు వల్ల, క్రిమినల్ నెగ్లిజన్సు వల్ల ఆ చెరువులు మొత్తం నాశనం చేశారు. ఒక్కొక్క ఆర్థిక సంవత్సరం మైనర్ ఇరిగేషన్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేని పరిస్థితులు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు చూశాను. పూర్తిగా అవి తాంబాలలాగా తయారయ్యాయి. స్టోరేజ్ కెపాసిటీ పోయింది. ఫీడర్ ఛానెల్స్ పోయాయి. ఇరిగేషన్ ఛానల్స్ పోయాయి. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల సాక్షిగా ఆ ప్రదేశమంతా దున్ని పారవేశారు. కబ్జాలు చేశారు. ఆ చెరువులు అన్నీ సర్వ నాశనం చేశారు. సుమారు 25 వేల చెరువులు అడ్రస్ లేకుండా పోయాయి. మాకు ఆ సోయి ఉంది కాబట్టి మీరు నిర్లక్ష్యం చేసినా అది ప్రాధాన్యత ఉన్న అంశము. ఆ చెరువులన్నిటికీ బ్రహ్మాండంగా పూర్వ వైభవం తేవాలని ఎంత ఖర్చు అయినా అని, ఆ కార్యక్రమాన్ని ఫేజ్డ్ మ్యానర్‌లో తీసుకున్నాము. ఈ శాసనసభ్యుడు ఉన్నడా, ఆ శాసనసభ్యుడు ఉన్నడా అనే వివక్ష లేదు మాకు. ప్రతి మండలంలో 1/5వ వంతు ట్యాంక్సు చొప్పున ప్రతి సంవత్సరం అన్ని ట్యాంక్సు తీసుకొని ఐదు సంవత్సరాలలో వాటిని కంప్లీట్ చేయాలని చెప్పాము. ఆనాడు ముఖ్యమంత్రి సిఇ, ఎస్ఇలతో మాట్లాడడమే చాలా ఎక్కువ. కాని ఎఇలు, డిప్యూటి ఇఇలనుండి మేమే పిలిపించి మాట్లాడాము. ఒక్కరి వద్ద ఒక్క వస్తువు లేదు, సర్వే చేసే దుర్భిణీలు లేవు. మొత్తం ఇపిసి పద్ధతిలో కొనసాగేవి. అన్నీ ఇపీసీలే కాబట్టి ఏ పీస్‌లు లేవు.

ఎవరి వద్ద సర్వే చేయడానికి ఏ పీస్ లేదు, ఇపిసి తప్పు. కొన్ని కోట్ల రూపాయలు పెట్టి ఆ సామాగ్రి అంతా కొనిపెట్టి మొత్తం డిపార్ట్‌మెంట్‌ను రీఆర్గనైజ్ చేసి బ్రహ్మాండంగా టోనప్ చేసి పంపించాము. 6000 చెరువులు గత సంవత్సరం పూర్తి అయ్యాయి. ఈ మార్చి నాటికి 8వేల చెరువులు పూర్తి కాబోతున్నాయి. గత సంవత్సరం టేకప్ చేసిన 9000 చెరువులలో మరల కొత్త వాటికి టెండర్స్‌ని మార్చి నాటికి పిలుస్తున్నారు. అందులో తమరు కూడా భాగస్వాములు అయ్యారు. తమరి నియోజక వర్గంలో 100 చెరువులు తిరిగారు. కాంగ్రెస్ శాసనసభ్యులు, టిడిపి శాసనసభ్యులు, బిజెపి శాసనసభ్యులు అందరం తిరిగి పని చేశాము. అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రానికి మన యొక్క భౌగోళిక పరిస్థితి వల్ల ఈ చెరువులు అత్యంత ఆవశ్యకమైనవి. అవి లైఫ్‌లైన్ ఆఫ్ తెలంగాణ. వాటిని పునరుద్ధరణ చేస్తే long lasting scheme అంటారు. It is a very good programme. దానిని కూడా అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేశారు . ఆ ప్రయత్నం చేయకండి. మీ మీ నియోజక వర్గాలలో చేసే పనులను పర్యవేక్షణ చేయండి. తప్పు జరిగితే , మంత్రుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకురండి. we are there to correct. మంచి పనికి అపనమ్మకాలు సృష్టించే పనిని మానుకొమ్మని మనవి చేస్తున్నాను. ఆ ప్రాజెక్టు కొనసాగిద్దాము. ఈ సంవత్సరం కూడా భారీ బడ్జెట్ దానికి ఆర్థిక మంత్రిగారు సమకూర్చబోతున్నారు. దానిని కొనసాగిస్తే దాని ఫలితాలు ప్రజలకు అందేలా చేద్దామని మనవి చేస్తున్నాను.

రైతు రుణ మాఫీ మేము ఏదైతే చెప్పామో ఫైనల్‌గా శాసనసభలో చర్చలో సభ్యులు పాల్గొన్నారు. రూ.17500 కోట్లు రుణాలు . తలకు మించిన భారమైనా మేము తలకెత్తుకున్నాము. అందులో యాభైశాతం ఆల్‌రెడీ క్లియర్ అయిపోయింది. ఇంకా ఒక విడత మాత్రమే మిగిలింది. చాలామంది మిత్రులు చెప్పారు. పోయిన సెషన్‌లో డిమాండ్ చేసి, వాకౌట్ చేసి రైతు భరోసా యాత్రలు కూడా చేశారు. ఆ రోజు కూడా నేను చెప్పాను. ఇదే శాసనసభలో తమరి ముందే చెప్పాను. రెండు మూడు రకాల డబ్బులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తుంది, అది రియలైజ్ అయితే తప్పకుండా ఒకే విడతలో మాఫీ చేసే ప్రయత్నం చేస్తానని చెప్పాను. కాని దురదృ ష్టం, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రధానమంత్రిగారితో ఇటీవల వెళ్లినప్పుడు కూడా చెప్పాను. ఆర్థిక మంత్రిగారికి అరడజనుసార్లు పైగా పర్సనల్‌గా చెప్పాను. మా ప్రిన్సిపల్ సెక్రటరీ, మన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ గారు కూడా మాట్లాడి వచ్చారు. మనకు ఎల్జిబిలిటీ ఉంది. భారత దేశంలో రెండు రాష్ట్రాలకే ఎల్జిబిలిటీ ఉంది. గుజరాత్‌కు, తెలంగాణకు మాత్రమే ఆ ఎల్జిబిలిటీ ఉంది. .5 శాతం అడిషనల్ ఎఫ్ఆర్‌బిఎమ్‌కు పర్మిషన్ ఉంది. దాదాపు రూ.300 కోట్లు అదనంగా వస్తుంది. అది రాలేదు. మొన్న చెబితే పాజిటివ్‌గా మాట్లాడారు. కాని పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ ప్రసంగం చదివినప్పుడు చాలా ఆసక్తిగా ఎఫ్ఆర్‌బిఎమ్ ప్రకటిస్తారని చూశాను. దానికి సంబంధించి కమిటీ వేసి కమిటీకి అప్పగించారు. ఆ డబ్బు రానందువల్ల ఒకే విడతలో రైతు రుణ మాఫీ చేయలేకపోతున్నాము. ఇప్పుడు మూడవ విడత ఇచ్చేస్తాము. వచ్చే సంవత్సరం డెఫినెట్‌గా కంప్లీట్ అయిపోతుంది.

వ్యవసాయం గురించి చిన్నారెడ్డిగారు, జీవన్ రెడ్డిగారు ఇంకా చాలమంది మిత్రులు చెప్పారు. వ్యవసాయం అంటే వ్యవసాయానికి చుట్టూ ఉండేటువంటి దానికి సంబంధించిన విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, చెరువులు, ప్రాజెక్టులు, సకాలంలో విత్తనాలు అందించడం, సకాలంలో ఎరువులు అందించడం, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే ప్రయత్నం మొదలైన వాటి సమాహారమే. ఈ దిశగా గతంలో నిర్లక్ష్యం వహించిన అనేక విషయాలు మా దృష్టికి వస్తే టేకప్ చేశాము. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గోదాముల యొక్క పరిస్థితి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల స్టోరేజ్‌కెపాసిటీ ఉండేది. అందువల్ల ప్రతి సంవత్సరం విత్తనాల కొరత, ఎరువుల కొరత మనకు వచ్చేది.

**1.00 మ.** అధ్యక్షా, నేను వ్యవసాయ శాఖా మంత్రి గారిని, ఆర్థిక శాఖా మంత్రి గారిని కూడా ఢిల్లీకి పంపించాను. అక్కడి ఎరువులు, రసాయనాల మంత్రి గారితో వారు మాట్లాడడం జరిగింది. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా, కరువు లేకుండా విత్తనాలను సరఫరా చేశాము. గతంలో రెండవ పంటకు ఆస్కారం లేకుండా ఉండేది. మొదటి పంటకే గత ప్రభుత్వ హయాంలో ఎరువుల దుకాణాల ముందు చెప్పులు క్యూలో ఉండేవి, మనుషులు కాదు. రైతులు మధ్యాహ్నం భోజనానికి వెళ్లి, చెప్పులను క్యూలో పెట్టేవారు. ఎరువుల బస్తాలు దొరుకుతాయో లేదోనని చెప్పులు లైన్‌లో పెట్టి భోజనానికి వెళ్లేవారు. వాటికి సంబంధించిన పేపర్ కటింగ్స్, ఫోటోలున్నాయి. గత సంవత్సరం, ఖరీఫ్‌లో రైతులకు బ్రహ్మాండంగా, కొరత లేకుండా విత్తనాలు, ఎరువులను అందించాము. గొడోన్స్ కెపాసిటీకి సంబంధించి, అదనంగా 17 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఏర్పాట్లు చేస్తున్నాము. తెలంగాణ వ్యవసాయం కోసం, విత్తనాలు, ఎరువుల కోసం, రైతులు పండించిన ధాన్యం గోడౌన్లలో స్టోర్ చేసుకునే వెసులుబాటు కల్పించాము. పీడిఎస్ స్టాక్స్ పెట్టడానికి ఇంకొకరి మీద ఆధారపడకుండా ఉండాలని అదనంగా 17 లక్షల మెట్రిక్ టన్నుల

కెపాసిటీ కలిగిన గోడౌన్లను నాబార్డు నిధులతో నిర్మించాము. అవి ఆల్మోస్ట్ కంప్లీట్ అయ్యాయి. రాబోయే రెండు, మూడు నెలల్లో ప్రారంభోత్సవం కూడా జరుపుకుంటాము. ప్రతి మండల కేంద్రంలో ఒక గోడౌన్ వస్తుంది. గతంలో ఆ విధంగా లేదు. అప్పుడున్నటువంటి పెద్దలు ఏమి చేశారో తెలియదు. ఎక్కడో ఒక చోట మిస్ కావచ్చు కాని ప్రతి మండల హెడ్‌క్వార్టర్‌లో, రైతులకు అందుబాటులో ఉండే విధంగా గోడౌన్స్ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, హార్టికల్చర్, మైక్రో ఇరిగేషన్, పాలి హౌస్, ఫార్మ్ మెకనైజేషన్ విషయాలకు సంబంధించి ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్‌లో నిధులు ప్రొవైడ్ చేసి రైతులకివ్వడం జరుగుతుంది. ఈ మధ్య వ్యవసాయ శాఖామంత్రి గారితో మాట్లాడడం జరిగింది. దళిత, గిరిజన రైతులకు, మైక్రో ఇరిగేషన్, ఫార్మ్ మెకనైజేషన్‌లో, ట్రాక్టర్ల కొనుగోళ్లు, పాలీ హౌస్ విషయాలకు సంబంధించి 95 శాతం సబ్సిడీ ఇవ్వండి, 5 శాతం ఎస్.సి కార్పొరేషన్ నుండి, టీఎస్‌పి నుండి ఇస్తామని చెప్పాము. దళిత గిరిజనులకు వంద శాతం సబ్సిడీతో ఇవన్నీ ప్రభుత్వం ఇవ్వబోతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రతి వస్తువులో కల్తీ అని మనం పేపర్‌లలో చూస్తుంటాము. పోలీస్ శాఖ, పౌరసరఫరాల శాఖ, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి శానిటరీ వింగ్ వాళ్లు కల్తీని అరికట్టడానికి పనిచేస్తున్నారు. ఈ విషవలయం నుండి బయట పడాలండే గవర్నమెంట్ ఇంటర్వెన్షన్ కూడా అవసరమని, హార్టికల్చర్ కార్పొరేషన్‌ని ఏర్పాటు చేశాము. ప్రభుత్వ ఆధ్వర్యంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మెదక్ జిల్లాలో ప్రారంభించబోతున్నాము. తద్వారా చాలా వరకూ ఈ కల్తీని తగ్గించడానికి ఆస్కారం ఉంటుంది. వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాలు, సంక్షేమం వీటితోబాటు పరిశ్రమలు కూడా చాలా ముఖ్యమైనవి. టీఎస్‌ఐపాస్ అని అద్భుతంగా ఒక పాలసీని ప్రారంభించాము. అది దేశంలోనే బెస్ట్ కాకుండా, ప్రపంచంలోనే గొప్పదిగా ఉందని నేను గర్వంగా చెబుతున్నాను. ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి విధంగా ప్రారంభించాము. నేను చైనా వెళ్లినప్పుడు చైనాలో, సింగపూర్ వెళ్లినప్పుడు సింగపూర్‌లో ఆ విధంగా దీని గురించి ఇతర దేశాల వారు కూడా ప్రశంసించారు. వరల్డ్‌లోనే బెస్ట్ పాలసీని తీసుకొచ్చాము. టీఎస్‌ఐపాస్ గురించి ఏదైతే చెప్పామో, అదే నిబద్ధతతో within 15 days, వందకు పైచిలుకు పరిశ్రమలకు అనుమతులివ్వడం జరిగింది. రూ. 33,000 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడం జరిగింది. మైక్రో మ్యాక్స్, సెల్‌కాన్ లాంటి సంస్థలు ప్రొడక్షన్‌లోకి వస్తున్నాయి. రేపో, మాపో వాళ్లు నన్ను వచ్చి ఇనాగరేట్ చేయమని అడుగుతారు. వరంగల్ పట్టణంలో ఇండస్ట్రీస్ ఇనాగరేషన్ గురించి అడిగారు. పరిశ్రమలు నెలకొల్పడమే కాదు, అవి పురోగతి సాధించి ప్రారంభోత్సవాలకు కూడా వెళ్తున్నాయి. ఇది ఒక మంచి పరిణామం. ఇవన్నీ మనకు వచ్చే ఆస్కారం ఉంది. గీతారెడ్డి గారు అప్పుడు మినిస్టర్ గా ఉన్నప్పుడు జహీరాబాద్‌లో నిమ్స్ సంస్థ వచ్చింది. దానికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనల్ క్లియరెన్స్ ఇచ్చింది. దానిని పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అది మనకు గర్వకారణమని తెలియజేస్తున్నాను. వరంగల్ టౌన్ పక్కన కొన్ని వేల ఎకరాలలో, సూరత్‌ను మించిపోయే విధంగా, తమిళనాడులోని తిర్‌పూర్‌ను మించి పోయే విధంగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కాబోతుంది. సూరత్‌లో ఒక రకమైన మెటీరియల్, తిర్‌పూర్‌లో ఒకరకమైన హౌసరీ మెటీరియల్, సోలాపూర్‌లో ఒకరకమైన మెటీరియల్ ఉంటుంది. వాటిని మించే విధంగా వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటవుతుంది. వరంగల్‌లో అద్భుతమైన రైల్వే జంక్షన్ ఉంది. అక్కడ తయారయ్యే వస్తువులు దేశంలోని ఏ ప్రాంతానికైనా పంపించే విధంగా మనకు వెసులుబాటు ఉంది. తిర్‌పూర్, సూరత్, షోలాపూర్ వంటి మూడింటి సమాహారం అంటే ఈ మూడు రకాల వస్తువులు ఇక్కడ తయారయ్యే విధంగా టెక్స్‌టైల్ పార్కును వరంగల్‌లో ఏర్పాటు చేస్తున్నాము. సూరత్‌లో ఉన్నటువంటి మన తెలంగాణ బిడ్డలైన రెండున్నర లక్షల మంది చేనేత కార్మికులలో ముఖ్యమైన వారిని ఇరవై మందిని పిలిచి కూర్చోబెట్టి, భోజనం పెట్టి నా ఇంట్లో మాట్లాడడం జరిగింది. మీరు ఈ టెక్స్‌టైల్ పార్క్‌ను ప్రారంభిస్తే చాలా బాగుంటుంది అని అన్నారు. బ్లెసింగ్ ఇన్ డిస్‌గైస్ లాగ మేము బతకడానికి సూరత్ వెళ్లినా మన వాళ్లు మంచి పనితనం నేర్చుకున్నారు, స్కిల్ వచ్చింది అక్కడ పనిచేయడం వల్ల అని చెప్పారు. మీరు ఇక్కడ టెక్స్‌టైల్ పార్కును ప్రారంభిస్తే అక్కడ నుండి రెండున్నల లక్షల మంది కార్మికులు వెనక్కి వస్తామని చెప్పారు. పెద్దఎత్తున వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కును తెస్తున్నాము.

అధ్యక్షా, ఫార్మాసిటీని కూడా మనం అనౌన్స్ చేయడం జరిగింది. భారతదేశంలో ఉపయోగిస్తున్న అన్ని మందులు, డ్రగ్స్‌కి సంబంధించి ముప్పై మూడు శాతం హైదరాబాదులోనే తయారవుతాయి. ఇది చాలా పెద్ద మార్కెట్. ఈ ఫ్యాక్టరీస్ అన్నీ హైదరాబాద్ చుట్టూ విస్తరించి ఉన్నాయి. పటాన్ చెరువు మొత్తం కాలుష్యమయం అయ్యింది, కాలుష్యం గురించి చౌటుప్పల్ మండలంలో ఆందోళనలు జరుగుతున్నాయి. అనేక ప్రాంతాలలో పొల్యూషన్ బారిన పడుతున్నాయని భయంకరమైన వార్తలు వస్తున్నాయి. పరిశ్రమలు

విడుదల చేసే వ్యర్థాలను నిరోధించడానికి, మన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో, మనమే ట్రీట్ చేసుకొని, జీరో లిక్విడ్ బేస్డ్‌కి తీసుకొచ్చే విధంగా ఆలోచన చేసి, మొత్తం ఫార్మా ఇండస్ట్రీ ఒకచోట ఉంటే నియంత్రణ ఉంటుందని భావించి ఫార్మాసిటీకి శ్రీకారం చుట్టడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ ఫార్మా కంపెనీలు 6160 ఎకరాలు మాకు కావాలి, మాకు కేటాయించడని అప్లికేషన్స్ పెట్టుకున్నారు. అది తెలంగాణ ప్రభుత్వ టీఎస్ఐపాస్‌కు నిదర్శనమని మనవిచేస్తున్నాను. ఐటి సెక్టార్‌కి సంబంధించి, బెంగుళూరు తరువాత మనమే ఉన్నాము. టీ హబ్ ప్రారంభించాము. దానిని రతన్ టాటా గారు ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ అయిన సత్య నాదెళ్లగారు ప్రశంసించారు, గూగూల్ నుండి సుందర్ పిచ్చయ్య గారు ప్రశంసించారు, ఇంకా చాలా మంది ప్రశంసించారు, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రశంసించింది. 2015-16 లో ఐటి ఎక్స్‌పోర్ట్స్‌కి సంబంధించి దేశంలో మనం నంబర్ వన్‌గా నిలిచాము. 16 శాతం గ్రోత్ రేట్‌ను సాధించాము. అంకెల రూపంలో బెంగుళూరు సెకెండ్ ఉంటుంది. గూగూల్ సంస్థ పెద్ద క్యాంపస్ అమెరికాలో ఉంది. సెకెండ్ లార్జెస్ట్ క్యాంపస్ హైదరబాదులో కడతామని ఎంఒయు చేసుకోవడం జరిగింది.

1.10 మ. అమేజాన్ సంస్థ రెండవ కేంద్ర కార్యాలయంగా హైదరాబాదులో ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాగ్నిజంట్ అనే సంస్థ వారు కూడా హైదరాబాదులో రెండవ కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏరోస్పేస్‌లో మనం బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం. ఎయిర్ బస్సు, బోయింగ్‌కు సంబంధించి రెండు కంపెనీలు ఏర్పాటు చేయడానికి టాటా వారు ముందుకొచ్చారు. మహీంద్ర సంస్థ వారు కూడా హైదరాబాదులో వారి సంస్థను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటీవలే ఐ.టి శాఖ మంత్రిగారు వెళ్లి వారిని కన్విన్స్ చేశారు. ఏరోస్పేస్‌లో కూడా హైదరాబాదు నగరం ముందుకు వెళుతున్నది. మన మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాంగారి కాంట్రిబ్యూషన్‌వల్ల మన హైదరాబాదు నగరానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ప్రపంచంలో ఎక్కడ ఏ రాకెట్ లాంచ్ అయినా హైదరాబాదులో తయారైన విభాగాలు దాదాపు 35% of components are being manufactured in Hyderabad. I am proud to say this. ఆ రంగానికి కూడా ప్రభుత్వం చేయూతనిస్తున్నది.

శాంతిభద్రతలకు సంబంధించి క్రైం రేటు గతంకంటే ఇప్పుడు దాదాపుగా 14 శాతం తగ్గింది. జనవరిలో 30%, ఫిబ్రవరిలో 31% తగ్గింది. దీనికంతటికీ కారణం జంటనగరాలలో పోలీసులు చేసిన వ్యూహం ఫలించింది, ఇంకా చేయాల్సిన అవసరమున్నది. హైదరాబాదు, సైబరాబాదు పోలీసు కమీషనర్‌లను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గతంలో మాదిరిగా ఇప్పుడు పోలీసులు మామూళ్లు వసూలు చేయడం లేదు. పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ పరిశుభ్రంగా ఉన్నది. ఎవరైనా పనిమీద పోలీస్ స్టేషన్‌కి వెళితే అక్కడ పోలీసులు వారితో గౌరవంగా మాట్లాడుతున్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించి all through the journey of Andhra Pradesh ఆర్.టి.సి అసలు ఉంటుందా లేదంటే ప్రైవేట్‌పరం చేస్తారా అనే అనుమానాలుండేవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను చాలామంది ముఖ్యమంత్రులు పరిపాలించారు. అనేక మంది చాలా పెద్ద పెద్ద మాటలు చెప్పారు. ఆ సంస్థకు సంబంధించి ప్రత్యేకంగా పనులు జరగలేదు. నేను రవాణాశాఖ మంత్రిగా పనిచేశాను. కాబట్టి దాంట్లో ఉన్న కిటుకు నాకు తెలుసు. ఒక్క హైదరాబాదు నగరంలోనే 3,800 బస్సులను ఆర్.టి.సి నడుపుతున్నది. ఒక్క హైదరాబాదు సిటీ నుంచి వచ్చే నష్టమే దాదాపు రూ. 218 కోట్లు. ఆ నష్టాన్ని ప్రపంచవ్యాప్తంగా మెట్రోపాలిటన్ సంస్థలకు అప్పగించారు. అభివృద్ధి చెందిన దేశాలలో మునిసిపల్ కార్పోరేషన్‌లకు అప్పగించారు. మన భారతదేశంలో కూడా ముంబై సిటీ ఆర్.టి.సి బస్సులు మొత్తం ముంబై నగరపాలక సంస్థ నిర్వహిస్తున్నది. ఎందుకంటే వారికి ఇంకా ఇతర బాధ్యతలు అప్పగించారు కాబట్టి లాస్‌ను సబ్సిడైజ్ చేస్తారు. లాస్ సబ్సిడైజ్ గురించి ఏ ప్రభుత్వం ఆలోచించలేదు. అసలు ఆర్.టి.సిని ప్రైవేట్‌పరం చేస్తారేమోననే ఆందోళనలో కార్మికులు ఉండేవారు. మేం ఆర్.టి.సికి సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి అర్బన్‌బాడీ నుంచి లాస్ సబ్సిడైజ్ చేశాం. రూ.700 కోట్లు ప్రత్యేకంగా ప్రొవైడ్ చేశాం కాబట్టి ఆర్.టి.సి పటిష్టంగా నిలబడగలిగింది. ఇది పేదలకుండే ఏకైక రవాణా సదుపాయం కాబట్టి ఇంకా పటిష్టపరచి తప్పకుండా ఆర్.టి.సిని లాభాల్లోకి తీసుకొచ్చి సంస్థను కాపాడుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దళితులకు మూడెకరాల భూపంపిణీ పథకం గురించి కొందరు సభ్యులు చాలా చిత్ర విచిత్రంగా మాట్లాడారు. గత సభలోనే నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇది ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల ప్రోగ్రామో కాదు. నేను మళ్లీ చెబుతున్నాను. గతంలో పరిపాలించిన ఏ ప్రభుత్వాలైనా ఆనాటి సమైక్య రాష్ట్రంలో చేసిన ల్యాండ్ అసైన్‌మెంట్ వందకు వంద శాతం అశాస్త్రీయంగా ఉన్నది. ఒక గ్రామంలో 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే 130 మందికి పట్టాలిచ్చారు. పది గుంటలు, 20 గుంటలకు కూడా సర్టిఫికేట్‌లు ఇచ్చారు. కానీ అవి ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి.

అసలు అసైన్‌మెంటు ఇచ్చే పర్పస్ దేనికంటే ఆ కుటుంబానికి ఆ యూనిట్ ఒక ఎకనామిక్ యాక్టివిటీ కావాలి. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో పంటలు పండించుకొని స్వావలంభన సాధించాలన్నది దాని ఉద్దేశం. గత ప్రభుత్వాలు పది గుంటలు, ఇరవై గుంటలు భూమినిచ్చి దానిని పర్యవేక్షించకుండా వదిలేయడమే కాకుండా అశాస్త్రీయంగా గతంలో అసైన్‌మెంట్లు ఇచ్చారు. అటువంటి వాటిని సరిచేయాలని ఈ మధ్యనే సిసిఎల్ గారికి ఆదేశాలిచ్చాం, వారు చూస్తున్నారు. కమతాల ఏకీకరణ ఎప్పుడో నిజాం కాలంలో చేశారు, మన తెలంగాణలో బందోబస్తు అంటారు. బందోబస్తు చేసిన తరువాత కాసరా వచ్చింది. అదంతా మన తెలంగాణ ప్రజలకు తెలుసు. సమైక్య పాలకులకు ఆ సోయి లేదు కాబట్టి ల్యాండ్ సెటిల్‌మెంట్ చేయలేదు. కేవలం నిజామాబాద్ జిల్లాలో ఉన్న భూములనే సర్వే చేశాం తప్ప కమతాల ఏకీకరణకు పూనుకోలేదు. అశాస్త్రీయంగా జరిగిన అసైన్‌మెంటును సరిచేయాలనే ప్రయత్నం ప్రభుత్వపరంగా జరుగుతున్నది.

అంతే కాకుండా దళితులకు మూడెకరాల భూ పంపిణీ గురించి నేను చెప్పిందేమిటంటే ఇతర దేశాలలో గానీ ఇతర రాష్ట్రాలలో గానీ ఇతర పట్టణాలలో గాని నివశిస్తూ గ్రామాలలో భూమి కలిగి ఉంటే అలాంటి వారు వారి భూమిని అమ్మడానికి ముందుకొస్తే ప్రభుత్వం తరపున ఎస్.సి కార్పోరేషన్ ద్వారా కొనుగోలుచేసి దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు 2,503 కుటుంబాలకు 6,298 ఎకరాల భూమిని ఇతరుల నుంచి కొనుగోలుచేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరంగా బ్రహ్మాండంగా ముందుకు కొనసాగుతూనే ఉంటుంది. మేం హామీ ఇచ్చిన ప్రకారంగా కేవలం భూమినిచ్చి వదిలేయడం కాకుండా ఒక సంవత్సరం పెట్టుబడి, నీటిపారుదల సౌకర్యం కల్పిస్తాం. ఈ మధ్య మెదక్ జిల్లాలో ఆ జిల్లా మంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వమిచ్చిన భూములలో వారు పంటలు పండించుకొని ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారన్నది మీడియా కూడా రిపోర్ట్‌చేసింది. ఇదొక మంచి కార్యక్రమం, దయచేసి దీని గురించి విమర్శలు చేయకండి. మీ, మీ నియోజకవర్గాలలో ఎవరైనా భూములిచ్చేవారు ఉంటే వారిని ఎంకరేజ్ చేసి మా దగ్గరికి తీసుకొస్తే Government is ready to purchase any amount of land.

గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పిన విధంగా వైద్య విధానంలో కొన్ని లోపాలున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో బెడ్లు బాగుండవు, ఎక్విప్‌మెంటు బాగుండదు. బెడ్‌షీట్లు బాగుండవు. సిలైన్ ఎక్కించే స్టాండ్లు తుప్పుపట్టి ఉంటాయి. ఇది కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మాకు సంక్రమించిన మహత్తర వారసత్వం. దీని గురించి ఈ మధ్యనే సమీక్షచేశాం. గౌరవ ఆరోగ్యశాఖ మంత్రిగారు మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో ప్రభుత్వ వైద్య విధానం బ్రహ్మాండంగా ఉన్నదంటే మన ఉన్నతాధికారుల బృందం వెళ్లారు. పక్కన ఉండే శ్రీలంకకు కూడా వెళ్లారు. మన ఆరోగ్యశాఖ మంత్రిగారు స్వయాన డాక్టర్ కాబట్టి ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులను standardization, stabilization చేయదల్చుకున్నాం. సంబంధిత శాఖకు గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం ఎక్కువ నిధులు కేటాయించమని నేను ఆర్థికశాఖ మంత్రిగారిని కోరాను. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఆ అంశాలు సభ ముందుకొస్తాయి. రాబోయే మూడు, నాలుగు నెలలో ఏ ప్రభుత్వాస్పత్రికి వెళ్లినా శుభ్రంగా ఉంటాయని సగర్వంగా తెలియజేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులందరు తమ తమ నియోజకవర్గాలలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

డాక్టర్ పోస్టులకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న మొత్తం ఖాళీలను వంద శాతం భర్తీ చేస్తాం. దీని గురించి పద్దుల మీద చర్చ వచ్చినప్పుడు చర్చించండి, మంత్రిగారు సమాధానం చెబుతారు. గ్రామీణ ప్రాంతాలలో, పీహెచ్‌సీలలో మారుమూల ప్రాంతాలలో డాక్టర్లు పనిచేయడం లేదు. కాబట్టి వారికి అదనంగా రూ. 50,000/- అలవెన్స్ ఇచ్చి పక్కన ఉండే అర్బన్ ప్రాంతంలో సౌకర్యం కల్పించమని చెప్పాం. 108లు కూడా సుమారు 145 వాహనాలు అదనంగా ఏర్పాటు చేశాం. బడ్జెట్‌లో పూర్తి వివరాలు వస్తాయి. వైద్య శాఖలో ఉన్న డాక్టర్ల పోస్టులు, పారామెడికల్ పోస్టులు వెంటనే భర్తీ చేస్తామని నేను సభకు హామీ ఇస్తున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంటు, ఉద్యోగ నియామకాల గురించి చర్చ జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించి ఒక హద్దు, పద్దు లేకుండా ఉన్నది.

**1.20 మ.** దీని లెక్కలు కాలేజీలు సమర్పిస్తాయి. దానిని ఇన్‌స్పెక్ట్ చేసేవారు లేరు. అవి నిజమైనవా లేదా బోగస్‌వా అనేవి తెలవదు. అటెండెన్స్ అక్కడ ఉన్నదా లేదా అనేది తెలియదు. ఈ రస్నవ్‌లో ఇచ్చుకుంటుపోతున్నారు. మేము టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక JNTU కి అధికారం ఇచ్చాం. ఇది ఎందుకు జరిగిందనగా, నేను నాస్కమ్ మీటింగ్‌కి పోయిన సందర్భంలో వాళ్లు చాలా అవమానకరంగా మాట్లాడారు. నాకు చాలా బాధేసింది. నేను అక్కడ నుంచి తరువాత రివ్యూ చేసి ఆదేశాలు ఇచ్చాను. ఇప్పుడు దాదాపు **390** బోగస్ సంస్థలు బయట పడ్డాయి. ఒకే ప్రొఫెసర్ **11** ఇంజనీరింగ్ కాలేజీల్లో పాఠాలు చెప్పినట్లు రికార్డులు ఉంటాయి. హైదరాబాద్‌లో

అయితే ఒక గంట సేపు ఒకచోట మరోగంట వేరొక కాలేజీలో చెప్పారని అనుకోవచ్చు. కానీ, హైదరాబాద్ లో మరియు ఆదిలాబాద్‌లోనే అదే ప్రొఫెసర్ ఉంటారు. అవన్నీ ట్రేస్ చేసి చెప్పిన తరువాత కొద్ది సంస్కరణ చేశాము. కాలేజీల్లో ఉండే విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ కావాలని అడిగితే ఏ కోర్సులు చదివేవారికి ఆయా కోర్సులకు సంబంధించిన పరిశ్రమల్లో అప్రెంటిషిప్ చేయించమని యిండస్ట్రియల్, ఐటి మినిస్టర్ గారికి చెప్పాము. ఆ దిశగా వారు చర్యలు తీసుకున్నారు. కరికులమ్ కూడా మార్పు చేస్తున్నారు. అప్రెంటిషిప్ చేసే విద్యార్థుల యాజమాన్యాలకు నచ్చినట్లైతే అక్కడికక్కడే జాబ్ దొరికే అవకాశం ఉంటుంది. నిష్ణాతులైన ఇంజనీరింగ్ విద్యార్థులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. మరొక విషయాన్ని కూడా గౌరవ సభ్యుల ముందు పెట్టాలిన అవసరం ఉన్నది. Because there is an historic need. మనందరం కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉన్నది. నేను గతంలో కూడా చెప్పాను. In the course of formation of Telangana State Telangana needs to reinvent itself and Telangana needs to re-orient itself in the context of the State of Telangana కొత్తగా రాష్ట్రం ఏర్పడ్డ ఈ సందర్భంలో సమగ్రంగా తెలంగాణను కొత్తగా రిఇన్‌వెంట్ చేసుకోవాలి. తెలంగాణ కొత్త ఓరియంటేషన్‌ను తెచ్చుకోవాలి. తెలంగాణ కాంటెక్స్ట్‌ని తెచ్చుకోవాలి. అనేక రంగాల్లో తెలంగాణ తనను తాను ఆవిష్కరించుకోవాల్సిన అవసరం ఉన్నది.

మన దగ్గర 190 బిఈడి, 285 డిఈడి కళాశాలు మొత్తంగా 477 బిఈడి, డిఈడి కళాశాలు ఉన్నాయి. ఇవి ఎందుకు ఇచ్చారో, ఏ పుణ్యాత్ములు ఇచ్చారనే విషయం తెలియదు. కాలేజీల నుంచి వచ్చే వారు టీచర్‌లు కావలసి ఉంటుంది. ఈ కాలేజీలు ప్రతి సంవత్సరం సృష్టించే టీచర్స్ సంఖ్య 40వేల పైచిలుకే. 40 వేల ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలు ఇస్తారా, ఇది సాధ్యమయ్యే పనేనా, ఏ ప్రభుత్వమైన చేయగల్గుతుందా, వీరిని ఎందుకు మనం ప్రొడ్యూస్ చేస్తున్నట్లు? ఇంజనీరింగ్ కళాశాలది కూడా ఇదే పరిస్థితి. ఈ ఫీజు రియింబర్స్‌మెంట్ వల్ల పుంఖానుపుంకాలుగా పుట్టగొడుగుల్లాగా ఇంజనీరింగ్ కళాశాలలు పుట్టుకొచ్చాయి. ఒక్కో సంవత్సరంలో 60వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులను ప్రొడ్యూస్ చేస్తే వీరంతా ఎక్కడికి పోవాలి. ఇది అవమానంగా అనిపిస్తుంది. కొంతమంది హోమ్‌గార్డుల లాగా పనిచేస్తున్నారు. పోలీసు కానిస్టేబుల్ పరీక్షలు వ్రాస్తున్నారు. ఏ చిన్న ఉద్యోగం వచ్చిన చేస్తున్నారు. కొంతమంది గ్రామీణ ప్రాంతంలో ఉండే పేద పిల్లలు ఉపాధి హామి కూలీలుగా పనిచేస్తున్నారు. ఇది ఒక రాష్ట్రం అవలంభించే మంచి విధానమేనా? మన అవసరం మేరకు సృష్టించాలా? అవసరానికన్నా అధికంగా సృష్టించి ఆ యువకుల్లో ఆశలు రేకెత్తించి, వాళ్లు డిఎస్సీలు పెట్టమని ధర్నాలు చేసి ప్రభుత్వాలు పెట్టలేక, ఎందుకు ఉండాలీ దుస్థితి. బడ్జెట్ సందర్భంగా ఈ విషయంలో విధానపరమైన ఆలోచన చేయాలని సభ్యులను కోరుతున్నాను. ఇటువంటి తప్పుడు సిస్టమ్‌ని నుంచి మన రాష్ట్రం బయటపడాలి. మన రాష్ట్రం అనుకున్న విధంగా ముందుకు వెళ్లాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ పెరగడానికి మనం ఏమి చేయాలి. స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్‌లను ఎన్ని పెట్టుకోవాలి. ఏ రంగంలో మనం ఎంతమందిని సృష్టించాలి. ఇప్పుడున్న పాలిటెక్నిక్ కళాశాలలు సరిపోతాయా మరికొన్నింటిని పెట్టుకుందామా మొదలైన అంశాలపై సమగ్రమైన చర్చను తీసుకురావాలని విద్యాశాఖ మంత్రి గారిని కోరుతున్నాను. తమరు కూడా దయచేసి రెండు గంటలపాటు సమయం కేటాయిస్తే క్వాలిటేటివ్ చర్చ జరిగితే మనందరం కలిసి ఒక మంచి ఆలోచనకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇంత అరాచకంగా సంస్థల కోసం సంస్థలు పెట్టి విద్యార్థుల్లో ఆశలు రేకెత్తించి వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వలేక సఫకేట్ అవుతాము. ఏ స్పీచ్‌లో కానీ, ఎన్నికల మేనిఫెస్టోలో కాని ఎక్కడా కానీ ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పలేదు. ఇది సాధ్యమా. టీఆర్ఎస్ ఈవిధంగా అన్నట్లుగా ఎక్కడైన చూపిస్తారా. తెలంగాణలోని కుటుంబాల సంఖ్య కోటి మూడు లక్షలు. ఇంతమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థోమత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందా? ఈరోజు మన రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 3 లక్షలు. బాధ్యత గల నాయకులుగా, శాసన సభ్యులుగా మనం మాట్లాడి బయట ఉన్న విద్యార్థుల్లో, యువకుల్లో ప్రభుత్వ ఉద్యోగమేరావాలి, ప్రభుత్వం ఇస్తలేదనే అభిప్రాయాన్ని కలిగిస్తే రేపు ఎవరు ప్రభుత్వంలో ఉన్న ఇది మంచిదా, ఎటువైపు తీసుకుపోతున్నాము, సమాజంలో ఎటువంటి ఆశలను రేకెత్తిస్తున్నాము. ఇంటికో ఉద్యోగం ఇస్తాం అనేది కూడా గంభీరమైన అంశం. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అక్కడ చెప్పింది. ఇక్కడ మేము ఎన్నడూ చెప్పలేదు. మా మానిఫెస్టోలో కూడా లేదు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్ష ఉద్యోగాలు వస్తాయని చెప్పాము. We are committed to that. ఇప్పటికే నిన్న ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా జవాబు చెప్పారు. 18వేల ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇచ్చాము దాంతోబాటుగా మరో 2వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. సింగరేణిలో 4500 ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ చేశాము. ఆ తదనంతరం నేడో, రేపో విద్యాశాఖ మంత్రి గారు మరో ప్రకటనను చేస్తాము. మరో పది వేల టీచర్ పోస్టులను రిక్రూట్

చేయబోతున్నాము. వెరసి ఈ సంవత్సరం 30-34వేల ఉద్యోగాలు అవుతాయి. దీని తదనంతరం ఆంధ్రప్రదేశ్‌కు మనకు ఉన్న ఈ పంపకాల వల్ల కమల్‌నాథన్ కమిటి ఉద్యోగాల పంపిణీని పూర్తి చేయలేదు. ఎలక్ట్రిసిటి బోర్డు విషయంలో ఇదే శాసనసభలో అక్కడ నుండి నేను మాట్లాడాను. అప్పుడ గౌరవ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేను అడిగినప్పుడు ఆనాటి మంత్రులు ఎలక్ట్రిసిటి బోర్డు రాష్ట్రపతి ఉత్తర్వుల పరిధిలో లేదని, దానిలో ఎవరైన రిక్రూట్ అవుతారని చెప్పారు. రాష్ట్రసచివాలయం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కింద లేదు, ఎపియస్ఆర్టీసి లేదు, సింగరేణి లేదు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్‌లు లేవని చెప్పారు. ఆనాడు మేము మొత్తుకున్నా ఆ సమైక్య పాలకులు పట్టించుకోలేదు. ఇబ్బడిముబ్బడిగా ప్రాంతీయ పక్షపాతం వహించారు. కాబట్టి విద్యుత్‌సంస్థలో ఏ రాష్ట్ర నేటివిటి ఉన్నవారిని అక్కడికి పోవాలని చెబుతున్నాము. దానిపై ఉద్యోగులు పోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ అధికారులు వివాదాలు సృష్టిస్తున్నారు. ఆ ఉద్యోగాల పంపిణి కావడం లేదు. చివరగా హైకోర్టుకు, సుప్రీమ్ కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టు ఆ మ్యాటర్‌ని రిమాండ్ చేసింది. మరల ఆ మ్యాటర్ హైకోర్టులో నిన్న సుప్రీం కోర్టు మాజి జడ్జి ఆధ్వర్యంలో మన హైకోర్టు సీజే గారు ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఇలా అక్కడక్కడ వివాదాలు ఉన్నాయి. తెలంగాణ వస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని చెప్పామో తప్పకుండా ఆ లక్ష ఉద్యోగాలను రెండు,మూడు సంవత్సరాల్లో భర్తీ చేస్తాము. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని చెబుతున్నాను. అందులో ఎవరికి కూడా ఎటువంటి సందేహం అవసరం లేదు. నిన్న చిన్నారెడ్డి గారు ఒక మాట చెప్పారు. జిహెచ్ఎమ్‌సి ఎన్నికలకు ముందేమో మేము ఆంధ్రా సెటిలర్లకు వ్యతిరేకమన్నట్లు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు అందరు నాయకులు కూడా మాట్లాడారు. వారికి శత్రువులమనే భావనను చిత్రీకరించే ప్రయత్నాలు కూడా జరిగాయి. ఎలక్షన్స్ అయ్యాయి. అందరు సుభిక్షంగా ఉన్నారు. అందరూ మమ్మల్ని సమర్థించారు. నిన్నటి రోజున చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ లక్షమంది ఆంధ్రవాళ్లు హైదరాబాద్, రంగారెడ్డి పరిసరాల్లో ఉన్నారు. వారందరిని వెనకకు పంపిస్తే మరో లక్ష ఉద్యోగాలు వస్తాయని అంటున్నారు. జిహెచ్ఎమ్‌సి ఎన్నికలకు ముందు ఒకమాట, ఇప్పుడొక మాటా?

1.30 మ. లక్షమంది ఆంధ్రవాళ్లు హైదరాబాదు, రంగారెడ్డిపరిసరాల్లో ఉన్నారు. వాళ్లందర్నీ పంపిస్తే ఇంకొక లక్ష ఉద్యోగాలు మన వాళ్లకు వస్తాయని నిన్న చిన్నారెడ్డిగారు అన్నారు. అంటే జిహెచ్ఎంసి ఎన్నికలకు ముందు ఒక మాట, తరువాత మాట ఒక మాట. ఇంత అన్యాయమా? అందుకే మీకు ఓట్లు వేయలేదు. ఈరోజు మేము భేద భావం లేకుండా ఉద్యమ సందర్భంలో చెప్పినట్లు వేరే ప్రాంతాల నుండి వచ్చి బ్రతుకుతున్న వారిని ఏమీ అనలేదు. 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ ఆవిర్భావ దినం రోజు కూడా నేను చెప్పింది ఒక్కటే. I still stick to it. పొట్ట కూటి కోసం వచ్చిన వారితో మాకు పంచాయతి లేదు. మా పొట్ట కొట్టడానికి వచ్చిన వారితోనే మా పంచాయతి అని చెప్పాను. పొట్ట కూటి కోసం వచ్చిన వారు ఆంధ్ర వారా లేక మహారాష్ట్ర వారా, కర్నాటక వారా, బెంగాలీలా, మరాఠీలా అనే బేదం మాకు లేదు. మాకు అందరూ సమానమే. ఈ విషయం చాలా సార్లు చెప్పాను. మరల కూడా చెబుతున్నాను.

(తెలుగు దేశం పార్టీ తరఫున రేవంత్ రెడ్డి గారి నుండి అంతరాయం)

తొందర పడకండి అది కూడా చెబుతాను. We are gentlemen and we will stick to it. అబద్దాలు చెప్పి మేము తప్పించుకోము. Don't get agitated Mr. Reddy!

అధ్యక్షా, వీళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా అందరూ కలిసి మాకు ఓట్లు వేశారు. ఎవరు సమ ధర్మం వహిస్తున్నారో ప్రజలకు అర్థమౌతుంది. ఇక్కడ వచ్చి బ్రతుకుతున్న వారికీ అర్థమైంది. ముంబై సిటీలో ఉన్న ప్రజలకు ఒక ప్రత్యేకత ఉంది. మేము ముంబైకర్స్ అని గర్వంగా చెప్పుకుంటారు. మరాఠీలో "అంచీ ముంబై" అని అంటారు. My appeal to all the Hyderabadis that we should be proud to be Hyderabadi. హైదరాబాద్ ఒక ప్రత్యేక కాస్మోపాలిటన్ సిటి. దీనికి ఒక ప్రత్యేక చరిత్ర, కల్చర్ ఉంది.

వైస్ చాన్సలర్‌ను అపాయింట్ చేయలేదని అన్నారు. వాస్తవంగా కావాలనే చేయలేదు. We have reason for that. We want to reinvent and reorient the entire Telangana. ప్రతి విషయంలో కూలంకుషంగా చర్చ జరగాలి. We are intentionally doing it. మాకు ఆలోచన కుదరకపోతే, అవసరమైతే 4నెలలు ఆలస్యంగానైనా చేస్తాము. కానీ, తప్పుడు నిర్ణయాలు మాత్రం తీసుకోము. తీసుకోదలచుకోలేదు. తెలంగాణకు ఇప్పుడిప్పుడే పునాది పడుతుంది. మాకు ఆ తెలివి ఉంది.

గతంలో ఈ ప్రభుత్వ హయాంలో నియమించిన వైస్ ఛాన్సలర్‌లను ప్రస్తుత విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డిగారు విద్యాశాఖా మంత్రిగా ఉన్నప్పుడు వారిని విచారించారు. ఆ వైస్ ఛాన్సలర్‌లు ఒక్కొక్క ఆయన రిటైర్‌మెంట్‌కు ముందు 3,4 వందల ఉద్యోగాలకు కరప్ట్ చేసి డబ్బులు తీసుకుని అపాయింట్ చేసి

వెళ్లిపోయారు. అటువంటి వారిని కాంగ్రెస్ ప్రభుత్వం వైస్ చాన్సలర్‌లుగా నియమించారు. కానీ, మేము ఆ విధంగా చేయదలచుకోలేదు. మన యూనివర్సిటీలు ఏ పరిస్థితిలో ఉన్నాయనే విషయాన్ని అర్థం చేసుకున్నాము. ఊరుకొక యూనివర్సిటీని పెట్టారు. కానీ, వాటికి డబ్బులు ఇవ్వడం లేదు. ఒక డబ్బా యూనివర్సిటీలను పెట్టారు. అందులో ఒక ఫ్యాకల్టీ లేరు. వాటన్నింటినీ పటిష్ఠం చేయాలి. వాటిని తీసేస్తే మేము పెట్టాము వీరు తేసేసారని రాజకీయం చేస్తారు. నియామకాలు చేసే ముందు యుజిసి ఏమున్నది, మనం ఎంత డబ్బులు ఇవ్వాలి, ఏ విధంగా పటిష్ఠం చేయాని, ఎలాంటి వైస్ ఛాన్సలర్లు రావాలి అనే విషయమై దీర్ఘంగా ఆలోచించాలి.

ఈ మధ్యనే విద్యాశాఖా మంత్రి గారు ఒక నిర్ణయం తీసుకుని సర్చ్ కమిటీని కూడా అపాయింట్ చేశారు. Search Committee has been constituted and the search is going on. గతంలో Vice Chancellor will be appointed by the Governor అని అన్నారు. గవర్నరు గారికి చెప్పి ఆ యాక్ట్‌ను మార్చాము. వైస్ ఛాన్సలర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించాలి. ఈ మధ్య మన హైకోర్ట్ చీఫ్ జస్టిస్‌ని అడిగాను. యూనివర్సిటీలు అనేవి విద్యకు సంబంధించి ఉండాలి. అరాచకాలు జరగడానికి లేదు. ఒకప్పుడు పింగళి జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా ఉస్మానియా యూనివర్సిటీ గౌరవాన్ని పెంచారో ఆ స్థాయిలో జరగాలని మన రాష్ట్ర ప్రధాన హైకోర్ట్ న్యాయమూర్తి ఇంటికి వెళ్లి తమరు ఎవరైనా జడ్జిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఉండడానికి కేటాయిస్తారా అని వారిని అడిగాను. అందుకోసమే మేము జాప్యం చేశాము తప్ప ఇతంత్రా కారణాలు కావు. ఆయా యూనివర్సిటీలన్నీ మరల అద్భుతమైనవిగా తయారు కావాలి. We should show a healthy face to the world. ఒకప్పుడు లండన్ లేదా ఇండియాలో ప్రాక్టీస్ చేసిన డాక్టర్ అయినా సరే M.B.B.S. (OSM.) అని బ్రాకెట్‌లో పెట్టేవారు. గీతా రెడ్డి గారు కూడా డాక్టర్ కాబట్టి వారికి కూడా ఈ విషయం బాగా తెలుసు. క్రమంగా ఈ పద్ధతి పోయింది. అది మరల పునరుద్ధరించబడాలి. అద్భుతమైన నిప్పు రవ్వల్లాంటి వైస్ ఛాన్సలర్‌లు రావాలి, ప్రముఖులు వైస్ ఛాన్సలర్‌లుగా ఉండాలి, అక్కడ అరాచక వ్యవస్థ తీసేయాలి, మంచి పద్ధతులు జరగాలి అని ఆలోచిస్తున్నాము. రోహిత్, వేముల గురించి మాకు కూడా సానుభూతి ఉంది. కానీ, దానిని మేము ఒక సమస్యగా చేయదలచుకోలేదు. కారణాలు తెలుసుకున్నాము. తగిన స్టెప్స్ తీసుకున్నాము. ఖండించినాము. అటువంటి దురదృష్టకరమైన సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి. డిల్లీలో జరిగినా, ఇక్కడ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగినా ఇది ఒక దురదృష్టకరం. I had condemned it. ఫిలాసఫీలు, సిద్ధాంతాలు జరగే యూనివర్సిటీలో లేని జగడాలను సృష్టించి E-Festival and Kiss Festival అని అంటున్నారు. భారత దేశంలో ఈ విధమైనవి ఒప్పుకుంటారా. వీటిని చిత్ర విచిత్రమైన సంస్థలుగా తయారు చేశారు. ఆ పరిస్థితి పోవాలంటే ఆయా వైస్ ఛాన్సలర్లు పటిష్టమైన వారు రావాలని మేము డిలే చేశాము. I hope that the Search Committee will very soon submit its report. రిపోర్ట్ వచ్చిన తరువాత తప్పకుండా అపాయింట్ చేస్తాము. యూనివర్సిటీలకు పూర్వ వైభవం తేవడానికి గ్రాంట్స్ లేవంటున్నారు. ఎంత మేర గ్రాంట్లు పెంచాల్సిన అవసరం ఉందో విసిలతో విద్యా శాఖా మంత్రి గారు కాన్ఫరెన్స్ పెట్టి మాట్లాడి అవి కూడా ఇస్తాము. ఇంతకు ముందు చెప్పిన సన్న బియ్యం కాలేజి హాస్టళ్లకే కాకుండా యూనివర్సిటీ హాస్టళ్లకు కూడా వర్తింప చేస్తాము.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి జరిగినది ఏమిటో గత శాసన సభలోనూ చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ విషయమై మొత్తానికి మొత్తం కుంభకోణం జరగలేదు. కొందరు జెన్యూన్ బెనిఫిషరీస్ కూడా ఉన్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. మేము కలుగ జేసుకోకుండా జిల్లా కలెక్టర్లకు అప్పగించి, రెవెన్యూ అధికారుల టీమ్స్‌ను నియమించి ఎంక్వయిరీ చేయమని చెప్పాము. 57వేల మంది లబ్దిదారులకు 245కోట్ల రూపాయల బిల్లులు ఇప్పటికే చెల్లించాము. గవర్నమెంట్ ఈ మధ్యనే కలెక్టర్లు ఏ విధంగా క్లియర్ చేసి పంపిస్తారో అదే విధంగా ఆలస్యం చేయకుండా బిల్లులను క్లియర్ చేయమని మరో 200కోట్ల రూపాయలు హౌసింగ్ సెక్రెటరీకి గారు రిలీజ్ చేశాము. రాజ శేఖర రెడ్డి గారు, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి గార్ల హయాంలో ఇందిరమ్మ ఇళ్ల క్రింద మొత్తం 4లక్షల 49వేల ఇళ్లను శాంక్షన్ చేశాము. ఇందులో 67,271 ఇళ్లు ఇంకా ప్రారంభించలేదు వాటిని మాత్రం రద్దు చేయమని చెప్పాము. ఎందుకంటే వారు పేదవారు కాబట్టి, వారికి డబుల్ బెడ్ రూం ఇల్లు వచ్చే అవకాశం వస్తుంది. మిగిలిన వాటిలో 57వేల మందికి ఇప్పటికే డబ్బులు ఇచ్చాము. మిగిలిన వారికి కూడా తక్కువ కాలంలోనే డబ్బులు ఇచ్చి ఆ ఇళ్లను కూడా పూర్తి చేయిస్తాము. ఎందుకంటే లెగసీలో వచ్చింది కాబట్టి, ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం అని లేకుండా గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత మా ప్రభుత్వం పై ఉంటుంది. తప్పకుండా చేస్తాము. జంట నగరాల్లో గాని, రంగారెడ్డి జిల్లాలో గాని రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహ కల్ప అనే ఇళ్లకు

సంబంధించి నేనే ఈ మధ్య సమీక్షించడం జరిగింది. దాని వెనుక ఇంకొక బాధ కూడా ఉంది. ఆ ఇళ్ల లబ్ధిదారులకు కేటాయించాలనేది ఒకటి, అవి కట్టడానికి ప్రభుత్వం తెచ్చిన అప్పులకు సంబంధించి వడ్డీ కూడా కట్టాల్సిన పరిస్థితి ప్రభుత్వంపై పడుతోంది. ఛీఫ్ సెక్రెటరీ గారిని కూడా పిలిపించి మాట్లాడినప్పుడు

1.40 మ. అధ్యక్షా, చాలా మంది ఉద్యోగస్థులు ముందుకు వచ్చారు.డబ్బు పెట్టిన లబ్ధిదారులు ముందుకు వచ్చారు. హైదరాబాదు కూకట్‌పల్లి ప్రాంతంలో ఎవరైతే డబ్బు కట్టిన లబ్ధిదారులున్నారో వారికే కేటాయించమని చెప్పాము. అది పూర్తి అవుతుంది. మిగిలినవి ఎవైతే ఉన్నాయో, టేకర్స్ లేని దగ్గర మన టి.ఎన్.జీ.ఓలను, అధికారులను, హోమ్‌గార్డ్స్, పోలీస్ కానిస్టేబుల్స్, మున్సిపల్ ఉద్యోగులు, ఎవరెవరు వాటిని తీసుకోడానికి ఆసక్తిగా ఉన్నారో, వారికి అలాట్ చేయమని కూడా చెప్పడం జరిగింది. లాభాలు ఆశించ వద్దని తెలిపాము. అవి త్వరలోనే అలాట్ అవుతాయని సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. అప్పులు బాగా చేస్తోందని గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అన్నారు. ఈ అప్పులు భావితరాలకు భారమవుతాయన్నారు. ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు ఒక మాట చెప్పదలచుకున్నాను. ఇటువంటి ఆలోచనల నుండి బయట పడాలి. అభ్యుదయ పథంలో వెళ్లేటటువంటి దేశాలు కానీ, రాష్ట్రాలు కానీ, అవలంబించే పద్ధతులు. United States of America is the richest country in the world.

అమెరికా దేశం యొక్క అప్పు 19.3 trillion dollars, అంటే ఇది రూ.11.40లక్షల కోట్లకు సమానం. ఇది అమెరికా ప్రభుత్వం యొక్క అప్పు. మొన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రూ. 19.3లక్షల కోట్లు. Therefore, it is 60 times of our Government of India's budget. China is economically very strong country in the world with 3.8 trillion dollars foreign reserves. వాళ్ల అప్పు 5 trillion dollars. ఈ దేశాలు ప్రపంచాన్ని శాసించే వారు, కానీ వీరు ఎందుకు అప్పు తీసుకుంటున్నాయి. లక్ష్మణ్ గారు ప్రభుత్వం తీసుకునే అప్పులు, ప్రైవేటు వ్యక్తులు తీసుకునే అప్పులకు, ఒక కుటుంబ బడ్జెట్ నిర్వహణకు, ప్రభుత్వ బడ్జెట్ నిర్వహణకు ఉన్న qualitative తేడా ఇది. గవర్నమెంటు కౌంట్ చేసే పద్ధతి ఇది. ప్రైవేటు బడ్జెట్ కౌంట్ చేసే పద్ధతి బ్యాంకులో ఎంత డబ్బు ఉందని, నేను ఇంత పని చేశాను నాకెంత లాభం వస్తుందని, లేదా నాకెంత పంట పండుతుందని, ఈ సంవత్సరం అమ్మాయి పెళ్లి చేయాలని, ఇళ్లు కట్టుకోవాలా అని, బోరువెల్ వేసుకోవాలా అని, ప్రైవేట్ బడ్జెట్ తయారవుతది. ప్రభుత్వ బడ్జెట్‌లు ఈ రకంగా ఫార్మ్ కావు. ప్రభుత్వంలో ముందు ప్లాన్ తయారవుతుంది. ఈ సంవత్సరం రోడ్లు ఎన్ని నిర్మించాలి, మంచినీళ్లకి ఏమి చేయాలని, విద్య, వైద్య రంగాల్లో ఎటువంటివి అంశాలను చేపట్టాలని బడ్జెట్ ప్లాన్ తయారవుతుంది. As against the Plan నిధుల సమీకరణ ఎలా చేయాలని, మనకున్న మార్గాల్లో రాష్ట్రం పెట్టిన డబ్బు అంటే రాష్ట్రప్రభుత్వానికి ఉన్న S.O.R. i.e., State Own Revenues మనకు వచ్చే Central Devolution తరువాత Centrally sponsored schemes, then market borrowings. మనదేశంలో కేంద్ర ప్రభుత్వం Planning Commission of India ఇప్పుడున్న NITI AYOG అందరు ఆర్థిక మేధావులు, ఎకనమిస్ట్‌లు ఈ పద్ధతి మన కంట్రీకి సూట్ అవుతుందని, ఈ పద్ధతిలో బడ్జెట్ కూర్పు పెట్టారు. మీ ప్రభుత్వం రెండు లక్షల ఇళ్లు కడితే ఆల్‌మోస్ట్ 10–12వేల కోట్లు రూపాయలు అవసరమైతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు, వారు చెప్పినది వాస్తవమే. Out of budget, we are getting this amount from Hudco. అన్నీ బడ్జెట్‌లో చూపవు. కొన్ని market borrowings లో ఉంటాయి. కొన్ని Out of budget లో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక పరంగా మనకు ఇచ్చేటటువంటి నిబంధనలు, పరిమితులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేయాలో ఆ విధంగా పని చేస్తూ ముందుకు వెళుతాయి. దానిలో భాగంగా ఈ అప్పులు తేవడం జరుగుతుంది. ఆ అప్పులు భవిష్యత్తు తరాలకు భారం కావు. అంచనాల ప్రకారం, గ్రోయింగ్ ఎకానమి ప్రకారం, తెలంగాణ గ్రోత్ ప్రకారం...by the time 2019-20 financial year, our Telangana State's budget will reach Rs.2-00 lakh crores దాటే అవకాశం ఉందని నేను సంతోషంగా తెలియ చేస్తున్నాను. పరిశ్రమలు వస్తున్న కొద్ది ఎకానమి పెరుగుతున్న కొద్దీ అద్భుతమైన గ్రోత్ ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ నుంచి బయటకు వచ్చిన తరువాత 42శాతం అర్బన్ జనాభా కలిగి ఉన్నిందనే విషయం లక్ష్మణ్ గారు గుర్తు పెట్టుకోండి. అప్పటి లెక్కల ప్రకారం హైదరాబాదులో వివిధ పట్టణాల్లో య్యాడ్ అయ్యే జనాభా I think close to 44% అని నా అంచనా. Very shortly, the urban population will become 50%. ఇది గొప్ప Key performance indicators. అంతర్జాతీయ స్థాయిలో ఇదొక indicator. అర్బన్ లైఫ్‌లో ఇంటర్ డిపెండెంట్ లైఫ్ కూడా ఉంటుంది కనుక ఎకానమి పెరుగుతూ ఉంటుంది, రూపాయి విలువ రోల్ అవుతూ ఉంటుంది. ఆ దిశలో మనం ఈరోజు అర్బన్ గ్రోత్ ఎక్కువున్న మొదటగా ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ రాష్ట్రం

ఉన్నది. అది మనకు భారం కాదు, ప్రగతికి దోహదం చేస్తుందని, ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

చివరిగా రెండు అంశాలు. ఎస్.సి., ఎస్.టి., మైనారిటీల రిజర్వేషన్లు. మేము మ్యానిఫెస్టోలో ప్రకటించాము. వంద శాతం దానిని బాధ్యతతో అమలు చేస్తాము. ఆ రిజర్వేషన్లను తెచ్చే ముందు దీనిలో దాచవలసిన విషయాలు ఏవీ లేవు. సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పులో రిజర్వేషన్లు అన్నీ కలిపి 50శాతం కన్నా తక్కువుండాలని, మనం ఇచ్చుకోవాలనుకుంటే దీనిని దాటి ఇవ్వాలి. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ మనకు అవరోధంగా ఉంది. తమిళనాడు రాష్ట్రం వారు దీన్ని ఎక్సర్‌సైజ్ చేసి వారు 69శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నారు. ఈ విషయం కూడా సుప్రీమ్ కోర్టు స్టేలో ఉంది. వారు వారి యొక్క రాష్ట్రంలో సర్వేలు చేయించి, un questionable data తీసి ఎవరూ ప్రశ్నించేందుకు అవకాశం ఇవ్వకుండా డేటా మొత్తం scientific గా collect చేసి, ఆ నివేదికను పొందుపరచి, నివేదిక తయారు చేసి వాళ్లే శాసనసభలో తీర్మానం చేసుకుని పార్లమెంటుకి బిల్లుని తీసుకువెళ్లారు. మా రాష్ట్ర ఉద్యోగాల్లో, మా విద్యా విషయాల్లో మేము రిజర్వేషన్లు పెంచుకుంటామని, మీ కేంద్ర ప్రభుత్వాన్ని మేము రిజర్వేషన్ ఇవ్వమని మేము అడగడం లేదని, కనుక మాకు అనుమతి ఇవ్వమని 9వ షెడ్యూల్‌లో పొందుపరచుకున్నారు. మనం కూడా ఆ విధానాన్ని చేద్దామని నేను గత శాసనసభలో చెప్పాను. మైనారిటీస్, ఎస్.సి., ఎస్.టి.,లకి సంబంధించి చల్లప్ప కమీషన్, సుధీర్ కమీషన్ ను నియమించాము. వాళ్ల స్టడీ దగ్గర పడ్డది. ఆ డేటా గురించి వాళ్లకి చెప్పడం జరిగింది. భవిష్యత్తులో ఎవరూ కూడా వేలు పెట్టే విధంగా కాకుండా ఖచ్చితమైన డేటా తీసుకు రావడానికి, కొన్ని రోజులు ఆలస్యమైనా పర్వాలేదు. కేంద్ర ప్రభుత్వం కూడా మనల్ని ప్రశ్నించకుండా ఉండాలని, మత పరమైన రిజర్వేషన్లు మన దగ్గర ఒప్పుకోరు, కనుక మైనారిటీ కమీషన్ మనకు రిపోర్టు ఇచ్చిన తరువాత దానిని బి.సి కమీషన్ కింద పెట్టి, వారికి చూపించి దీన్ని వెనుకబడిన కులాల క్రింద చేర్చి వారికి రిజర్వేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. కనుక చివరగా ఆ చర్య తీసుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకు, పార్లమెంటు ముందుకు తీసుకు వెళతాము. నాకు ఆ ఆశాభావం ఉంది. నెలా, రెండు నెలల్లో నివేదిక వస్తే తమరి అనుమతి తీసుకుని శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసైనా సరే, ఈ మైనారిటీ, ఎస్.సి, ఎస్.టి, రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేసి త్వరలోనే దీనిని కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకు వెళతామని మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందంపై చాలా మంది పెద్దలు చాలా విషయాలు మాట్లాడారు. ఒక విషయం గౌరవ సభ్యులకు చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది. సమైక్య రాష్ట్రంలో హృదయ పూర్వకంగా తెలంగాణకు నీళ్లు వచ్చే ప్రాజెక్టుల నిర్మాణం గురించి ప్రయత్నం జరుగలేదు. I want to place it on record. నీళ్ల కేటాయింపులు చేసినా కూడా కాగితాలకే పరిమితం చేశారు. రెండు విధానాలు వారు అవలంభించారు. ఇదే శాసనసభలో నేను అక్కడ కూర్చొని మాట్లాడాను. ఆనాటి ప్రభుత్వాన్ని ఒప్పించి, క్రిష్ణా జలాలపై ఆనాడు చర్చ పెట్టించి, ఇదే శాసన సభలో చర్చించిన విషయం శాసన సభ రికార్డుల్లో ఉంది. ఈ రోజు నేను తెలిపిన విషయాన్ని ఆరోజే నేను తెలిపాను. నా తరువాత మా శాసన సభ్యులు కూడా తెలిపారు. ఒకసారి కాదు దఫ దఫాలుగా చెప్పాము. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి ప్రాజెక్టు అంటేనే, వారు రెండు రకాల విధానాలు అవలింభించారు. ఒకటి దానిని Inter-state disputes లో ఇరికించాలని, ఒకవేళ inter-state dispute ఉంటే దానిని మరింత జటిలం చేయాలని, రెండవది పర్యావరణ అనుమతుల కింద ఇరికించి అనుమతులు రాకుండా చేయాలనేది వారి వ్యూహం. ప్రాజెక్టు కట్టరు, పేరుకు చెబుతారు, డబ్బులు పెట్టామని ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతారు. చిన్నారెడ్డి గారు నిన్న మాట్లాడుతూ, ఇది కొత్త ఒప్పందమేమి కాదని అన్నారు.

1.50 మ. ఇది కొత్త ఒప్పందం కాదని, ఎస్.బి చౌహాన్ చేసినదని సభ్యులు చిన్నారెడ్డి గారు అన్నారు. వారు చేస్తే చేయనీయండి. మరీ నీళ్లు ఎక్కడికి వెళ్లిపోయాయి? ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయంటే రకరకాల వాగ్ధానాలు మీరు చేస్తుంటారు. ప్రాజెక్టులు కట్టనందున నీళ్లు రాలేనది అంటున్నారు. సుభిక్షంగా 40ఏళ్లు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినది కాంగ్రెస్ పార్టీయే. మధ్యలో 16,17ఏళ్లు టిడిపి పాలన ఉన్నది. గత 10 సంవత్సరాలు చూస్తే ఇక్కడ, మహారాష్ట్రలో, కేంద్రములో మీ ప్రభుత్వమే ఉన్నది. మరి పెన్‌గంగా , లెండి కాలువలు ఎక్కడకు వెళ్లి పోయాయి? వెంగళ రావు, ఎస్.బి చౌహాన్ ఒప్పందం చేసుకున్నా కూడా ఈ కాలువలకు నీళ్లు ఎందుకు రాలేదో సమాధానం చెప్పండి. ఇవన్నీ తెలంగాణ వచ్చిన సందర్భంగా సమీక్షచేశాను. ఈ రోజు తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులను పర్యావరణ అనుమతుల కోసం ఇరికిస్తారని నేను ఆషామాషీగా చెప్పడం లేదు. పిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రాతినిథ్యం వహిస్తున్న నల్గొండ జిల్లాలోనే ఉన్న ఎస్ఎల్‌బిసి దానికి సజీవ సాక్ష్యం. tunnel లోని నీళ్లు ఇంకోవైపుకు తోడటానికి

అవకాశమున్నా, Tiger Sanctuaryని అడ్డు పెట్టి, ప్రపంచంలోనే 42 kilometers longest tunnel in the world ప్రతిపాదన చేశారు. ఒక వెంటిలేటర్ కూడా ఉండదు. అటు, ఇటు 20 కిలోమీటర్ల నుంచి ఎయిర్ కండీషనర్స్ పెట్టి గాలిని పంపించి ఆ సొరంగం తవ్వాలి. ఆ విధంగా వారు ప్రాజెక్టులను రూపకల్పన చేశారు. ఈ విధంగా తెలంగాణకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కాకుండా సమైక్య రాష్ట్రంలోని పాలకులు తమ విధానాలను అమలు చేశారు. తమ్మిడిహట్టీ గురించి నేను నిన్న శాసనమండలిలో మాట్లాడాను, ఇక్కడ కూడా మాట్లాడుతున్నాను. ఇది చాలా విచిత్రమైన విషయం.

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ గురించి, దాని చరిత్ర ఏమిటి? ప్రస్తుతం ఏమి చేయాలో ఇవన్నీ మీకు ఒక రోజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులందరికి తెలియజేస్తామని, బిఏసిలో స్పీకర్ గారి అనుమతి కోసం నేను అభ్యర్థించాను. సభ్యులకు వీటి గురించి చెప్పే బాధ్యత మా మీద ఉందని చెప్పాము. మీకు తప్పకుండా వీటి గురించి చెబుతాము. వాళ్లు తీసుకొచ్చినటువంటి 152 మీటర్లు ఎత్తు మేము ఏదో చేయనట్టు మాట్లాడుతున్నారు. అసలు 152 మీటర్లు లేదు, మహారాష్ట్రతో ఎటువంటి ఒప్పందం లేదు. ఇక్కడ మాత్రం ఆనౌన్స్ చేశారు, టెండర్లు పిలిచారు. మహారాష్ట్రతో ఎటువంటి అగ్రిమెంట్ లేకుండా రూ.8,000కోట్లు ఖర్చు పెట్టి కాలువలలో సొరంగాలు త్రవ్వి పెట్టారు. ఎలా పెట్టారండి? ఒక బాధ్యత గల ప్రభుత్వం పని చేసే విధానం ఇదేనా?

(At that juncture, the documents submitted by the Hon'ble Chief Minister were circulated to the Members)

ఆ రోజు ఉన్నటువంటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు పృధ్వీరాజ్ చౌహాన్ గారు క్లియర్‌గా మాతో ఎటువంటి ఒప్పందం లేకుండా ప్రొసీడ్ అవుతున్నారు. మీరు పెట్టే ఖర్చు గంగలో పోసినట్లు అవుతుందని పృధ్వీరాజ్ చౌహాన్‌గారు ఆనాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన కిరణ్ కుమార్ రెడ్డి గారికి ఒక లేఖ రాశారు. అగ్రిమెంట్ ఇంకా పూర్తి కాలేదు. మేము ఒప్పుకోలేదు. మీరు ఈ ప్రాజెక్టును ఎలా కడుతున్నారని అడిగారు. దానికి కిరణ్ కుమార్ రెడ్డి గారు రాసిన సమాధానం కూడా మీకు ఇచ్చిన ప్రతులలో ఉన్నది. అసలు అగ్రిమెంటే కాలేదు. కానీ, ఇక్కడ ఇష్టం వచ్చినట్లు పని చేశారు.

చివరగా గోదావరి నదిలో మనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేటాయించినది, ఆ ప్రభుత్వం ఇచ్చిన లెక్క ప్రకారం 950టిఎమ్‌సిలు. ఆనాడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎవ్వరూ ఎంత చెప్పినా వినకుండా తెలంగాణ ఉద్యమకారులందరిని అరెస్ట్ చేసి లోపల వేసి 600 మంది సాయుధ పోలీసులను పెట్టి పులిచింతల ప్రాజెక్టును నిర్మించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు పులిచింతల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి కాగితాలు చింపివేసి, ఈ ప్రాజెక్టు కట్టవద్దని చెప్పి వచ్చారు. వీరితో పాటు, రేపాల శ్రీనివాస్, మాజీ ఎమ్‌ఎల్‌ఏ మరియు దోసపాటి గోపాల్ గారి మీద కేసు పెట్టారు. ఈ మధ్యనే ఆ కేసును కొట్టి వేశారు. మాతో ఎలాగో గొడవపడుతూనే ఉండేవారు, ఈ నాయకులు అడ్డు వచ్చినా కూడా రాజశేఖర్ రెడ్డిగారు ప్రాజెక్టును ఆపకుండా కొనసాగించారు. తర్వాత వీళ్లు ఏ కారణం వల్లో మౌనం పాటించారు. ఈ శాసనసభలో మేము పోరాటం చేశాము. మా ఎమ్‌ఎల్‌ఏలను మార్షల్స్‌ను పెట్టి బయటకు పంపించారు. ఒక్కసారి కాదు పలుదఫాలుగా గొడవపడ్డాము. అదేవిధంగా పోతిరెడ్డి పాడు గురించి ఎవ్వరు ఎంత చెప్పినా మూడు రెట్లు పెంచారు. నీళ్ల అలకేషన్ లేదు. పర్యావరణ అనుమతులు లేవు. ఏ అనుమతులు లేకున్నా సరే దౌర్జన్యంగా ఆ రోజు ఆ ప్రాజెక్టును కట్టారు. దాని మీద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడలేదు. కంటి తుడుపు మాటలే తప్ప, అదే మంత్రి వర్గంలో, ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో ఉన్నా కూడా వారు ఏమీ మాట్లాడలేదు. పులిచింతల కట్టారు, పోతిరెడ్డిపాడులో 60,000 క్యూసెక్‌లు చేశాము. అవన్నీ అయిపోయాయి కాబట్టి రాజశేఖర్ రెడ్డి గారు గోదావరి నుంచి పోలవరంకు వచ్చారు. ఆ రోజు మేము తీవ్రాతితీవ్రంగా పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకించాము. రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు చేశాము. భద్రాచలంలో నేను గిరిజన ఆదివాస మంత్రి శిబు సోరేన్ గారిని తీసుకువచ్చి అక్కడ భారీ బహిరంగ సభను పెట్టి ఆ ప్రాజెక్టును వ్యతిరేకించాము. అయినా కూడా రాజశేఖర రెడ్డి గారు ఆగలేదు. ఉద్యమం ఉంది కాబట్టి తెలంగాణ ప్రజలను మసిపూసి మారేడు కాయలు చేయాలనే నెపంతో ఆ రోజు అగ్గి మీద చల్లిన నీళ్లు తెచ్చినటువంటి ఒక పనికిమాలిన పస లేని అంతర్ రాష్ట్ర వివాదంలో ఇరికించిన ప్రాజెక్టు తమ్మిడిహట్టీ ప్రాజెక్టు. I want to place it on record. ఇటువంటి కుట్రను ఆనాటి సమైక్య పాలకులు చేశారు. నేను కరీంనగర్‌లో ఎంపి పదవికి రాజీనామా చేస్తే బై ఎలక్షన్స్ వచ్చాయి. గౌరవనీయులు జీవన్ రెడ్డిగారు నా మీద పోటీ చేశారు. వారు పోటీ చేసి ఒక స్లోగాన్ రాసారు. "జల యజ్ఞ దేవుడికి ఓట్ల నైవేద్యం పెడదాం" అని రాయించారు. ఇవాళ జీవన్ రెడ్డి గారు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. వైఎస్ఆర్ జలయజ్ఞ దేవుడిలాగా మీకు కనపడ్డారా? ప్రజలు ఓట్లను నైవేద్యంగా పెట్టాలా? వైఎస్. రాజశేఖర్ రెడ్డి తెలంగాణలో పుట్టాల్సిందని జీవన్ రెడ్డి గారు చెబుతున్నారు.

(At that juncture, the Members belonging to treasury benches shouted "Shame, Shame")

వైఎస్. పోతిరెడ్డి పాడుకి పెద్ద పొక్క పెట్టి, పులిచింతల కట్టి జబర్దస్తీగా పోలవరం కట్టిన రాజశేఖర్ రెడ్డికి భజన చేసిన వారు మీరే. మీ పదవుల కోసం తెలంగాణను మరచి ప్రవర్తించింది మీరు కాదా?

2.00 ప. ఎన్ని రకాల ప్రలోభాలు, వత్తిడులు పెట్టినా , ఎన్ని అవమానాలు చేసినా 15 సంవత్సరాలు ధీటుగా నిలబడ్డాము కాబట్టే తెలంగాణ వచ్చింది. ఈ రోజు మేము తెలంగాణకు అన్యాయం చేస్తామా? నేను మహారాష్ట్రకు వెళ్లాను . అంతకుముందు తమరు కూడా శాసనసభలో చూశారు. తెలుగుదేశం కాని, కాంగ్రెస్ కాని పక్క రాష్ట్రాలతో సుహృద్భావం మాటే లేదు.

కర్నాటకలో పరవాడ ప్రాజెక్టు కడతామంటే పరిటాల రవిగారు జెండా తీసుకొని వెళతారు. బస్తీ మే సవాల్, తొడగొట్టాలే, ఊ అంటే సుప్రీం కోర్టు . ఏమైనా ఆగిందా? ఆల్‌మట్టి ఎత్తు ఆగిందా, పరవాడపై ఎత్తు ఆగిందా? ఏది ఆగిందని అడుగుతున్నాను. దీనిని మించి చంద్రబాబు నాయుడుగారు బాబ్లీ ప్రాజెక్టు విషయమై మహారాష్ట్రతో పోరాటం చేస్తామని వెళ్లారు.

మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన పొరుగు రాష్ట్రాలతో పూర్తిగా సత్సంబంధాలు తెగి పోయాయి. మనలను చూస్తేనే వ్యతిరేకమనే అభిప్రాయం ఉంది. మనం కనుపడితేనే నీళ్ల వ్యతిరేకమనే అభిప్రాయం ఉంది. మొదటిసారి నేను మహారాష్ట్రకు వెళ్లినప్పుడు ఆ ముఖ్యమంత్రిగారికి ఒకటే చెప్పాను. అయ్యా, అయిందేదో అయిపోయింది. The story of Andhra Pradesh is over. We are a new State. మేమిద్దరం ఘర్షణ పడదలచుకోలేదు. మేము Live and let live. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉంటాము. ఒక్క నీళ్ల విషయంలోనే కాదు, ఆర్‌టిసి పర్మిట్లు, రవాణా పర్మిట్లు ఉంటాయి. ఇంకా లక్షా తొంబై ఉంటాయి. చాలా పెద్ద నైబర్స్‌ము. కాబట్టి మేము చిల్లర మల్లర తగాదాలు పెట్టుకునే వాళ్లం కాదు. డిప్లమేటిక్‌గా వ్యవహరించి మీరు బ్రతకండి, మమ్మల్ని బ్రతికించమని చెప్పాను. రిక్వెస్ట్ చేశాను. మేము రాగానే మీ శత్రువు వచ్చాడనే భావన తీసివేయండి. మేము ఆ దురుద్దేశంతో లేమని చెప్పాము. అక్కడ నుండి మనం మహారాష్ట్రనుండి చర్చలు , ఇక్కడి అధికారులు అక్కడికి పోవడం, అక్కడి అధికారులు ఇక్కడికి రావడం, మన ఇరిగేషన్ మంత్రిగారు పదిసార్లు పోవడం, అక్కడ, ఇక్కడ ఇరిగేషన్ మంత్రులు ఇద్దరూ మాట్లాడుకోవడం, అపోహలు సృష్టిస్తే వాటని క్లియర్ చేయడం అన్నీ జరిగాయి. ఈ ప్రాజెక్టు ముందుకు పోవాలి.

మహారాష్ట్రవాళ్లు 152మీటర్ల ఎత్తు కట్టినా అక్కడి నుండి వచ్చే నీటి లభ్యత ప్రాణహిత చేవెళ్లకు 160 టిఎంసి అని చెప్పారో, ఆ నీళ్లు రావు. ఈ రోజు నీళ్లు రావాలి. ఇంకోమాట చెప్పవలసిన అవసరం ఉంది. నేను స్పెషల్ డే పెట్టి మొత్తం పిక్చర్స్‌తో సహా చూపిస్తాను. గూగుల్ మ్యాప్‌తో సహా ఉంది. ఈ రోజు వాస్తవం జరిగిందేమిటో చాలా మంది మిత్రులకు తెలియదు. ఒక్క బాబ్లీ ప్రాజెక్టు కోసం కొట్లాడాము, మాట్లాడాము కాని వాస్తవమేమిటంటే పెన్‌గంగ, కుర్దూ నది, గోదావరి, గోదావరి ఉపనది ప్రహరా, ప్రహరకు ఇంకొక ఉపనది ఉంది, మంజీర, భీమా, కృష్ణా, కృష్ణానదికి ఉపనది పంచగంగ వీటన్నిటి మీద కూడా మహారాష్ట్ర కర్నాటకలు నాలుగు వందల బ్యారేజీలు కట్టారు. ఈ సంవత్సరం అందుకే ఒక్క చుక్క కూడా మనకు జూరాల ప్రాజెక్టుకు రాలేదు. జూరాలకు వచ్చిన నీళ్లు , మెయిన్ కృష్ణాలో రాలేదు, ఆల్‌మట్టి నారాయణ్‌పూర్ నుండి రాలేదు. మన బేసిన్‌లో వర్షాలు కురిసినందువల్ల కొద్దిపాటి నీళ్లు వచ్చాయి. ఒక్క డ్రాప్ కూడా శ్రీశైలంకు మెయిన్ కృష్ణానుండి నీళ్లు రాలేదు. ఆ వచ్చిన కొద్దిపాటి 30 టిఎంసిల నీళ్లు తుంగభద్ర ఉపనది ద్వారా వచ్చాయి. మెయిన్ కృష్ణా నది కర్నాటక నుండి నీళ్లు రాలేదు. ఎస్ఆర్ఎస్‌పిలో ఒక్క డ్రాప్ వాటర్ కూడా రాలేదు ఈసారి . అంటే నిజాం సాగర్‌లో ఒక డ్రాప్ రాలేదు. సింగూరే ఎండి పోయింది, ఇంకా నిజాం సాగర్ ఎక్కడిది. 35 ఏళ్ల చరిత్రలో సింగూరు ప్రాజెక్టు ఈసారి ఎండిపోయింది.

మా అంత తెలివి లేదు మీకు, తెలంగాణ వస్తే పరిపాలన చేసుకోవటం రాదని మాట్లాడిన నీలం సంజీవ రెడ్డిగారి నుండి, కిరణ్ కుమార్ రెడ్డిగారు దాక ఉన్న ఆంధ్ర ముఖ్యమంత్రులు 400 బ్యారేజీలు కడుతుంటే ఎక్కడున్నారు? ఏమి చేశారు? ఎంత నిష్క్రియాపరత్వంగా వ్యవహరించారు? వారి మైనర్ ఇరిగేషన్ నిండాలి. చిన్న చిన్న వాగులు, మీడియమ్ ఇరిగేషన్ నిండాలి. తరువాత ఆల్‌మట్టి, జైక్వాడ్‌లాంటి మేజర్ ప్రాజెక్టులు నిండాలి. తరువాత నాలుగు వందల బ్యారేజీలు నిండాలి. ఆ తరువాత వర్షాలు కురిస్తే, మీకు నీళ్లు. లేకపోతే మీకు నీళ్లు లేవు. అయిపోయింది మన స్టోరీ . It is not fight between Andhra Pradesh and Telangana. వెనకట తెనాలి రామకృష్ణుడు నీ నోట్లో ఇంత మన్ను, నా నోట్లో ఇంత మన్ను అని అన్నాడు. నీళ్లు తెలంగాణకు లేవు, ఆంధ్రకు లేవు. దిగువకు వచ్చే పరిస్థితిలేదు. 400 X 200 టిఎంసిల నీటికి బ్యారేజ్‌లు కట్టారు. అక్కడ భయంకరమైన లిఫ్ట్‌లు కట్టారు.

అసెంబ్లీలో మీరు సమయం ఇచ్చినప్పుడు అన్ని బ్యారేజ్‌లు, లిఫ్ట్‌లు సభకు స్వయంగా చూపిస్తాను. మూడు నాలుగు నెలలు

మేమంతా పరిశోధన చేసి దానిని ఎక్స్‌ప్లోర్ చేశాము. ఇంకా ఏమి కావాలి కొత్తగా మనకు. నీళ్లు ఎక్కడి నుండి రావాలి మనకు. ఈ రోజు ఉన్నటువంటి ఏకైక అవకాశం . నేను ఒక్కడినే కాదు. ఇంతకు ముందు రాష్ట్రంలో హెలికాప్టర్‌లో ఒక ముఖ్యమంత్రి మాత్రమే ప్రయాణం చేసే వాడు. ఇప్పుడు నేనొక్కడినే కాక మంత్రులు, అధికారులు కూడా హెలికాప్టర్‌లో తిరుగుతారు. గోదావరి పుష్కరాల సమయంలో డిజిపి స్థాయి అధికారులు హెలికాప్టర్‌లో, మంత్రులు రోడ్ల మీద తిరుగుతున్నారని పేపర్‌లో కూడా వ్రాశారు.

తెలంగాణ ఉద్యమంలో వెన్నుదన్నుగా నిలిచి నాకు అనుక్షణం విషయం చెప్పినటువంటి మన రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్ సిడబ్ల్యుసి ఆర్. విద్యాసాగర్ రావుగారితో పాటు, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ రెడ్డిగారు, రామకృష్ణా రెడ్డిగారు, చంద్రమౌళిగారు మొత్తం తెలంగాణకు ఉండే నీటిపారుదల రంగం నిపుణులు రెండు హెలికాప్టర్లు హైర్ చేసి మొత్తం కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్‌కు వాళ్లందరిని పరిశీలించమని పంపించాను. నేను తిరగలేదు. ఎక్కడ ప్రాజెక్టు వస్తుంది, నదులలో నీళ్లు ఎక్కడ ఉన్నాయి, వాస్తవమేమిటి? ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి అందుబాటులో ఉన్న నిష్ణాతులైన 35 సంవత్సరాలు సర్వీస్ చేసి, ప్రతి ఇంచ్ మీద అవగాహన ఉన్న రిటైర్డ్ ఇంజనీర్ల బృందాలను మూడు నాలుగు వారాల పాటు హెలికాప్టర్లు ఇచ్చి సర్వే చేయమని పంపించాము. ఇవన్నీ తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయానికి నీళ్లు రావాలంటే only explorable possibility మనకు ఏకైక అవకాశం ప్రాణహిత, ఇంద్రావతి అధ్యక్షా. మనం నెత్తి కొట్టుకున్నా, అరిచినా, గీ పెట్టినా ఎవరూ మన రెస్క్యూకు రారు.

భగవంతుడు మన రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రకృతి మనకు అవకాశం ఇచ్చింది. అక్కడ తప్ప మనకు గత్యంతరం లేదు. రాజశేఖర్ రెడ్డిగారికి తమ్మిడిహట్టి అంటే ఎందుకంత ప్రేమ? వ్యాప్కోస్ అధికారులు రిపోర్టు ఇచ్చారు. వారిని నేను పిలిపించాను. అయ్యా నీవు ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించి రిపోర్టు ఇచ్చావు కదా, వస్తాయా నీళ్లు అని అడిగితే రిపోర్టు నేనే ఇచ్చాను, కాని అది నా ఛాయిస్ కాదు అని అన్నాడు నీ ఛాయిస్ ఏమిటంటే ఏమున్నది సార్ రూపాయి ఖర్చు పెట్టకుండా దానంతట అదే గోదావరిలోకి రాబట్టే, ప్రాణహిత క్రింద గడిచిరోలు జిల్లా ఉంది, విపరీతమైన అడవి , అది మన ఆదిలాబాద్‌లాగ ఉంటుంది. లెఫ్ట్‌కు మన ఆదిలాబాద్ ఉంది. మనకు కావలసింది కాగజ్‌నగర్ , చెన్నూరు, ఆశ్వాబాద్ అంతా అడవి.

2.10 మ. రెండు పక్కలా బ్రహ్మాండమైన వర్షాలు కురుస్తాయి. తమ్మిడిహట్టి బ్యారేజ్ కింద తొంభై టీఎంసీల అడిషనల్ ఈల్డ్ ఉంది. గడ్చిరోలి జిల్లా నుండి గోదావరిలోకి వచ్చే వాగు ఒకటి ఉంది. మన అదృష్టం బాగుండి వర్షాలు బాగా పడితే, మానేరు వాగు నిండితే, 18 టీఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చు. పరిస్థితులు ఇంకా బాగుంటాయి. సమైక్య ఆంధ్రాలో జరిగిన కుట్ర చూడండి. తమ్మిడిహట్టి దగ్గర మహారాష్ట్రతో వివాదం తెగలేదు. వాళ్లు ప్రతిపాదించిన లైన్ ఆ విధంగా ఉంది. జీవన్ రెడ్డి గారు చెప్పారు డైబ్బై కిలో మీటర్ల ప్రవాహం ఉంటుంది అని అన్నారు. ఎక్కడ నుండి ఉంటుంది అధ్యక్షా? సింగరేణి బొగ్గు గనుల నుండి, టైగర్ రిజర్వ్ కింద, టైగర్ శాంక్చ్యురీ క్రింద ఉంటుందా? అలా అయితే అనుమతులు రావు. మహారాష్ట్ర వివాదం తెగదు, పర్యావరణ అనుమతులు రావు, మీ పొలాల్లోకి నీళ్లు రావు, మీరు గిలగిలా కొట్టుకొని చావాలి నీళ్లు మాత్రం యధావిధిగా ధవళేశ్వరం వెళ్లాలి, అది మీ తమ్మిడిహట్టి, అది మీ జలయజ్ఞం దేవుడు పెట్టే భిక్ష, అది కుట్ర అధ్యక్షా. ఎందుకు అలా పెట్టారంటే, మనకు తెలియదు. What should be the best possibility now? మేము గోదావరి మీద కట్టుకుంటే ......

(INTERRUPTIONS FROM SRI N. UTTAM KUMAR REDDY)

He can seek any clarifications. I am not yielding. ఏ సభ్యుడైనా సరే, ఇంకా చాలా ఉంది మీ చరిత్ర, ఇంకా అయిపోలేదు. అన్నీ బయటకి వస్తాయి. మీరు చాలా వినాలి, మీకు ఓపిక ఉండాలి. చరిత్ర చాలా ఉంది. అయ్యో రామచంద్రా! నలభై సంవత్సరాల పాలన అయ్యా! తక్కువ ఉందా? తమ్మిడిహట్టి నుండి అట్లా పెట్టారు.

దేవాదుల ప్రాజెక్టు అధ్యక్షా, తమరు చూశారు. నది మీద అడ్డుకట్ట లేదు, ప్రాజెక్టు నిర్మించారు. 180 రోజులు నీళ్లు తీసుకోవాలి, కాని, అరవై, డెబ్బై రోజులు కూడా తీసుకోలేదు. గోదావరి నదిలో నీళ్లుంటాయి, దేవాదుల పంప్ హౌస్ దగ్గర నీళ్లు రావు. నేను స్వయంగా చూశాను అధ్యక్షా. హెలికాప్టర్‌లో వెళ్లి చూసాను. అంత గొప్పగా ప్రాజెక్టుల నిర్మాణం చేశారు. కాంతనపల్లి ప్రాజెక్టు కడుతున్నాము కాబట్టి అక్కడ నుండి నీళ్లు వస్తాయి. మళ్లీ అక్కడ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంతో వివాదం. తెలంగాణలో ఆదివాసుల భూములు పోతే వాళ్లు ఉద్యమం చేస్తారు, కింద ఛత్తీస్‌ఘడ్ ఉంది, అక్కడ కూడా ఆదివాసీలున్నారు, వాళ్లు ఉద్యమం చేస్తారు. వాళ్లు ఒప్పుకోరు. తెలంగాణ ప్రాజెక్టులంటే ఇంటర్ స్టేట్‌లో ఇరికించాలి, ఆదివాసిల ఇష్యూ ఇరికించాలి, అన్నీ ఏజెన్సీ ఏరియాలో తీసుకెళ్లి పెట్టాలి. ఖమ్మం జిల్లాలో కిన్నెరసాని ప్రాజెక్టు ఉంది. ఎప్పుడో కట్టిన ప్రాజెక్ట్ అది. దాని నుండి కొత్తగూడెం

థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నీళ్లు వస్తాయి. ట్రైబల్స్ కూడా నీళ్లు తీసుకునే అవకాశం ఉంటుంది. సమైక్య రాష్ట్రంలో దానిని డిజైన్ చేశారు. ఆ ప్రాజెక్టు కట్టిన తరువాత, అక్కడకు మనుషులు వెళ్లే అవసరం ఉంటుంది. ఎలక్ట్రిసిటీ వాళ్లు నీళ్లు తీసుకునే అవసరం ఉంటుంది. దానిని సమైక్య రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఏరియా క్రింద కేంద్రప్రభుత్వానికి అప్పగించారు. బాధ్యత గల ప్రభుత్వం అయి ఉండి ఎట్లా అప్పగిస్తారు? కిన్నెరసాని ప్రాజెక్టు ప్రాంతాన్ని "ఎకో జోన్" అని అంటారు. ఆ ప్రాజెక్టు దగ్గర పది కిలోమీటర్ల వరకూ మానవులు సంచరించకూడదు. అక్కడ ఏమి ముట్టుకోకూడదు, పట్టుకోకూడదు. ఇది సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టుల మీద నాటి ప్రభుత్వాలు అవలంభించిన విధానం అధ్యక్షా. ఇప్పుడు ఆ విషవలయం నుండి బయట పడాలి. మీరు చాలా చెబుతున్నారు. నేను మొట్టమొదటి సారి మహారాష్ట్ర వెళ్లినప్పుడు వెళ్లినప్పుడు మంచి వాతావరణాన్ని నెలకొల్పాము, అతరువాత చర్చలు జరిగాయి. మనకు నీళ్లు కావాలి, నీళ్లు సులభంగా, ఎక్కువగా తీసుకోవాలి, టాక్స్ కావాలి. నిజామాబాద్ రీజువనేట్ అవ్వాలి. కచ్చితంగా నిజాంసాగర్ ప్రాజెక్టు నిండాలి. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్‌ను మా ప్రభుత్వం ప్రతిపాదించింది. 16 లక్షల ఎకరాలకే నీళ్లు కాదు, అవసరమైతే ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టును కూడా నింపుకోవాలి. స్టేట్ ఒక రూపాయి కర్చు పెట్టకుండా ఎటువంటి లిఫ్ట్ లేకుండా, నిజాంసాగర్ నిండుతుందా? బ్యారేజీలు కట్టారు కాని మనం ఏమి చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మన రెస్క్యూకి రాదు. 365 రోజులు నీటి లభ్యత ఉన్న ప్రాజెక్టులు ఇంద్రావతి, ప్రాణహిత అధ్యక్షా. నల్గొండ జిల్లాకు నీళ్లు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆలేరు ద్వారా భువనగిరికి నీళ్లు ఇవ్వాలి. అక్కడ రెండు ప్రాజెక్టులు వస్తున్నాయి. వరంగల్, కరీంనగర్ జిల్లాలను సస్యశ్యామలం చేసుకోవలసిన అవసరం ఉంది. తమ్మిడిహట్ ప్రాజెక్ట్ ద్వారా లభించే ముప్పై, నలభై టీఎంసీల నీటిని కాంగ్రెస్ ప్రభుత్వం లో యాభై వేల ఎకరాలకు ప్రతిపాదిస్తే, మేము రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని ప్రతిపాదించాము. ఇతర రాష్ట్రాలతో మంచి సంబంధాలతో, సుహృద్భావ వాతావణంలో చర్చలు జరుపుతున్నాము. ఆ విధంగా మేము ముందుకు వెళ్తాము. మొన్న జరిగింది ఏమిటి? ఒక అగ్రిమెంట్ వచ్చిన తరువాత, ఇంజనీర్లు సర్వే చేశారు, వాళ్లు అధ్యయనం చేసిన తరువాత మహారాష్ట్ర ప్రభుత్వానికి వివరాలు పంపించాము. వాళ్లు పునరాలోచనలో పడ్డారు. They are in two minds. మనం కొంత వాడుకుందామనే అభిప్రాయంలో ఉన్నారు. అది తేలలేదు. ఇక్కడ 103 లెవల్ వరకాల లైడార్ సర్వే చేశారు. దాంట్లో కొంత ముంపు ఉంది. 102 లెవల్‌కి సంబంధించి 22 టీఎంసీల నీళ్లు ఉంటాయి. 101 లెవల్‌కి అయితే 19.1 టీఎంసీల నీళ్లు, 365 డేస్ రిజర్వాయర్‌లో ఉంటాయి. బోరు గల్లంతయ్యిందని మొన్న పేపర్‌లో చదివాము. ఇది నేను చెప్పే స్టోరీ కాదు. ఈ సంవత్సరం మనం కరవుతో అల్లాడుతున్నాము. మేడిగడ్డ బ్యారేజ్ ఎక్కడైతే ప్రతిపాదించామో అక్కడ నుండి 1470 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వెళ్లాయి. అంత పుష్కలంగా నీళ్లున్నాయి. ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాలు వాడుకోగలిగే నీళ్లు గోదావరిలో ఉన్నాయి. మేము బ్రహ్మాండంగా ఆలోచించాము. తక్కువ ఆలోచన చెయ్యలేదు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారితో చర్చలు నెలకొల్పిన తరువాత, మేము వివరాలు వాళ్లకు పంపించిన తరువాత, వాళ్లు ఏమన్నారంటే, ఇంతకు ముందు ఇంటర్ స్టేట్ కంట్రోల్ బోర్డు ఉండేది, ఆ బోర్డు erstwhile Andhra Pradesh, Maharashtra ల మధ్య ఉండేది, ఏ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందాలైనా ఆ బోర్డు పరిధిలో జరుగుతాయి అని అన్నారు. చౌహాన్ పెట్టినా, వెంకట్రావు పెట్టినా, ఎవరు పెట్టినా సరే, that was an agreement in between erstwhile Andhra Pradesh and Maharashtra. మనం ముందు గోదావరి ప్రాజెక్టులకు సంబంధించి ఎత్తును నిర్ణయించుకుందాము, ఫైనల్ చేసుకుందాము, గతంలో మాదిరిగా ముందు త్రీ లెవల్ ఇంటర్ స్టేట్ బోర్డ్ రావాలి, ఆ విధంగా రమ్మని చెప్పారు. మేము వెళ్లాము. నేను కొన్ని మాటలు చెప్పాము. ఈ సీజన్ వర్కింగ్ సీజన్, ఎక్స్‌పిడీషియస్ మనం పోవాలని చెప్పాము, వాళ్లు అందుకు అంగీకరించారు. మనం చేసుకున్న ఒప్పందం అక్కడ ఏమిటంటే..... తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఇంటర్ స్టేట్ కంట్రోల్ బోర్డ్ ఉద్భవించింది. ఆ బోర్డుకు సంబంధించి అయిదు, పది నిమిషాల పాటూ తొలి మీటింగ్ నిర్వహించి ఆ మినెట్స్ కూడా రికార్డ్ చేశాము.

2.20 మ. మీరు టెండర్లు పిలుచుకోండి. In principle you go ahead అని ఈనెల 19వ తేదీనాడు సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వారికి మూడు రకాల బృందాలున్నాయి. మొదటగా ఇంజనీర్స్ టు ఇంజనీర్స్ ప్రాథమికంగా చర్చించడం జరుగుతుంది. తెలంగాణ ఇంజనీర్లు వాటర్ ఎక్స్‌పర్ట్స్. Then both Prl.Secretaries of Irrigation Department చర్చించడం జరుగుతుంది.

అపెక్స్ లెవల్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి, మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, మహారాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి, తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి, తెలంగాణ

ఆర్థిక శాఖ మంత్రి ఉంటారు. ఈ అపెక్స్ బాడీలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఏ ప్రాజెక్టు ఎంత ఎత్తు ఉన్నది, వాటి నీటి వినియోగమెంత, వారెన్ని టి.ఎం .సిలు వాడుకుంటారు మనం ఎన్ని టి.ఎం.సిలు వాడుకుంటామన్నది తెలుస్తుంది. మహారాష్ట్ర నుంచి వారు మన రాష్ట్రానికి రాబోతున్నారు. మీడియా వారు ఎవరికి దొరికిన సమాచారం వారు రాస్తుంటారు. ఆ కథనాలను జీవన్‌రెడ్డి గారు చూసి ఇది బ్లాక్ డే, రెడ్ డే అని అంటారండీ? జీవన్‌రెడ్డి గారూ! మాటలు మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి.

SRI T. JEEVAN REDDY(without mike): No, No, I am sorry.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, ఎలాంటి ఒప్పందం లేదనడం కూడా తప్పు. ఒప్పందం చేసుకున్న దాని ప్రకారం Telangana and Maharashtra Inter-State Board has come. చర్చలలో ఈ ప్రాజెక్టులున్నాయి, ఈ ప్రాజెక్టులు కట్టుకోవాలి అని మాట్లాడటం జరిగింది. లోయర్ పెన్‌గంగకు సంబంధించి ముందుగా టెండర్లు పిలుస్తున్నారు. లెండి ప్రాజెక్టుకు సంబంధించి పక్కన నాలుగు గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. భూసేకరణ చేయడానికి స్పీడప్ చేస్తున్నారు. దీని అగ్రిమెంటు కూడా పూర్తయింది. జుక్కల్ నియోజకవర్గంలోని మద్దునూరు మండలానికి పదివేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. లోయర్ పెన్‌గంగ అయితే 57వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని వచ్చినప్పుడు ఎయిర్‌పోర్టులో నన్ను రిసీవ్ చేసుకోవడానికి వస్తే నేను అక్కడ చెప్పడం తప్పా అని అడుగుతున్నాను.మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని మేడిగడ్డ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పడం తప్పా? మార్చి 19వ తేదీనాడు రెండు రాష్ట్రాల ఇంజనీర్ల సమావేశం ఖరారైంది. ఆతరువాత రెండు రోజుల తరువాత సెక్రటరీతోబాటు రెండు రాష్ట్రాల ఇరిగేషన్ శాఖ మంత్రులతో సమావేశం జరుగుతుంది. వారు చెప్పిందేమిటంటే ఈనెలాఖరు వరకు అపెక్స్ బాడీ సమావేశం పెడదామన్నారు. I have invited the Chief Minister of Maharashtra to Hyderabad and he was kind enough to accept my invitation. వారు మన రాష్ట్రానికి రాబోతున్నారు. అపెక్స్ సమావేశంలో పూర్తిగా అగ్రిమెంట్ చేసుకోవడం జరుగుతుంది. ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతాయి. అధ్యక్షా, వాస్తవాలను చెబితే ప్రతిపక్ష సభ్యులు భరించలేకపోతున్నారు.

నిన్న చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు 18 టి.ఎం.సిల సామర్థ్యం. కానీ కట్టింది 12 టి.ఎం.సిలే అన్నారు. చిన్నారెడ్డి గారూ మాట్లాడేటప్పుడు వెనకా, ముందు చూసుకొని మాట్లాడాలి. మీరు నాకు మంచి మిత్రులే. ఒక ప్రాజెక్టు 300 టి.ఎం.సిలు అంటే 200 టి.ఎం.సిలకు కట్టారు. డిఫరెంట్ ఫిల్లింగ్స్ ఉంటాయి. ఆ డిఫరెంట్ ఫిల్లింగ్స్‌లో ఫలానా ప్రాజెక్టు సామర్థ్యమెంత అనేది చెబుతారు.

డా. జి.చిన్నారెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశమివ్వండి.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: మళ్లీ ఒక నిమిషం అవకాశమెందుకండీ. మీరు చెప్పిన జూరాల ప్రాజెక్టు నిర్మాణం చేసింది మీ ప్రభుత్వమే కదండీ! మీకు అంత కన్‌సర్న్ ఉంటే మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తప్పు జరిగింది, రెక్టిఫై చేయమని ఎప్పుడైనా రెప్రజెంటేషన్ ఇచ్చారండీ? శ్రీరాంసాగర్, ఎస్సారెస్పీ 191 టి.ఎం.సిల సామర్థ్యం ఉంటే 191 టి.ఎం.సిలకు నిర్మాణం చేపట్టారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి 12 టి.ఎం.సిలని చెప్పారు. కృష్ణాలో కాన్‌స్టాంట్ ఫ్లోలు గోదావరి మాదిరిగా ఉండవు. ఒక్కసారిగా రెండు, మూడు రోజులు 6 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుంది. జూరాల వాస్తవానికి ప్రాజెక్టు కాదు, బరాజ్. జూరాలకు చాలా గేట్లు ఉంటాయి. ఒక్కసారిగా ఎక్కువ వాటర్ చేరుతుంది మళ్లీ ఒక్కసారిగా జీరో అవుతుంది. చాలా ఎరాటిక్ ఫ్లోస్ ఉంటాయి. ఇది నేను చెప్పేది కాదు, ఇంజనీర్లు చెబుతున్న విషయం.

చిన్నారెడ్డి గారు జూరాల దగ్గర లిఫ్టు పెట్టి పాలమూరు ఎత్తిపోతలకు నీటిని తీసుకుంటే బాగుండేదని అంటారు. శ్రీశైలం వెళ్లడం తప్పని అంటారు. ఏ తెలంగాణ బిడ్డ అయినా ఆ విధంగా ఆలోచిస్తారండీ? నాకు అర్థం కావడం లేదు. శ్రీశైలంలో లిఫ్టు పెడితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నన్నే తిడుతుంది. ఇక్కడ చిన్నారెడ్డి గారు కూడా నన్నే నిందిస్తున్నారు. శ్రీశైలంలో ఎందుకు పెట్టామంటే అక్కడ 50, 60 టి.ఎం.సిల డెడ్ స్టోరేజీ ఉంటుంది. శ్రీశైలం స్టోరేజీ కెపాసిటీ 200 టి.ఎం.సిలు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి ప్రతిరోజు మనం తీసుకునేది కేవలం 2 టి.ఎం.సిలే. చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా రోజూ పది, పన్నెండు టి.ఎం.సిలు తీసుకుంటే జూరాల నాలుగైదు రోజులలో ఖాళీ అవుతుంది. ఇదా మీ జ్ఞానం? మేం తప్పు చేశామని చెబుతారా? మీరు పాలమూరు బిడ్డ అయి ఉండి నష్టమొచ్చే మాటలు మాట్లాడుతారండీ? పాలమూరు జిల్లా సమస్యలు నాకు తెలుసు కాబట్టి నేను మంచి చేద్దామంటే దాని గురించి కూడా రాజకీయాలు మాట్లాడితే ఎలాగండీ? మీరు పాలమూరు బిడ్డ అయి ఉండి పాలమూరు బిడ్డ మాట్లాడాల్సిన మాటలేనా?

(గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నుంచి అంతరాయం )

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ మీరు ఓపికగా వినండి. నేను చెప్పేవి కఠినమైన వాస్తవాలు. సమైక్య రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రులు వాళ్ల ఇష్టమొచ్చినట్లు చేస్తుంటే నోరు మూసుకొని కూర్చున్నది మీరు కాదా? మేం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టామని అంటారా? తాకట్టు పెట్టింది మీరు, తలవంపులు తెచ్చింది మీరు. వాస్తవాలు వాస్తవాలుగా ఉంటాయి. ఒకరోజు తమరి పర్మిషన్‌తో గౌరవ శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి పూర్తి వివరాలు ప్రజలకు తెలిసే విధంగా చెబుతాను. ఈ మధ్య జరిగిన ఎన్నికలలో ప్రతిపక్షాలు ఏం మాట్లాడినా పట్టించుకోవలసిన అవసరం లేదని ప్రజలు మాకు చెబుతున్నారు. అయినా సరే ప్రతిపక్షం కదా అని మేం హుందాగా గౌరవిస్తే బ్లాక్ డే అని తెలంగాణ రాష్ట్రహక్కులను మహారాష్ట్రకు తాకట్టు పెట్టామని అవాకులు, చవాకులు అన్యాయంగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులుగా తెలంగాణ రాష్ట్ర గౌరవం పోయే పిచ్చిపనులు చేయకండి. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి తప్ప ప్రజలను పక్కదారి పట్టించవద్దని, దేశం ముందు తెలంగాణ పరువు తీయొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ “ధనిక రాష్ట్రం”, “ధనిక రాష్ట్రం” అని మాట్లాడతారు.

2.30 మ. తెలంగాణ ధనిక రాష్ట్రం. ధనిక రాష్ట్రంలో లేవా, ఇది లేదా అని మాట్లాడుతారు. ఒక మాటను చెప్పి ముగిస్తాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్లారిఫికేషన్స్ సమయంలో మీకేమైనా సందేహాలు ఉంటే అడగండి.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: ఎవరు ఏమి చెప్పినా, ఎవరు కాదన్నా ..గౌరవ సభ్యులను కూర్చోమని చెప్పండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్లారిఫికేషన్స్ సమయంలో మీకేమైనా సందేహాలు ఉంటే అడగండి. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, కౌన్సిల్‌లో కూడా నేను రిప్లై ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. I have to go to the Council. I am concluding now.

(ఈ దశలో కొంత మంది కాంగ్రెస్ గౌరవ సభ్యులు అంతా ఏకపక్షంగా ఉన్నదంటు మాట్లాడటం జరిగింది)

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: మీరన్నది, ఉన్నది ఉన్నట్లుగా చెబితే ఏకపక్షమా ..మీ హాయంలో జరిగింది చెబితే ఏకపక్షమా, ఏది ఏకపక్షమండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి. ప్లీజ్ సైలెన్స్.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, ఆ రోజు తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు ప్రజల్లో చాలా అపోహలు, అనుమానాలు. ఇది నెరవేరుతుందా లేదా అనే భావంలో ఉన్నారు. కానీ, ఎట్టి పరిస్థితుల్లో మార్గం వదలకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడుతానని చెప్పాను. చెప్పిన విధంగా 100 శాతం దానిని సాధించి పెట్టినాం. ఎన్ని అవాంతరాలు చేసిన ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా, చెప్పాల్సిన చరిత్ర చాలా ఉంది. ఇరిగేషన్ గురించి చెప్పే రోజున చెబుతాను. ఎక్కడెక్కడ భూములు కొంటె ఎవరెవరు అడ్డుపడ్డరో, ల్యాండ్ ప్రొక్యూర్‌మెంట్‌కు ఎవరెవరు అడ్డుపడ్డారనే చరిత్ర ఉన్నది. ఎవరేమన్నా ప్రజలకిచ్చిన మాట ప్రకారం మిషన్ భగీరథ” ను 2018 నాటికి పూర్తి చేస్తాం. ఖచ్చితంగా ప్రజలకు నీళ్లిస్తాం. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో గోదావరి, కృష్ణా నదుల మీద విస్మరించిబడిన మన హక్కులను సాధించి కచ్చితంగా ప్రతి నియోజకవర్గానికి ఒక లక్ష ఎకరాలకు సాగు నీళ్లను అందిస్తాం. వెరసి రాష్ట్రం మొత్తం మీద కోటి ఎకరాలకు నీళ్లొచ్చే విధంగా పూర్తి స్థాయిలో ముందుకు వెళ్తామని గౌరవ సభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికి మనవి చేస్తూ గౌరవ గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో ట్రెజరీ బెంచీల నుంచి సభ్యులు జై తెలంగాణ నినిదాలు చేస్తూ బల్లలు చరిచారు)

(ఈ దశలో సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు తన స్థానంలో నిలబడి ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత ఇతరులని మాట్లాడుచ్చుని చెప్పారని, మాట్లాడే అవకాశం ఇవ్వాలని స్పీకర్ గారిని కోరారు)

MR. SPEAKER: The Hon'ble Chief Minister has elaborately replied to all the points raised by the Members. The Hon'ble Chief Minister has to leave now for Council. I request the Members to be specific in seeking clarifications.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, మొన్న జరిగిన మహారాష్ట్ర ఒప్పందం గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు రకరకాల విషయాలను తెలియజేశారు. ఈ అంశంపై మీరింత సుదీర్ఘంగా మాట్లాడుతారని మేము ప్రిపేర్ అయి రాలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ సైలెన్స్.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: మీరు మహారాష్ట్రతో సంతకం చేసిన ఒప్పంద పత్రాన్ని మాతో తీసుకువచ్చాము. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారే మేమేమీ చేయలేదు, అది ఇన్‌ప్రిన్సిపుల్‌గా జరిగిందటున్నారు. అలాంటి సందర్భంలో మీరంత పెద్దఎత్తున ఉత్సవాలు, ఊరేగింపులు చేసుకోవడం దేనికోసమని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ సైలెన్స్.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఈ ఒప్పందం కారణంగా గతంలో 38 వేల కోట్లతో 16 లక్షల ఎకరాలకి ఆయకట్టు వస్తే ఈ రీడిజైన్ ప్రాజెక్టులో 83వేల కోట్ల రూపాయలతో అదే 16 లక్షల ఎకరాలకు ఆయకట్టు వస్తే, దీని ద్వార తెలంగాణకు లాభమా, నష్టమా అనే విషయాన్ని ఈ సభ అంతా ఆలోచన చేయాలి.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు 83వేల కోట్ల రూపాయలు పెట్టడం సమంజసమా, అంతే ఆయకట్టు వస్తుందని అన్నారు. గతంలో ప్రతిపాదించిన 16 లక్షరాల ఎకరాల ఆయకట్టు కంటే అనేక లక్షల ఎకరాలకు ఆయకట్టు వస్తుంది. ఈ వివరాలన్ని సభ ముందు పెడుతాము. ఇరిగేషన్ పద్దులో కూడా చెబుతాము. గతంలో పెట్టిన 16 లక్షల ఎకరాల ఆయకట్టు కన్నా ఎన్నో రెట్లెక్కువ ఆయకట్టును తీసుకుంటున్నాం. పాత ఆయకట్టుకు ఇంతకు ముందు చెప్పినట్లుగా నిజాం సాగర్, శ్రీశైలం, ఎస్ఆర్ఎస్పి అవసరమైన పక్షంలో దక్షణ తెలంగాణకు కూడా వాడుకునే విధంగా ఇందులో పొందుపరుచుకున్నాం. మీకేమి చింత అక్కర్లేదు. అడిషనల్‌గా ఆయకట్టు వస్తుంది. ఆ విషయాలను సభ ముందు పెడ్తాము.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ ریاستی چیف منسٹر صاحب سے دو تین clarifications مانگنا چاہ رہا ہوں۔ سب سے پہلے تو یہ کہ ہم نے اپنی جانب سے کلیان لکشمی اور شادی مبارک اسکیم کی تائید کی ہے۔ یہ بہت اچھی اسکیمات ہیں جن کے ذریعہ غریب بچیوں کی شادیوں کا انتظام ہوا ہے۔ لیکن میں یہ بھی ضرور کہنا چاہوں گا کہ یہ کلیان لکشمی اور شادی مبارک اسکیموں میں بہت سی بے قاعدگیاں ہوئی ہیں، بیچ کے بروکرس نے اس میں پیسے کھائے ہیں اور اس میں کئی غلط کام ہوئے ہیں، جس کے لئے میں حکومت اور چیف منسٹر صاحب سے مطالبہ کروں گا کہ اتنی اچھی اسکیموں میں جو بے قاعدگیاں ہوئی ہیں، اس میں ایک انکوائری آرڈر کریں تاکہ آپ کی یہ اچھی اسکیمس کلیان لکشمی اور شادی مبارک میں جو قصوروار ہیں، ان کو سزا ملے۔ دوسرا clarification میں چیف منسٹر صاحب سے کہوں گا کہ 2013-14 Post Matric Scholarships کے release نہیں کئے گئے ہیں۔ میں نے اس میں پوری تفصیلات دی ہیں کہ کتنے بوگس کالجس ہیں بیچلرس کے تعلق سے، لیکن بوگس کالجس کو سزا دیجئے، ان معصوم بچوں کو نہیں، کیونکہ فیس نہیں آنے کی وجہ سے جن کا کورس مکمل ہو چکا ہے، ان کے Certificates کو کالجس release نہیں کر رہے ہیں۔ میں چیف منسٹر صاحب سے مطالبہ کروں گا کہ وہ اس پر بھی غور کریں۔ اور تیسرا clarification چیف منسٹر صاحب کا جو فیصلہ آیا ہے 70 residential schools کا، اس کے لئے میں مبارکباد دیتا ہوں، اور اس کے ساتھ ہی میں چیف منسٹر صاحب سے یہ بھی کہوں گا کہ ان 70 residential schools میں جو اقلیتوں کے لئے ہیں، ان میں وہ ساری سہولتیں دیجئے جو ایس سیز اور ایس ٹیز کے اسکولوں میں بچوں کو دی جاتی ہیں۔ اگر آپ وہ ساری سہولتیں دیں گے تو یہ اسکولس بھی کامیاب ہوں گے۔ آخر میں آپ سے یہ بھی کہوں گا کہ منی کونڈہ کی جاگیر، درگاہ حضرت حسین شاہ ولیؒ کی جو unallotted زمین ہے، ہم مطالبہ کرتے ہیں کہ آپ اس زمین کو وقف بورڈ کے حوالے کریں۔ خانگی اسکولس جو بار بار فیس کو بڑھا رہے ہیں، میں نے پہلے بھی کہا تھا، لیکن سی ایم صاحب کی reply میں اس بارے میں کچھ بھی نہیں کہا گیا، میں امید کرتا ہوں کہ آپ اس تعلق سے بھی کچھ کہیں گے۔ آخر میں میں کہوں گا کہ آپ Contract employees کو regular کرنے کی بات کر رہے ہیں، آپ ضرور ان کو regular کیجئے، لیکن ایس سی، ایس ٹی اور بی سی کے reservation کو بھی دیکھئے، local اور non-local کے issue کو بھی دیکھ کر ان کا regularization کیجئے۔ تو ان چند clarifications کے بارے میں میں چاہتا ہوں کہ سی ایم صاحب ان کا جواب دیں۔

جناب کے چندرا شیکھر راؤ (Sri K.Chandrashekar Rao): ہمارے اکبر صاحب نے جو باتیں بتائیں، ان ساری چیزوں پر غور کریں گے اور ان پر عمل کرنے کی ضرور کوشش کریں گے۔

2.40
మ.

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపు తీర్మానానికి సవరణలను ప్రతిపాదించుట గురించి

MR. SPEAKER: There are 10 amendments given notice by Sri Sunnam Rajaiah on Motion of Thanks on the Governor's Address and they are before the House.

I shall now put the amendments 1 to 10 to vote.

The question is:

'that the following may be added at the end ….It is however, regretted that no mention has been made in the address about framing of Rules to implement Sub-Plan Funds meant for SCs/STs development in the State, though enactment has been made long back.

It is however, regretted that no mention has been made in the address about enactment to constitute and implement Sub-Plan for BCs, Minority communities and handicapped persons in the State.

It is however, regretted that no mention has been made in the address about the successive droughts witnessed by the State and measures taken to mitigate the hardships of the people.

It is however, regretted that no mention has been made in the address about provision of reservations in the private enterprises.

It is however, regretted that no mention has been made in the address about implementation of 3 acres land to landless SCs and other landless cultivators in the State.

It is however, regretted that no mention has been made in the address about free KG to PG education, starting of English medium education in Government Schools and reimbursement of fees to poor students in professional colleges.

It is however, regretted that no mention has been made in the address about constitution of empowered Agricultural Commission as in Karnataka, Maharashtra to address the problems of farmers.

It is however, regretted that no mention has been made in the address about issue of identity cards to Tenant farmers, without affecting the rights of the land owners in the State, to enable the farmer to get bank loans, Government subsidies, subsidized inputs, crop insurance premium subsidy etc.,

It is however, regretted that no mention has been made in the address about further steps to be taken for effective implementation of Forest Rights Act, establishment of Tribal University and ITDAs in all the districts and 10% reservation to the STs in employment in the State.

It is however, regretted that no mention has been made in the address about grant of Rs.10 lakh interest free loan to the Women Self Help Groups and about the release of State component in the subsidy part of the interest.

(PAUSE)

The Motion was negatived and the Amendments were lost.

MR. SPEAKER: The question is that the following Motion moved by Sri Koppula Eshwar is before the House:

"That an Address be presented to the Governor as follows: That the Members of Telangana Legislative Assembly assembled in the 4th Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Telangana Legislative Assembly on 10.03.2016.

(PAUSE)

The Motion was adopted.

The House is adjourned to meet again at 11.35 AM tomorrow for presentation of Budget.

(The House then adjourned at 02.43 PM to meet again at 11.35 AM on 14.03.2016.)

....

**"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**